


ఇంకా ఆమె కుట్టుపని నేర్చుకొనక పూర్వందే...

ఆమె ఆదా చేయుట నేర్చుకోనారంభించింది

ఆమె ఏమి ఆదా చేసిందో లెక్కలేదు. కాని ఆమె ఆదా చేసే అలవాటును ఆరంభించింది. ప్రాముఖ్యమైన విషయం అదే, మీ పిల్లలకు ఇప్పటికైనా ఆదాచేయుట నేర్పితిరా? స్టేట్ బ్యాంకులో వారికి ఒక సేవింగ్స్ అక్కౌంటును ప్రారంభించండి. ఆదా చేయనారంభించుటకు చాలా చిన్నతనం ఎప్పటికీలేదు.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం


ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యం
వున్నది
LIFEBUOY
for health
లైఫ్‌బాయ్
మురికిలో గల సూక్ష్మ
క్రిములను కడిగివేస్తుంది

తొలిమాట

ఆంధ్రదేశాన్ని ఆశేష ప్రజానీకాన్ని అలరించి మురిపించిన మహాతారలను మర్చిపోయాము కాదూ మనం? కొంచం కొంచం జ్ఞాపకంచేస్తే మీరంతా నాతో ఆనందిస్తారని అనుకోనా?!

ఐనా.... పచ్చేసంచిక చూసి మీకు ఆనందమైతే ఆదరించండి లేదంటే చింపండి.

*　　　　*　　　　*

అందంతో ఆనందంతో

కలసి మెరసి తిరిగిందిమాత్రమే జీవితంకాదు

పుట్టిన మానవుడికి చీమూ నెత్తురూ వుంది.

అనుభవాలు వున్నా లేకపోయినా

ఉద్రేకాలు మాత్రం మిగిలినవి.

ఉద్రేకంవల్ల మనిషి మనిషయ్యాడు కాదంటే పశువయ్యాడు.

ఇదీ జీవితం. ఇందు కోసం అఖండమైన శేముషీ విజ్ఞాల్ అయ్యారా?

కొన్ని అచ్చు తప్పులవల్ల పద పదబంధ ప్రహేళికకి సరియైన సమాధానాలు రాలేదు ఇందుకు పాఠకులకు మా క్షమాపణ ఇకమీద అచ్చు తప్పులు లేని ప్రహేళిక వస్తుంది


మెత్తని మృదువైన లేప్రాయపు
ముఖవర్చస్సును ఇస్తుంది
పాండ్స్ వానిషింగ్ క్రీమ్
ఆశ్చర్యమా? పాండ్స్ వానిషింగ్ క్రీములో వుండే ప్రత్యేక హ్యూమెక్టెంట్ వల్ల మీ చర్మానికి సహజంగా వుండే తేమను వుంచటమే గాక దుమ్ము వాతావరణము నుండి కూడ రక్షిస్తుంది. నమంగా మ్యాట్ ఫినిష్‌కు పాండ్స్ వానిషింగ్ క్రీమ్ ఒకటే ప్రత్యేకంగా వాడవచ్చు లేక గంటల కొద్దీ మీ సింగారం చెక్కుచెదరకుండా వుంచటానికి పౌడర్ పునాదిగా కూడా వుపయోగించవచ్చు.
4 సైజులలో లభ్యమయ్యే వానిషింగ్ క్రీమ్ ఇదొక్కటే— ఎకానమీ—లార్జ్—మీడియమ్—స్మాల్
PONDS
పాండ్స్ వానిషింగ్ క్రీమ్-విశిష్టమైన పౌడర్ పునాది

సచిత్ర మాస పత్రిక

41.బి, బర్కెట్ రోడ్,

టి. నగర్. మద్రాసు-17,

విడి ప్రతి వెల

1 రూపాయి

ఏడాది చందా

పన్నెండు రూపాయలు

సంపుటి 8

సెప్టెంబర్ 1970

సంచిక 9

మేనేజింగ్ ఎడిటర్.

వి. వి. రాఘవయ్య.

Edited and Published by V V. Raghavaiah and Printed by K. Domodaram at Sri Kala-Printers, 83, Lake view Road, Madras-33.

ముఖచిత్రం

పి. ఎస్. ఆర్. పిక్చర్స్ వారి

'సుగుణసుందరి కథ'

ఉత్తరాలు

ఈమధ్య కవిత్వంరాయడం మరచిపోయిన శ్రీశ్రీగారి చేత కవిత్వం రాయించగలిగినందులకు ధన్యవాదాలు. కాని తప్పు గాడిలో పడిందేమోనని మా అభిప్రాయం. దీనికి పెద్ద విలువలేకపోవచ్చు. కాని కొన్ని పదాలు నేర్చుకొని వాటిని ఉద్రేకంతో రంగరించి జుగుప్స అహ్వానిస్తున్న దిగంబర కవుల్ని కొమ్ముకాయడం ఆంధ్రదేశంలో ఉన్న మాలాంటి శ్రీశ్రీ భక్తులకు ఎంత నిరుత్సాహం కలిగించిందో ఆలోచించండి. దిగంబరకవులమని చెప్పుకునే మీరు కనీసం బీభత్యాన్ని కలుగచేసినా సంతోషించి ఉండేవాళ్ళం. ఏదో చెప్పగలరనీ, సాధిస్తారనీ ఆశించాం. కాని కవిగా గుర్తించబడిన ప్రతివాడిని తిట్టడం. కించపరచడం, తమ ధ్యేయంగా పెట్టుకున్నారన్న సంగతి ఆంధ్రదేశానికి అర్థమవుతూంది. అందరికీ కాదు, అందరికీ అవసరంలేదు కూడానూ. వారంటే తెలిసినవారి కవిత్వం చదివిన కొద్దిమందికి మాత్రం.

ఉదాహరణకు విశ్వ విద్యాలయ కేంద్రమూ విజ్ఞానులకు ఆటపట్టు అయిన విశాఖ శ్రీశ్రీకి సన్మానం సన్మానం నిశ్చయించింది. వచ్చిన ప్రతివారూ శ్రీశ్రీని అభినందించడమే ఆశయంగా పెట్టుకున్నారు. అందులో పానకంలో పుడకలా ప్రవేశించిన దిగంబర కవులు శ్రీశ్రీని మరచిపోయి. ఆయన ప్రసక్తి అయినా ఎత్తకుండా తమ గొప్పతనం చెప్పుకుంటూ ఇతరులు సిల్కులు కప్పుకుంటున్నారనీ, సినిమాలకు రాసుకుంటున్నారని దుయ్యబట్టారు. జీవితం జరగడం కోసం డబ్బు సంపాదించుకోవడం తప్పా!? ఈనాటి సమాజస్థితికి కారణభూతమైన ఈ ప్రభుత్వ తాబేదారులుగా ఉద్యోగాలు చేసుకుంటూ జీతాలు పుచ్చుకొంటున్నవారు తమలో ఎంతమంది లేరు? మరి తమకు ఈ ఊడిగం మానేసి దేశం మీద పడే దమ్ములేవా!? ఉంటే చేసి చూపించి మాబోటి వారిని నమ్మించగలరా? లేకపోతే నెల తిరిగేటప్పటికి తమ జీతం తమరు పుచ్చుకుంటూ తీరిక సమయాల్లో కాలక్షేపంకోసం కవిత్వం రాసుకుంటూ దేశాన్ని దుయ్యబడుతారా? ప్రజలను ప్రబోధించడమే తమ లక్ష్యంగా పెట్టుకొని జీవిస్తున్నారా? లేక అదికూడా డబ్బు సంపాదించుకోడానికేనా? ఆశయం కోసం నమ్మి అది తప్పయినా ఒప్పయినా తన జీవితాన్నే ఫణంగా వడ్డిన నక్సలయిటుకు ఈ టెరిలిన్ చొక్కాలు తొడుక్కునే 'గంది

బరులకూ సాటి ఎక్కడా?

వారిలాగ జీవితం గడపలేకపోయినా అవకాశం దొరికితే అలా చేయాలని ప్రయత్నించడం హాస్యాస్పదం. హైదరాబాదులో సన్మానం చేస్తామని కొందరు శ్రీశ్రీని పిలిచారు ఈయన వెళ్ళారు. వాళ్ళ పద్ధతి నచ్చకపోతే శ్రీశ్రీ ఆవేదికపైనే వారి భావాల్ని అభిప్రాయాలని తెగడే అవకాశం ఉంది. కాని, హైదరాబాద్ వెళ్ళినవాణ్ణి దారికొట్టి ఆపారు. ఆయన వెళ్ళినట్టయితే అవతలివారిని విమర్శించలేనంత పిరికిపంద అన్న అభిప్రాయం వీరికి పూర్తిగా ఉందని అర్థమవుతూంది. రసాభాసం చేసిండి కాకుండా చివరకంతా విరసంచేసారు. శ్రీశ్రీకి తోడు మరో ఇద్దరు పెద్దమనుషులు (ఆంధ్ర పరితలు అభిమానిస్తున్న వారిని) రాచకొండ విశ్వనాథశాస్త్రిగారిని, కె. వి. రమణారెడ్డిగారిని తమ స్వప్రయోజనాలకోసం ఇరికించారట. మరి వారికెంత వరకు ఇష్టమో వారు వెలిబుచ్చలేదు. వారు విరసులు కాదని మా నమ్మకం.

మీకో మనవి! తెలుగు పత్రికలలో ముఖ్యంగా మీరే ఎక్కువ డప్పు వాయిస్తున్నారు ఈ దిగంబరులకు. కారణం తెలియదు. మీకు ధైర్యముంటే ఈ ఉత్తరం ప్రకటించండి. అదిలేకపోతే మా అడ్రసుకు తిప్పిపంపండి. మీకు ఖర్చులేకుండా స్టాంపులు జతచేసి పంపుతున్నాం పరితలుగానే మమ్మల్ని ప్రకటించండి. పేర్లు వెయ్యనక్కరలేదు. అమ్మా నాన్న పెట్టిన పేరువదిలి ఏదో ఫాన్సీనేం పెట్టుకోడం విప్లవ వీరులకు కూడా ఫాషనైపోయింది ఇప్పట్లో.

ఇట్లు
ఓ పారకుడు

లిమబుంక్కుల
అ ంబుంక్కు

ఎర్ర విప్లవిష్టులు
రక్తప్రవాహిష్టులు
విప్లవ రోరిస్టులు (Roar)
రష్యా ఆరాధనా గర్విష్టులు
నవభారత శకునిస్టులు

* * *

నిన్నటి
అభ్యుదయం
నేటి విప్లవం
వారెవా
ఊసరవెల్లి
రంగు మార్పులు
నినాదకవి కంఠీరవులు

* * *

షష్టిపూర్తివేళ
సన్మాన గర్వంతో
ఇష్టుల నవమానించినా
అడ్డుపలకరు

* * *

ఫిలిం ప్రపంచం ఫిర్తీ
అదే లేకుంటే
బ్రతుకే పర్టీ
ఫిలిం ప్రపంచం డబ్బుల్లీస్త్రీ
కానీ దానిపై అభాండంవేస్తే
ముళ్ళగులాబీ పువ్వులు
ఎర్ర విప్లవకవులు
ఉన్నమాటంటే
ఉరిమి చూస్తారూ
కొట్టవస్తారూ

కె వి రమణ

జ్యోతి దీపావళి ప్రతేక సంచిక

దీపావళికి ముందుగానే అన్ని హంగులతో అనేకానేక ఆకర్షణలతో అ మాన రచయిత (తృ)ల రచనలతో మామూలు స చికకు రెట్ట పు సై జులో వెలువడుతుంది

卐

ఆనవాయితీగా జ్యోతి ని ఆదరించి అభిమానిస్తున్న పారగులకు ప్రకటనదారులకు మా కృతజ్ఞతలు

అదే విధంగా ఈ ప్రత్యేక సంచికను కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నాం

卐

జ్యోతి
41 బి బర్కిట్ రోడ్
టి నగర్ మద్రాసు 17



బామ్మా! నేనూ నీ మనవడినే!!

ఎవి సీతారామమూర్తి

రైలు కదిలింది — రైలుతోపాటు రాంబాబు మస్తిష్కంలో ఆలోచనలు కూడ కదిలాయి — ప్రయాణానికి పూర్వం జరిగిన సంఘటనలన్నీ జ్ఞప్తికి వచ్చి పెద్ద వేడి నిట్టూర్పు విడిచాడు —

"లాభం లేదు — వెళ్ళి తీరాల్సిందే!" నిశ్చయించుకున్నాడు — ఈ నిర్ణయానికి తను చాలకాలం క్రితమే వచ్చినా ధైర్యం నగపాలు లోపమై వూరుకున్నాడు — యేమైతేనేం! ఉన్నపాటున బయల్దేరాడు.

ట్రైను వేగాన్ని పుంజుకుంది—దూరపు కొండలు అందంగా కన్పిస్తున్నాయి—గాలి రివ్వున వీస్తూంది—

కంపార్టుమెంటులో జనం ఆట్టే లేరు. కొంచెం దూరంలో ఒక పరిమిత కుటుంబం, దారి ప్రక్కనో నలభై యేళ్ళ స్త్రీ—అంతా ఎవరి ఆలోచనల్లో వారున్నారు—ముష్టివాడు ఓడతలు వాయించుకుంటూ పాడుతున్నాడు — దేవునిపై పాటలు సినీ సంగీతంతో మేళవించి మరీ పాడుతున్నాడు!

'చూడు బాబూ! నీ దగ్గిరో పావలా చిల్లరుందా?''

ఎదురుగా కూర్చున్న బామ్మగారడిగారు, రాంబాబు ఆశ్చర్యపోయాడు—పెట్టెలో అందర్నీ చూశాడేగాని అంతవరకూ బామ్మగారు అతని దృష్టిలో పడలేదు—

అరవయ్యో పడిలో పడ్డ బామ్మగారి ముఖమంతా ముడుచుకు పోయింది—తెల్ల గ్లాస్కో పంచ, గ్లాస్కో బాడీ, మెడకో నాలుగు పేటల బంగారపు గొలుసు—చేతికి రెండు జతల బంగారపు గాజులు—

'వుందండి'-అంటూ జేబులోని ఇరవై అయిదు పైసలు తీసి యిచ్చాడు—బామ్మగారు మొలలోంచి పావలా కాసు తీసి యిచ్చారు—ఇతంలోనే ముష్టివాడు బామ్మగార్ని చూసి చేయి చాచడం, బామ్మగారు ఓ పది పైసలు తీసి దానం చేస్తున్నట్టుగా అందరి వైపూ చూసి 'తీసుకుపో' అని వాడి చేతిలో పడేయటం జరిగింది—

ముష్టి వాడేదో దీవించాడు—అరవై యేళ్ళ బామ్మగారిని నూరేళ్ళూ బ్రతకమని! బామ్మగారు సగం సంతోషాన్ని వ్యక్తపరచి మిగిలిన డబ్బులు కొంగున కట్టారు:

'చూడబ్బాయి! నువ్వెంత దాకా వెళతావ్''' మళ్లీ మాట్లాడించారు బామ్మగారు—

''చాల దూరం వెళ్ళాలి లెండి!'' ఎటో చూస్తూ జవాబు చెప్పాడు.

కానీ బామ్మగారు వదిలేట్టు లేరు—ఏమైనా బామ్మగార్ని మంచి చేసుకుంటే మంచి దనిపించింది....

''ఇంతకీ మీ రెక్కడ దిగాలి?'' రాంబాబే ప్రశ్నించాడు—

అంతవరకూ బామ్మగార్నెవరూ మాట్లాడించినట్లు లేదు—బామ్మగారు సర్దుకు కూర్చున్నారు—ఆమె గోడు వినేవాళ్ళు దొరికినట్లుంది—

''నేను భద్రాచలం వెళ్ళి ఆ శ్రీరామచంద్రుడి దర్శనం చేసుకుని వస్తున్నాను బాబూ—విశాఖపట్నంలో దిగాలి అంతవరకూ నువ్వు వస్తావా నాయనా—ఎందుకంటే బొత్తిగా మగ దిక్కులేని దానినయ్యాను—ప్రయాణంలో నైనా కొద్దిగా సాయముంటావని—'' బామ్మగారు ముగించి మరచెంబు మూత తీసి కొంచెం నీళ్ళు తాగి తిరిగి మరచెంబును యధాస్థానంలో పెట్టేశారు — మరచెంబూ, ప్రక్కన కేరేజీ జంటగా తళతళ లాడుతున్నాయి—

''మంచినీళ్ళు కావాలా బాబూ'' బామ్మగారే మళ్లీ ప్రశ్నించారు—

''వద్దండీ—''

''ఇంతకీ నువ్వేం చేస్తున్నావో చెప్పావే కాదు—''

''ఇంకా యేం లేదండీ'' బి. యస్ సీ.

పాసయ్యాను—ప్రస్తుతం ఉద్యోగంకోసం బయల్దేరాను—''

''మంచిది నాయనా—మా రామిగాడు కూడ నీయంతయి వుంటాదు—వెధవ యేం చదివాడో? ఎక్కడున్నాడో యేమో! పెంకి వెధవనుకో—''

''....అంటే మీ....అబ్బాయాండీ ...'' బామ్మగారి మాటలను మధ్యలోనే ఆపి ప్రశ్నించాడు.

''అంత అదృష్టమెక్కడిది నాయనా—నా కడుపునే ఒక కాయకాస్తే యిలా వుంటానా? హాయిగా రాజాలా వాడి పంచన పడుండనూ'' బామ్మగారి ముఖం మబ్బుల క్రమ్మిన ఆకాశంలా తయారైంది—ఆట్టే ప్రశ్నిస్తే వర్షం ప్రారంభమౌతుం దేమోనని భయమేసింది—

రాంబాబు మస్తిష్కంలో చటుక్కున ఓ మెరుపు మెరిసింది—''క్షమించండి బామ్మగారూ—మీ మనసును నొప్పిం చాను—!'' రాంబాబు చూపిన వినయానికి బామ్మగారు తబ్బిబ్బై పోయారు—

''నా బాబే నా బాబే! ఎంత వినయం! ఆ చదివిన చదువుకి వినయముంటేనే రాణిస్తుందబ్బాయ్! ఏమంటే అను—ఈ కాలం కుర్రాళ్ళు చదువుకున్నారన్న మాటే గాని పెద్దలంటే ఓ గౌరవం, అభిమానం యేడ్చి చావదు—

ఇంతకీ ఉద్యోగం కోసం బయల్దేరావా నాయనా—విశాఖపట్నంలో చాల రకాల కంపెనీ లున్నాయి—నీ చదువు, నీ మంచి తనం చూస్తుంటే చక్కని వుద్యోగం దొరుకుతుం దనిపిస్తోంది!''

''అవును బామ్మగారూ—మీ నోటి చలపవల్ల దొరికితే అదృష్టవంతుడినే—'' అతి వినయానికి ఐసయి పోయారు బామ్మ గారు—

''ఇంతకీ మా రామిగాడేం చేస్తున్నాడో యేమో!'' మళ్లీ ప్రారభించారు—

''అప్పట్లో మా తమ్ముడొకడు తాశీ లారీ పని చేసేవాడు—పిల్లా జెల్లా లేక పోవడంతో రామిగాడినే చేరదీసి మంచి వుద్యోగం వేయిద్దామనుకున్నాడు—కానీ మంచికి రోజుల్లేవు నాయనా—ఉన్న ఒక్క తమ్ముణ్ణీ దేముడు తీసుకుపోయాడు—''

బామ్మగారి ముఖం మళ్లీ విషాదంతో అలుక్కుపోవడం గమనించాడు రాంబాబు

''నన్ను చూస్తుంటే ఆయన గుర్తు కొచ్చారా బామ్మగారూ—ఇంతకీ ఆయ నెవరో చెప్పారే కాదు—''

''అవును గదూ—చెప్పనే లేదుస్మీ'' అంటూ బామ్మగారు తేరుకుని చెప్పడం మొదలెట్టారు—

ట్రైను యేదో చిన్న స్టేషన్‌లో ఆగింది—ఎక్కేవారు ఎక్కారు—దిగే వారు దిగారు—పాటలు పాడే ముష్టివాడు దిగిపోయినట్లుంది—అరటిపళ్ళు ఆసామీ ఒకడు పెట్టె యెక్కాడు—బేరం చేసి ఓ పావలా అరటిపళ్ళు కొని సంచిలో పెట్టారు బామ్మగారు—రైలుబండి కూత కూసి బయల్దేరింది—

''రామిగాడు మా చెల్లెలి మనవడు బాబూ—మా చెల్లెలికి ఒక్కడే ఒక్క కొడుకు—వాడికి పెద్ద చదువు చెప్పిం చింది అస్థి వుందనుకో. కాని వాడు మిలిట్రీలో జేరిపోయాడు. చాల కాలం ఆ విచారం మా చెల్లెల్ని వీడలేదు అయినా

సరే వాడికి పెళ్ళి చేసింది ఘనంగా. ఆ రోజుల్లో మేమంతా కలిసే వుండేవారిమి. కోడలు, మనవడూ కూడ కొన్నాళ్ళు మా దగ్గరే వున్నారు. తర్వాత రెండో వాడొచ్చి తల్లిని, కొడుకుని, పెళ్ళాన్నీ ఆ వుద్యోగం చేసే దేశమే తీసుకు పోయాడు.

మరో యేడాదికే మా దిల్లెలు గతిం చిందని టెలిగ్రాం - ఏం చెప్పమంటావు బాబూ మళ్ళీ వాళ్ళీ దేశమే రాలేదు. నేనా దిక్కులేక ఇలా బ్రతుకుతున్నాను ''

బామ్మగారి మాటలో జీర కన్పిం చింది—

''అదేం మాట బామ్మగారూ! మీకేం? హాయి! చీకూ చింతా లేని జీవితం, ఇంతకీ మీ చెల్లెలుగారి అబ్బాయి పేరేమన్నారు?''

''రామారావు''

''మీ చెల్లెలిగారి పేరు?''

''కామాక్షమ్మ''

''ఆ'' అంటూ ఆశ్చర్యంగా ఆలో చించడం మొదలు పెట్టాడు బామ్మగారి ముఖం ప్రశ్నార్థకంగా మారింది—

''నీకు తెల్సా బాబూ?''

''మా నాన్నగారి పేరూ రాజారావే నండి మిలటరీలో రిటైరయ్యారు మా బామ్మగారి పేరు కూడ మీరు చెప్పిందే అవటం ఆశ్చర్యంగా వుంది. ఇంతకీ యింటి పేరేమిటి?''

బామ్మగారు సంభ్రమాశ్చర్యాలతో తబ్బిబ్బై చెప్పారు.

''కరెక్టు''—అయితే మీరు నా బామ్మ గారన్న మాట!''

ఎంత సంతోషకరమైన వార్త బామ్మా! ఎన్నాళ్ళకు చూడగలిగాను—''

''నువ్వు మా రామానివా నాయనా'' అంటూ రెండు చేతులూ పట్టుకున్నారు—

''అవును బామ్మా! నేను నీ మన వడినే'' ప్రక్కనే జేరాడు

''నాకు వయసొచ్చిన తర్వాత నాన్న అంటూండేవారు. బామ్మగార్ని చూసి రారా అని! ఇన్నాళ్ళకు దేముడిలా కలిపాడు'' బామ్మగారి ముఖంలో ఆనంద విస్మయాలు రెట్టింపైనట్లు గమనించాడు రాంబాబు

''అవును బాబూ మీ నాన్నకు నామీ దెంత అభిమానమో! అన్నట్టు ఎప్పుడు తిన్నావో యేమిటో? యీ రెండూ తిని కాసిన్ని నీళ్ళు తాగు—'' అంటూ సంచి లోని అరటిపళ్ళు అందించారు.

బామ్మ, రాంబాబూ చెరోటి తిని నీళ్ల తాగారు

''బొత్తిగా మనిషివి చిక్కిపోయా వేంరా నాయనా! మీ నాన్న యీ వయ సులో ఎలా వుండేవాడనుకున్నావ్! ఎర్రగా చెయ్యెత్తు ఆజానుబాహువు ఆ మీసాలు, వాడి గాంభీర్యం చూస్తేనే భయమేసేది!

అయినా ఆ రోజుల్లో ఆ తిండేవేరు. అంతెందుకు. మీ నాన్న తిని అరాయించు కున్నట్లు నువ్వు అరాయించుకోగలవా?

పట్టుమని పది యిడ్లీగాని, అరడజను అరటిపళ్ళుగాని తినలేరు—అందుకే మను షులు అలా వున్నారు-మేమా రోజుల్లో అలా తినబట్టే యీ అరవయ్యోపడిలో కూడ యిలా బలంగా తిరుగుతున్నాం— ఏదీ'' మీలో నలభై దాటిన ఒక్కణ్ని చూపించు—'' ఛాలెంజి చేసేలా బామ్మ గారు మాట్లాడుతుంటే ఒక ప్రక్క నవ్వు మరో ప్రక్క భయం కలిగాయి రాంబాబుకి-

కంపార్టుమెంటులో వున్న పది మందిలోనూ సగం మంది జోగుతున్నారు మిగిలిన వాళ్ళు బామ్మగారి వేపూ, రాంబాబు వైపూ చూస్తూ బామ్మగారి సోదంతా వింటున్నారు. వాళ్ళంతా తన ధోరణి వింటున్నాన్నారని గ్రహించిన బామ్మగారు మరింత ధైర్యంగా చెప్పడం మొదలెట్టారు.

"ఒకటేమిటి' అన్నీ మారిపోయాయి నాయనా-ఈ రోజుల్లో అంతా 'పేషనే' తినే తిండి, కట్టుకునే బట్టకూడా ఫేషనై పోయింది. సగం వళ్లు కన్పిస్తూ బట్టలు - ఛీ ఛీ-ఆడవాళ్ళనే సిగ్గుకూడ లేదు! పైగా లోన కప్పుకునే వన్నీ పైటకి కన్పించేలా వుంటాయి. మరి మగాళ్లు అల్లరి చేస్తున్నారంటే చెయ్యరూ? మగవాట్లు మాత్రమేం తక్కువ తిన్నారని కాళ్ళకు బిగుసుకుపోయే పంట్లాలు, మెడలు యిరుకు పట్టేట్లు కాలరు చొక్కాలు-ఎంచక్కా ధోవతులు కట్టుకుని లాల్చీ కండువా వేసుకుంటే ఆదివివస్తుందా వీటికి?'' బామ్మగారి మాటలు టైట్ ఫేంటులో యిరుక్కున్న రాంబాబుకి సూలాల్లా తగిలాయి పెట్టెలో అంతా అతని పైపే చూశారు. సగం మంది ఆవిడతో యేకీభవించేశారు కూడ!

"పైగా ఎక్కడ చూసినా ప్రేమ రామాయణాలే! ప్రేమ పెళ్ళిళ్లు ఎక్కువవుతున్న కొద్దీ, అదేదో గవర్నమెంటు ప్రవేశ పెట్టిన సంతాన నిరోధం అమలు జరిపిన కొద్దీ దేశం పాడౌతోందంటే నమ్మండి! అంతకు ముందు యిప్పుడున్నన్ని విడాకులూలేవు. ఇన్ని రోగాలూ లేవు! అంతా మాయదారి లోకమై పోయిందిప్పుడు పిల్లలు లేరని కొంత మంది ఏడుస్తూంటే వద్దోయని గవర్నమెంటు వాళ్ళ ఏడ్పు!'' పిల్లలు లేరనే బాధ బామ్మగారి మాటల్లో ఎక్కువగా కన్పించింది. బామ్మగారి నాలెడ్జి అంతా అందరికీ పంచేస్తున్నారనిపించింది. బామ్మగారి నిస్సహాయత మీద జాలి పుట్టింది రాంబాబుకి ట్రైను అనకాపల్లి చేరనే చేరింది పెట్టెలోకి ఒక అరడజను మంది ఎక్కి చేరారు. నిండా బురఖా వేసుకున్న ముస్లిం స్త్రీ వంక అదోలా చూసి మళ్ళీ దృష్టి మళ్ళించుకున్నారు బామ్మగారు.

"బామ్మా! తల నెప్పిగా వుంది కాఫీ తాగుదామా'' సాహసించి అడిగేశాడు రాంబాబు-బామ్మగారు కాఫీ తాగుతారో లేదోనని-లేకపోతే మరో లెక్చరు కూడ దంచుతారని భయం కూడా వుంది.

"ఓ అలాగే బాబూ తెప్పించు-ఎంతైనా కాఫీ గతప్రాణులం-'' బామ్మగారి మాటలకు కుదుట పడ్డాడు. వెంటనే పెట్టె దిగి తనొక కాఫీ త్రాగి బామ్మగారికో కాఫీ తెచ్చాడు. బామ్మగారు కాఫీ సంతృప్తిగా త్రాగి గ్లాసు యిచ్చేస్తూ "డబ్బు లిచ్చేదా నాయనా' అన్నారు

"అక్కర్లేదులే బామ్మా! నా దగ్గరున్నాయి-'' అంటూ సంతోషంగా డబ్బు లిచ్చి వచ్చాడు

ట్రైను పెద్ద కూ కూసి కదిలింది___

"వచ్చే పెద్ద స్టేషన్ వాల్తేరు బామ్మా?'' రాంబాబు మాటలకు. బామ్మగారు నవ్వి "తెల్సు బాబూ నాకీ రైలు ప్రయాణాలేం కొత్త గాదు, అందులోనూ తీర్థయాత్రలు ఒంటరిగా చేసిన దాన్ని. అన్నట్టు చెప్పటం మరిచా-ఆ మధ్య హైదరాబాదు చూదామని వెళ్తే ఎవడో

ఇలాగే ప్రక్కస్టేషనే అని చెప్పి గదీ గ్రటా రిజర్వు చేయిస్తానని ఉన్న ఒక్క హోల్డాలూ పట్టుకు పోయాడు. దాంతో మరీ జాగ్రత ఎక్కువైంది——'' అంటూ తను తెచ్చిన సామానంతా మరోసారి లెక్కచూసుకుని దగ్గరగా లాక్కున్నారు.

''మరి డబ్బూ అదీ అందులో లేదా బామ్మా!''

''అయ్యో నా పిచ్చి తండ్రీ అంత తెలివితక్కువ పని చేస్తానట్రా-ఓ యాభై మొలలో దోపు కున్నాను మరో వంద వత్తుల పెట్టెలో పెట్టి పట్టుకున్నాను లేక పోతే ముక్కూ మొహం తెలీని ఆ వూళ్లో వారం రోజులెలా వున్నానని'' బామ్మగారు తన ఎక్స్పీరియన్స్ చెబుతూంటే 'బామ్మా నీ ధైర్యానికి నా జోహార్లు' అనుకున్నాడు మనసులోనే రాంబాబు-చూస్తుంటే బామ్మగారెప్పుడోప్పుడు తనకు సుత్తి పెట్టక మానరని భయపడ్డాడు కూడ-తెలుగు సినీమాలో బక్కలాంటి హీరో చూపిన సాహసం గుర్తుంచుకుని బోలంత ధైర్యం టెంపరరీగా సంపాదించి 'నీకేం భయం లేమలే బామ్మా'' అనే హామీ కూడా ఇచ్చే శాడు

బామ్మగారీ హామీలను వినలేదు - పెట్టెలో చివార్న కూచున్న స్లీవ్లెస్ నవయువతి పైదృష్టి కేంద్రీకరించారు.

వాల్తేరు వచ్చాక తన సామాన్లు సురక్షితంగా దింపి తను దిగి, రిక్షా పిలిపించి వాణ్ని కసిరి డాబా తోటకి ముప్పావలా యిస్తానని బేరమాడి వాడి నొప్పించారు బామ్మగారు.

రిక్షా లీలామహల్ దాటుతూండగానే అన్నాడు రాంబాబు. "ఏడాది క్రితం యూనివర్సిటీ పనిమీదొచ్చినప్పుడు యిక్కడే ప్రెండురూంలో పున్నా బామ్మా-అప్పటికీ బంధుత్వం తెలియదుగదా——''

''అయ్యో వెర్రి నాగన్నా - అప్పుడే తెలిస్తే నిన్నలా వుండనిచ్చేదాన్నా-నిక్షేపం లాంటి యిల్లు-హాయిగా వుండే వాడివి-''

రిక్షా అగింది-బామ్మగారు దిగి సామానంతా లోన జేరవేయించి రిక్షావాడికి డబ్బులిచ్చి పంపించేశారు

పెద్ద మేడ-ముందు జాజిపందిరి-కుడిచేతి ప్రక్కనున్న గది తాళంతీసిలోనికినడిచారు, బామ్మగారు ఆశ్చర్యంగా యింటి నంతా చూస్తూ చేన్ఛైర్లో కూల బడ్డాడు రాంబాబు.

గది నీటుగా వుంది - రేడియోసెట్టూ, సీలింగ్ ఫేనూ. రెండు గ్ద్రెజ్ చైర్సూ- గోడకు ఒక లైఫ్ సైజు ఫోటో తగిలించి వుంది-దానికో దండకూడ వేలాడదీయ బడివుంది ''తాతగారు కామోసు!'' సరి పెట్టుకున్నాడు

''బామ్మా! తాతగారు పోయాక నీకు మిగిలిందీ ఒక్క యిల్లేనా'' భోజనాలయ్యాక తన సంశయాన్ని బైట పెట్టాడు రాంబాబు.

''మరేం నాయనా-తాతగారు పోయే సరికి నువ్వు కడుపులో వున్నావు ఇంటితో పాటు రెండువేల రొక్కం బేంకీలో వేసి పకీ పోయారు మహానుభావులు! ఆ రోజుల్లో ఆయనలా సంపాదించబట్టి, ముందు చూపు వుండబట్టి సరిపోయింది గాని లేకుంటే నేనిలాబ్రతికుండేదాన్నిట్రా? యేదో ఇంటి మీదో నూట పాతిక అద్దె వస్తుంది. బేంకీ వడ్డీ వస్తుంది ఒంటిదాన్ని యింకేం కావాలిరా!''

"అమ్మ బామ్మా! యింకేం నీకు——"
మనసులోనే ఆశ్చర్యపోయాడు రాంబాబు.

మర్నాడు ప్రొద్దున్నే స్నానంచేసి టైటుపేంటూ, గళ్ళషర్టూ వేసుకుని వూరు మీదికి బయల్దేరాడు రాంబాబు. బామ్మగారికా బట్టలేం నచ్చలేదులా వుంది.

'చూడు నాయనా! ఉద్యోగం కోసం వెళ్ళేటప్పుడు తెల్ల చొక్కా పంట్లాం వేసు కుంటే బావుంటుంది.

"మరేం బామ్మా! నేనూ ఆదే అను కున్నాను కాని బయల్దేరే వేళకి చాకలి రాలేదు. ఇక్కడ ఏడ్రసు-రాస్తే నాన్న ఓ అయిదొందలు మనియార్డరు చేస్తా నన్నాడు బట్టలు కొనుక్కొని మిగిలింది ఉద్యోగ చదివింపులకు పొయ్యాలి!" అంటూ బామ్మగారి మాటలకు సమాధాన మిచ్చాడు.

తిరిగి యింటి కొచ్చేటప్పుడు బామ్మ గారి కోసమో వక్కపొడి పొట్లమూ, నాల్గు బత్తాయి పళ్ళూ కొని తెచ్చాడు.

బామ్మగారి ముఖం సకాలంలో జీతా న్నందుకున్న స్కూల్ టీచరు ముఖ మంతైంది

"అందుకే అన్నారు, పెద్దకాలం వచ్చే సర్కిచేసే వాళ్లు దగ్గరుండాలని. మన డివి గాబట్టి నీకా అభిమానముంది, మరొహ డికి కావాలా చెప్పు, నాల్రోజులుండి తిని పోవడం తప్పితే! ఈ విషయంలో మాత్రం అనుభవం మీద చెబుతున్నా-చుట్టాలకీ పశువులకీ తేడా లేదు. ఎక్కడ పచ్చగా వుంటే అక్కడకుజేరి తిని పోతారు. నువ్వు మరోలా అనుకోకు బాబూ. ఇన్నాళ్ళకి ఆ దేముడికి కృప వుండబట్టి విడి పోయిన మీరు మళ్లీ కలిశారు"

అంటూ గుడ్లంట నీ రెట్టుకున్నారు బామ్మగారు

రాంబాబుకి బామ్మగార్ని చూస్తే జాలే సింది.

భోజనాల దగ్గర కొచ్చాక - "కొత్తావ కాయ తీయను బాబూ! ప్రయాణపేడిలో మరింత వేడని తీయలేదు." అంటూనే జాన దగ్గరకు నడిచారు బామ్మగారు. జానకి కట్టిన గుడ్డని. బామ్మగార్ని చూస్తే ముళ్ళపూడి వారి కధ గుర్తుకొచ్చింది రాంబాబుకి. కొత్త గదా అని ఒత్తుగా కలుపుకుని ఒక్క ముద్ద మింగేసరికి నసాళానికి అంటుకుపోయి భానుమతిగారి అత్తగార్ని గుర్తుచేసిందామె ఆవకాయ. బామ్మగారి ముందు మరేం మాట్లాడలేక పైగా పొగిడి లేచి చక్కా వచ్చాడు——

రాత్రి డాబా మీద పక్కలేశారు బామ్మ గారు. దూరంగా వున్న కె. జి హెచ్. నుండీ, హార్బర్ నుండి లైట్లు అందంగా విరజిమ్ముతున్నాయి

"ఆ పెద్దాసుపత్రిని చూస్తే భయ మేస్తుంది నాయనా: దూరానికి ఎంత ముచ్చటగా వుంటుందో అడుగు పెడితే అంత విభ్రుతం——" అంటూ మంచం నడుం జారేశారు బామ్మగారు.

"ఆ మధ్య నాకు మలేరియా వచ్చి ప్రాణం మీదికొస్తే అందరూ కల్సి ఆస్ప త్రిలో చేర్చారు. వారం రోజులు! నరకమే నయమనుకున్నాము," అంటూ అక్కడి మనుషులనీ, లంచాలనీ తిట్టిపోస్తే గాని నిద్దర పట్టలే దావిడకి——

మర్నాడు భోజనాని కొస్తూనే అడి గాడు రాంబాబు——

"బామ్మా నాకు పరియార్డ రొచ్చిందా" అని—

లేదని చెప్పారు బామ్మగారు—

"ఎలా బామ్మా రేపే యింటర్వ్యూ. ఇప్పటికి నాన్న డబ్బు పంపలేదు అంత డబ్బుంపి. ఎందుకు? సమయానికి విని యోగపడనప్పుడు. నాతో కూడ తెచ్చు కుంటానంటె పోతుందని భయం. ఛ ఛ."

"వాడి కెన్ని పనులున్నాయో ఏమో నాయనా. ఆలస్యమైనా పంపుతాడు. వాడి సంగతి నాకు తెల్సు బాబూ!" మనవడు విసుక్కోవడం చూసి మందలించారు బామ్మగారు,

"ఎప్పుడో ఎందుకు? జరిగే పనంతా రేపు జరిగిపోవాల్సిందే. ఒక వెయ్యి ఖర్చు పెడితేగాని ఉద్యోగం రాదు. ఆ ఉద్యోగ మొచ్చిందా నెలకు ఐదొందులు జీతం! హాయిగా వుండొచ్చు" రాంబాబు మండిపడ్డాడు

"ఐదొందలనేసరికి బామ్మగారి ముఖం వికసించింది. మనవడు ప్రాజ్ఞుడయ్యాడని ముద్దులాడారు

"పోనీ నాయనా. నా దగ్గరున్న డబ్బు తీసుకెళ్ళు నాన్న పంపగానే నాకిద్దూ గాని—" బామ్మగారి మాటలు మనసు లోంచి వచ్చాయని గ్రహించాడు

"నీ డబ్బెందుకులే బామ్మా. లేకపోతే యేమో! చచ్చేటప్పుడు తీసుకుపోతామా యేం?" రాంబాబు ఆవేశానికి అడ్డు బామ్మగారు!

"ప్రస్తుతానికి అవసరం గదా! నాయనా తీసుకెళ్ళు. నేను మాత్రం యేం చేసుకో వాలి గనుక- నాకూ పెద్ద వయసొచ్చే సింది. మగదక్షత కావల్సినదాన్ని- నీ కుద్యోగమొస్తే యిక్కడే వుండిపోదూ గాని- ఇన్నాళ్ళూ యీ ఆస్తికోసం బెంగ పడేదాన్ని ఇప్పుడా భయంలేదు. మీ నాన్న నోసారి పిలిచి అది కాస్తా నీ పేర రాస్తే మనసు కుదుటబడుతుంది—" బామ్మగారిలా చెబుతుంటే నిజంగానే ఆశ్చర్యపోయాడు రాంబాబు!

"నా కెందుకు బామ్మా చూద్దాంలే:" అనేశాడు.

మర్నాడు ఉదయం రడీమేడ్ షాపు కెళ్ళి రెండు జతలు బట్టలు కొనుకొచ్చాడు బామ్మగారి బలవంతం మీద. తెల్ల బట్టలు వేసుకుని బామ్మగారిచ్చిన వేయి రూపాయలూ కళ్ళ కద్దుకుని జేబులో పెట్టి జేబుకు పిన్ను గుచ్చాడు.

"వెళ్ళిరా నాయనా. శుభం కలుగుతుంది. ఉద్యోగమయ్యాక ఆ మూడు ముళ్ళూ కూడా యీ ఇంట్లో నా కళ్ళ ముందు జరిపిస్తే నాకింకేం కావాలి!" అంటూ దేముడి గదిలోకి దారితీశారు బామ్మగారు—

మళ్ళీ వచ్చి చూసి ఆశ్చపోయారు. గదిలో రాంబాబూ లేడు. పెట్టాలేదు. సాయంకాలం వరకూ చూశారు. రాత్ర యింది. కానీ మనవడి జాడేలేదు. ఈ సారి బామ్మగారు నిరాశ పడిపోయారు. ఎలా సరిపెట్టుకోవాలన్నా సరి పెట్టుకోలేక పోతున్నారు,

రాత్రి జ్వరమొచ్చినట్లు కూడ అయింది. పీడకల కూడ యేదో వచ్చింది. ఎవరితో చెప్పటానికి యేమి తోచలేదు. బామ్మగారి మనసు గాయపడింది. అరవై యేళ్ళ వయసులో తిన్న యింత పెద్ద దెబ్బ ఎప్పుడూ తినలేదు.

రోజు-నడుస్తూన్నా రాంబాబు వస్తాడనే ఆశ బామ్మగారి మనసు నుండి తొంగి పోలేదు.

ఎప్పుడూ ఉత్తరాలూ రాని బామ్మగారికి ఒరోజు ఓ ఉత్తరం వొచ్చింది. బామ్మగారిలో సంతోషం అవధులుదాటింది. తను వూహించింది. నమ్మినదీ పొల్లు కాలేదనిపించింది.

బల్ల మీదున్న కళ్ళద్దాలు పెట్టుకుని సావకాశంగా కూర్చుని కవరు విప్పి— చదవడం మొదలుపెట్టారు.

గం॥ భా॥ స॥ బామ్మగార్కి—

నా గురించి మీరు వెతికి చాల బెంగ పెట్టుకుని వుంటారు. మీ పట్ల నేను చాల అపచారాన్నే చేశాను. మిమ్మల్ని మోసం చేయడానికి సాహసించానంటే దానికి కారణం నా పరిస్థితులే—

నేను మీ రామూన్ని కాదు. ఆస్థి కూడా లేదు. నేను చాల బీద కుటుంబంలో పుట్టాను.

తల్లీ తండ్రీ అందరూ వున్నారు— కానీ నేను దురదృష్టవంతుడిని-మూడోసారి కూడా పియూసీ తప్పాను-ఇంట్లో అందరూ నానామాటలూ అన్నారు-ఒక పురుగును చూసినట్లు చూడ్డం మొదలు పెట్టారు—

నాలోని పట్టుదల, కోపం పదింతలయ్యాయి-చెప్పా చెయ్యకుండా ఓరాత్రి బయల్దేరాను—

నా ప్రయాణాన్ని నిర్ణయించుకోక మునుపే మీరు కలిశారు-మిమ్మల్ని చూశాక మీకోరిక ప్రకారం మీకు తోడుగా సహకరించాలనుకున్నాను-కానీ నాలోని స్వార్థం నన్ను రెచ్చగొట్టింది-మీ మనవడిపై మీకున్న అభిమానాన్ని గారాబాన్నీ అర్థం చేసుకుని ఆ స్థానంతో కొద్దిరోజులైనా సుఖపడాలని మీతో అబద్ధం చెప్పాను— అందుకు నన్ను క్షమించండి—మీరు చూపిన ఆదరాభిమానాలు మరువలేనివి—

మీ దయవల్ల ఓ చిన్న ఉద్యోగాన్ని సంపాదించుకున్నాను-వీలుంటే మీరుణం ఈజన్మలోనే తీర్చుకోవాలనే వుంది-

యేది యేమైనా మీరు నాకు బామ్మలేని లోటు తీర్చారు-మనసారా మీ మనవడిని క్షమిస్తారని తలుస్తాను-

నమస్కారాలతో—

—రాంబాబు"

ఉత్తరం పూర్తిచేసిన బామ్మగారిలో కదలికలేదు. ముఖంలో యేభావాలు వ్యక్తం కాలేదు—

"లోకం మారింది స్మీ!" అన్నట్లు ముక్కుమీదికి జారిన కళ్ళద్దాలలోంచి శూన్యంలోకి చూస్తూ మౌనంగా వుండి పోయారు. పాపం బామ్మగారు!!!

● ఒక ప్రముఖ నాయకుడు రెండు గంటలసేపు అనర్గళంగా ఉపన్యాసం ఇచ్చి "ఎవరికైనా సందేహాలుంటే అడగవచ్చు" అన్నాడు. సభలో నుంచి ఒకడు లేచి "అయ్యా! ఇంతవరకు మీరు మాట్లాడింది దేన్నిగురించో సెలవిస్తారా" అని అడిగాడు.

● దువ్వెన: కొందరు యువకులు జుట్టు అందంగా చెరుపుకోడానికి ఉపయోగించేది.

లిమరిక్కులు శ్రీశ్రీ

నేను—

ముసలివాణ్ణి
కాను అసలు వాణ్ణి
పడగెత్తిన తాచుపాము బుసలవాణ్ణి
పిడితుల్పి వెంటేసుకు మసలువాణ్ణి
అందుకున్న ఆకాశపు కొసలవాణ్ణి

KG దాటని—

మాజీ కమ్యూనిస్టులు
ఈజీ బతుకుల కిష్టులు
రాజీ భావాకృష్టులు
నాజీ భూతావిష్టులు
ట్రాజీ - కామికల్ నియో - కేపిటలిస్టులు

అఖా—

జనసంఘం
మారణ సంఘం
ప్రతారణ సంఘం
విదారణ సంఘం
కలహ కారణ సంఘం

ఐర్ —

జనసంఘం
హరే రాంభజన సంఘం
అశక్త దుర్జన సంఘం
అపకీర్తి సమార్జన సంఘం
అమేధ్య భోజన సంఘం

చిట్కా

సమస్య
లు అమావాస్య
లైతే అవశ్య
కరణీయాలు హాస్య
కిరణాల ప్రసారణాలురా శిష్య

నక్కాళీ

ఇది జనస్వామ్యం
కాదు ధనస్వామ్యం
యాంకీ ఋణస్వామ్యం
రూసీ వ్రణస్వామ్యం
నిశ్శేషస నిర్వీర్య వృషణ స్వామ్యం

స్వార్థపరులకు హెచ్చరిక

ఈనాడు నేషనల్
అంటే ఇర్రేషనల్
పైగా సెన్సేషనల్
ఏ తత్సంబంధ ఘోషణల్
నిరర్ధక దుర్భాషణల్

ఎండా వానా కుక్కల నక్కల పెళ్ళి

సర్వత్రా శవసేనల శివాలా
స్వయంసేవ సంఘీయుల సవాలా
ఘేరవాల భైరవాల రవాలా
ఇక రాజ్యం రణరంగం అవాలా
అయితే వాళ్ళగతే తుదకు దివాలా

కళాకాళీ

సోమ
సుందరదోమ
రామ రామ
సుకవితామ
త[illegible]కి ప్రవాస సీమ

మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

అరుద్ర చేస్తున్న విమర్శనాలు
అసాహిత్యానికి నిదర్శనాలు
అబద్ధాల ప్రదర్శనా
అతగాడి ఇటీవలి ప్రరోచనాలు
అజీర్తి సుఖవిరేచనాలు

ఆశల శిఖరాలు

ఆ రోజు లేచినప్పటి నుంచి విసుగ్గా, బద్ధకంగా వుంది. ఈ విసుగు నాకు తెలుసు. చేతినిండా పని లేనప్పుడల్లా నా కిలాగే వుంటుంది. పత్రిక విషయంలో, నేను అనుకున్నంత వేగంగా మార్పులు రావడం లేదు. సుదర్శనంగారికీ, నాకూ చాలా విషయాల్లో యింకా ఏకాభిప్రాయం కుదరడంలేదు. విభిన్నాభిప్రాయాల చెరో అంచునా నిలబడినా మా యిద్దరికీ మధ్య సుభద్రమ్మ గారికి వారధి వుండడంతో, అభిప్రాయాలు కలవకపోయినా పని సాగి పోతూనే వుంది. సుభద్రమ్మ గారి కి గ్రహింపు జ్ఞానం చాలావుంది.

ఆవిడ పాతవాటిని అంటిపెట్టుకున్నట్టు కన్పడుతూనే కొత్తని వుత్సుకతో పరిశీలింప గలదు.

సుదర్శనంగారి మనస్తత్వం దీనికి పూర్తిగా విరుద్ధం.

ఆయనకి మార్పు అంటే భయం! కొత్తని చప్పున స్వీకరించలేరు.

తరాలు మారుతున్నప్పుడు కొత్త అనేది వెల్లువలా పొంగివచ్చి జీవన స్రవంతిలో కలవాలో, అది ఎంత ముఖ్యమో ఆయన గమనించరు.

పాత అంతా మంచిదేనన్న గాఢ విశ్వాసము నరనరాల్లో జీర్ణించుకున్న పెద్ద వాళ్ళలో ఆయన ఒకరు!

ఆయన లాగానే అందరూ పాతదాన్నే నమ్ముకుని, కూర్చుంటే, యీ మానవాళికి యింత చరిత్ర వుండదని, యీ లోకంలో యిన్ని అద్భుతాలు జరిగి వుండవని ఆయనకి తెలియదేమో!

పత్రిక విషయంలో నేను మొట్టమొదట గట్టిగా కోరే మార్పు పేరు గురించి! 'జ్వాలాముఖి' అన్న పేరు అప్పుడెప్పుడో ఆ స్వాతంత్ర్య వుద్యమంలో, ఆ పోరాటం, ఆ ఆందోళన, ఆ కాలానికి తగ్గట్టు చాలా బాగానే వుండవచ్చు. కానీ యిప్పుడు ఆ పేరు మాత్రం సమంజసంగా లేదు. 'జ్వాలాముఖి' అన్న పేరు పెట్టుకుని ఆ పత్రిక నడుస్తున్న పాత ధోరణి చూస్తే నవ్వొస్తుంది. యిప్పటి కాలానికి, అభిరుచికి అనుగుణ్యంగా యింకేదయినా చిన్న పేరు పెట్టుకుంటే బాగుంటుందని నా విశ్వాసం. పేరుతోపాటు, చిన్న చిన్న మార్పులు, కొత్త శీర్షికలు రెండు మూడు ప్రవేశ

సీరియల్

పెడితే పాఠకులకి శాస్త్ర వుత్సాహంగా, చదవాలని, ఆసక్తి రేకెత్తి బెట్టుగా వుంటుందని నా నమ్మకం.

కానీ ఆయన ససేమిరా ఒప్పుకోరు.

సుభద్రమ్మగారు చాలాసార్లు ప్రయత్నించినా ఒప్పించలేకపోయారు. అందువల్ల, ఎంతో వుత్సాహంతో, ఏదేదో చేసేద్దామను ఆలోచన్లు భద్రంగా నా లాల్చీ జేబులోనే దాచుకోవాల్సి వచ్చింది.

గోపాలాన్ని చూసి రెండు రోజులైంది.

ఆఫీసుకి బైలుదేరిన నేను, అక్కడ అర్జెంటు పని లేకపోవటంతో మధ్యలో బస్ దిగి గోపాలం యింటికి వెళ్ళాను. నేను వెళ్ళేసరికి గోపాలం యింట్లో లేడు.

ఆఫీసులో పని వత్తిడిగా వుండటం వల్ల, పొదయం త్వరగా వెళ్ళి, సాయంత్రం పొద్దుపోయి వస్తున్నాడని చెప్పింది సీత.

కనీసం ఒక గంటయినా కులాసాగా గడుపుదామని వెళ్ళిన నాకు ఆశాభంగం ఎదురైంది.

సీతని యోగక్షేమాలు అడిగి, మళ్ళీ సాయంత్రం కన్పిస్తానని చెప్పి వచ్చేసాను.

రోజూకంటే చాలా ఆలస్యంగా ఆఫీసులో అడుగు పెడుతున్న నాకు ఆఫీసు బాయ్ సూర్యం గబగబా ఎదురొచ్చాడు.

"సార్! మీకోసం అమ్మాయిగారు రెండుసార్లు ఫోన్ చేసారు."

"అమ్మాయిగారా? ఏఅమ్మాయిగారు?" అన్నాను.

"మన అమ్మాయిగారే. సత్యవతమ్మగారు."

"ఏమిటీ?"

"ఇదుగో! ఫోన్‌లో చెప్పి నన్ను వ్రాసుకోమని, మీరు రాగానే యీ చీటి యిమ్మన్నారు." అంటూ జేబులో నుంచి కాగితం తీసి యిచ్చాడు.

సూర్యానికి తెలుగు వ్రాయటం బాగా రాదులా వుంది.

అక్షరాలు అష్టవంకరలతో వున్నాయి.

అందులో యిలా వుంది.

"సికిందరాబాద్‌కి 20 మైళ్ళదూరంలో రైలు ప్రమాదం జరిగింది. చాలామంది చనిపోయారుట? మాహాస్పిటల్‌కి మెస్సేజ్ వచ్చింది. మేం అంతా వెళ్తున్నాం. వీలయితే మీ కెమెరా తీసుకునిరండి. మీ పత్రికకి మేటర్ దొరుకుతుంది."

నేను దాన్ని ఒకటికి రెండుసార్లు చదివాను.

తర్వాత గబగబా నా ఆఫీసు రూమ్‌లోకి వెళ్ళాను.

అక్కడ టేబిల్ మీద ట్రేలో కాగితాలున్నాయి.

కూర్చోకుండా, నిలబడే వాటిని ఒకసారి తిరగవేసాను, వాటిల్లో అర్జెంటుగా జవాబు యివ్వాల్సినవి ఏవీ లేవు.

సూర్యాన్ని పిలిచి, ఆఫీసు తాళం చెవులు యిచ్చి, "నేను పనిమీద వెళుతున్నాను తిరిగి వచ్చేసరికి ఎంతసేపవుతుందో చెప్పలేను నువ్వు అందరూ వెళ్ళిపోయేంతవరకూ వుండి తాళం వేయి" అన్నాను.

తర్వాత ఫోన్ దగ్గరకి వచ్చి సుభద్రమ్మగారికి రింగ్‌చేశాను. సత్య తెలియజేసిన యాక్సిడెంట్ గురించి చెబుతూ, నేను వెంటనే అక్కడికి వెళ్ళాలని, కారు కావాలని అడిగాను

కారు నిన్న సాయంత్రం రి పే ర కి వెళ్ళిందని, రేపు పుదయం వరకూ రాదని చెప్పారావిడ.

నేను హతాశుడై నట్టు, నిరుత్సాహంగా నిలబడిపోయాను.

ఈ సమయంలో చేతిలో ఏదో ఒకటి ప్రయాణసాధనం లేందే అక్కడకి వెళ్ళటం అసంభవం!

నా స్వరంలో ఆశాభంగం ఆవిడ గుర్తించినట్టున్నారు

"ఉండు ఒక్క క్షణం! ఆ య న్ని అడిగి చెబుతాను. ఎవరైనా కారు యిస్తారేమో!" అన్నా రావిడ.

"ఎవరైనా కారు యిస్తే పెట్రోలు మనం పోసుకుందాం. నేను టాక్సీలో వెళ్ళవచ్చు కానీ వెయిటింగ్ ఛార్జీ చాలా ఆయిపోతుంది ఎంత సేపటికి తిరిగి వస్తానో, ఎంత టైమ్ పడుతుందో చెప్పలేను" అన్నాను.

"నువ్వు బైలు దే రి యిక్కడికి వచ్చేయి నేను తప్పకుండా ఏదో ఒకటి ఏర్పాటు చేస్తాను." అన్నా రావిడ.

నేను అరగంటలో సుదర్శనంగారి యింట్లో వున్నాను.

అవిడ నాకు గుమ్మంలో ఎదురొచ్చారు.

"మాకు తెలిసినవాళ్ళు జీప్ యిస్తానన్నారు. కూర్చో! వంటయిపోయింది. భోజనం చేసి వెడుదువుగాని." అన్నారావిడ.

"అహహ. యిప్పుడేం వద్దు. ఆ క లి లేదు." అన్నాను

నేను చెబుతున్నా వినకుండా ఆవిడ వడ్డించింది. లేచి రమ్మనమని బలవంతం చేసింది.

ఆవిడ మాట తిరస్కరించలేక, తప్పనిసరిగా వెళ్ళి గబగబా రెండు మెతుకులు తిని లేచాను.

నేను భోజనానికి కూర్చుంటుండగానే జీప్ వచ్చింది.

నేను లేచి చేయి కడుక్కుంటుండగా భాస్కరం లోపలకి వచ్చాడు.

"బైట చౌదరిగారి జీప్ ఆగి వుంది. ఎవరొచ్చారు?" అన్నాడు.

"ఎవరూ రాలేదు. సికిందరాబాద్ దగ్గర ట్రయిన్ యాక్సిడెంట్ అయిందిట. రవి వెడుతున్నాడు." అన్నా రావిడ:

"అలాగా! ఎప్పుడు?"

"పుదయం"

"ఎవరు చెప్పారు?"

"సత్య! వాళ్ళ హాస్పిటల్‌కి మెస్సేజ్ వచ్చింది. నాకు ఫోన్ చేసి చెప్పింది"

ఈ వార్త నాకు చెప్పిందననానే భాస్కరం నుదుటమీద ముడతలుపడ్డాయి.

కాస్త ఆగి అన్నాడు:

"ఫర్వాలేదే! ఈమధ్య సత్యకి పత్రిక శ్రద్ధ చాలా ఎక్కువైంది!"

గుమ్మం దాటి బైటకి వస్తున్న నాకు యీ మాటలో దాగివున్న హేళన చురుక్కుమన్నట్టు తగిలింది.

వెనక్కు తిరిగి వాడిగా, ఏదయినా సమాధానం చెప్పాలనిపించింది.

కానీ తమాయించుకున్నాను.

నా వెనకే బైటకి వచ్చిన సుభద్రమ్మగారు డ్రైవర్‌కి ఒక బాస్కెట్ అందించి జీప్ లోపల పెట్టమన్నారు.

"ఏమిటది?" అన్నాను.

ఫ్లాస్క్‌లో టీ, బాస్కెట్‌లో బిస్కెట్ పాకెట్ వున్నాయి నువ్వెప్పుడు వస్తావో

జ రి గి న క థ

అనాథశరణాలయంలో వచ్చిన వుద్యోగంలో యెంతో కాలం నిలువలేకపోయాను. ఇంటర్వ్యూకి వెళ్ళిన నాకు గోపాలంతో పరిచయమైంది ఉన్నట్టుండి గోపాలానికి సుస్తీ చేయడం వల్ల అతని డ్యూటీ నేను చేపట్టి ఆ విధి నిర్వహణలో సమాజంచే దొంగగా ఊహించబడ్డాను.

బాబాయి ఏదో సంబంధం ఉన్నదని ఆరువేల కట్నం ఇస్తారనీ దాంతో తన బాకీ తీర్చవచ్చని ఉత్తరం రాశాడు నేను ఆ సంబంధం చేసుకో. నీ బాకీ తీర్చలేని అసమర్థుడనే అని ఉత్తరం రాశాను. గోపాలం ఆరోగ్యం కొంత కుదుటపడింది, గోపాలం బలవంతంమీద సినిమాహాలు గేటు కీపరుగా చేరటానికి ఒప్పుకున్నాను.

అక్కడ తలవని తలంపుగా పాత పరిచయస్తురాలు శాంతి తటస్థపడింది. సిగ్గుతో కుంచించుక పోయాను గతమంతా స్మృతి పథంలో తిరగడం మొదలైంది.

తరువాత 'జ్వాలాముఖి' పత్రిక నుండి ఇంటర్వ్యూ వచ్చింది. ఎడిటర్ ఆదరంతో ఆ ఉద్యోగం నాకే యిచ్చారు.

ఒక రోజున శాంతి నా కోసం గోపాలం ఇంటికి వచ్చి వాళ్ళ ఫ్యాక్టరీలో మేనేజరుగా చేరమని కోరింది. నాకు వేరే ఉద్యోగం దొరికింది మీ దగ్గర చేరలేను అని చెప్పాను. అలా అన్నందుకు గోపాలానికి నా మీద కోపం వచ్చింది. తరువాత గోపాలం ఆ ఉద్యోగంలో చేరాడు. 'జ్వాలాముఖి' సర్క్యులేషన్ పెంచాలనే ఉద్దేశ్యం 'ఇదీ మనదేశం' అన్న హెడ్డింగుతో ఒక శీర్షిక ప్రారంభించాను.

తరువాత "జ్వాలాముఖి" పేపరు ఎత్తేసి, ప్రెస్‌ను అమ్మేస్తామన్నారు గాని సుభద్రమ్మగారు ఎవరిదగ్గరో డబ్బు తీసుకుని నా చేత నోటు వ్రాయించి యిచ్చారు దానికి ప్రతిఫలంగా నన్ను ఆ ప్రెస్‌లో భాగస్వామిగా వుండన్నారు తరువాత ఆ అప్పిచ్చింది శాంత అని తెలిసింది.

కుసుమ ఆత్మహత్య చేసుకోబోలూంది. మరోసారి అలాంటి పిచ్చి ప్రయత్నాలు చేయబోనని మాట తీసుకున్నాను. కుసుమని సుబద్రమ్మగారి దగ్గరకు తీసుకు వెళ్ళాను. కుసుమ క్లబ్‌లో వున్న చిన్న లైబ్రరీలో గుమాస్తాగా చేరింది. —ఇక చదవండి.

ఏమిటో.'' అంది.

డ్రైవర్ బాస్కెట్ తీసుకుని లోపల పెట్టాడు

ఆవిడ. నాపట్ల కనబరిచే యీ శ్రద్ధకి, నా మనసు నాకు తెలియకుండాదే అర్థమౌతుంది.

ఆవిడకి ధన్యవాదాలు తెలిపి, జీప్ లో కూర్చోబోతున్న నేను అనుకోకుండా గుమ్మం వైపు చూసాను.

అక్కడ భాస్కరం నిలబడి వున్నాడు.

ఎందుకోగాని ఆ చూపులు మండి పడుతున్నట్టుగా వున్నాయి.

12

యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి మేము చేరుకునేసరికి దాదాపు 12 గం. అయింది. ఆ ప్రదేశం అంతా కిట కిటలాడుతున్న జనంతో, ఏడుపులతో, మూలుగులతో, అరుపులతో నా నా గందరగోళంగావుంది. రైలు పెట్టెలు అడ్డమడ్డంగా అటు యిటు పడివున్నాయి. వాటి క్రింద యిరుక్కుపోయిన మనుషులని విశ్వప్రయత్నం చేసి యివతలకి లాగుతున్నారు.

ఒక్క క్షణం, హృదయ విదారకంగా వున్న దృశ్యాన్నిచూసి అప్రతిభుడైనట్టుగ అలాగే నిలబడిపోయాను.

ప్రొద్దుటనుంచి నాలో పేరుకుని వున్న తోచనితనం, బద్ధకం, విసుగు, చిరాకు, యిక్కడ, రకరకాలుగా కన్పిస్తున్న భయంకరమైన యీ దృశ్యాలు చూడగానే గాలి కెగిరిపోయినాయి.

మెడ్రాస్ నుంచి వస్తున్న ఎక్స్ప్రెస్ గూడ్సుబండిని గుద్దుకుంది. సిగ్నల్స్

యివ్వటంలో ఎక్కడో పొరపాటు జరిగి పోయిందని రైల్వే అధికారులు అంటు న్నారు.

గాయపడకుండ తప్పించుకున్న కొద్ది మంది వాళ్ళ వాళ్ళకోసం వెదుకుతున్నారు. వాళ్ళ కళ్ళలో కన్పిస్తున్న భయం, ఆందో ళన వర్ణించ నలవికాకుండా వుంది.

తల్లితండ్రులకి దూరమైన చిన్నపిల్లలు గగ్గోలెత్తినట్లు ఏడుస్తున్నారు. వాళ్ళని సముదాయించటం ఎవరితరం కాకుండా వుంది.

నేను గబగబా రకరకాల దృశ్యాలు ఫోటోలు తీసుకున్నాను.

అంతా హాహాకారాలు! ఆర్తనాదాలు! అచుట్టుపక్కల వున్న ఆకృతి అంతా భయంకరమైన యీ సంఘటన చూడలేక లబలబలాడుతున్నట్లుగనుంది. ఆ గందర గోళం చూస్తే.

సిటీలోవున్న డాక్టర్లు. హౌస్ సర్జెన్ చేస్తున్న మెడికల్ స్టూడెంట్స్ అందరూ యిక్కడే వున్నారా అనిపించింది!

గబగబా, ఒక్కొక్కళ్ళూ పది చేతులు న్నట్టు చకచకా చేస్తున్నారంతా. కొంత మంది స్ట్రెచర్స్ మోసుకెళుతూ వుంటే, యింకొంతమంది ఫస్ట్ ఎయిడ్ యిస్తు న్నారు కొంతమంది చిన్నపిల్లలని సముదా యిస్తున్నారు. కొంతమంది తమవారిని పోగొట్టుకొని విలపిస్తున్న వాళ్ళకి ధైర్య వచనాలు చెబుతూ, వూరడిస్తున్నారు.

మరికొంతమంది ప్రాణాలు పోయిన వాళ్ళని తెచ్చి వరసగా పడుకోబెడు తున్నారు.

యింకా కొంతమంది కొనవూపిరివున్న వాళ్ళని చకచకా చేయాల్సిన వైద్యం చేస్తు న్నారు.

అంతా ఆరుబయలుగా, ఎక్కడా నిలవ నీడలేనట్టున్న ఆప్రదేశంలో,అప్పటికప్పుడు ఎక్కడ వేసారో. నాలుగైదు డేరాలు వేశారు. వరసగా కొన్ని అంబులెన్స్ కార్లు ఆగి వున్నాయి.

నేను ఫోటోలు తీసుకోవడం అయి పోయింది. యీ సందడిలో, యీ జనంలో సత్య ఎక్కడుందో నాకు కన్పించనేలేదు. చివరికి ఎలాగయితేనేం, పట్టుకుని పలక రించాను. సత్య, చేతిమీద బలంగా గాయం అయిన ఒక ముసలాయనకి కట్టు కడు తోంది.

నేను పలకరించగానే. నాకు తనేకబురు చేసిన విషయం మర్చిపోయినట్టుంది. విస్మయంగా చూస్తూ, "మీరు యిక్కడికి ఎలా వచ్చారు?" అంది

నేను నవ్వాను.

"యిది మరీబాగుంది. మీరే నాకు ఫోన్‌లో చెప్పిన సంగతిమర్చి పోయారా?"

"ఓ! అవును కదూ! సారీ! మర్చి పోయాను. బీభత్సంగా వున్న యీ దృశ్యాలు చూస్తుంటే నామతి పోయిన ట్లుగ వుంది" నుదుటనిండా పట్టిన చెమట తుడుచుకుంటుంది.

సత్య శరీరం కొద్దిగా జలదరించడం నేను గమనించక పోలేదు.

"ఫోటోలు తీసుకున్నారా?" అని అడిగింది.

"ఆ!"

"మీపని అయిపోయినట్టేనా?"

"అయిపోయినట్టే!"

యింతలో సత్యని ఎవరో పిల్చారు.

సత్య వెళ్ళిపోతూ అంది.

"వెళ్ళిపోతున్నారా మీరు? ఆంటీతో ఆలస్యంగా వస్తానని చెప్పండి." అని సమాధానం కోసం చూడకుండా వెళ్ళి పోయింది.

నేను జీప్ దగ్గరికి తిరిగి వచ్చేశాను. నాలిక దాహంతో తడారిపోతున్నట్టుగా అయింది.

బాస్కెట్‌లోనుంచి ఫ్లాస్క్ తీసి అందులో టీ మూతలోకి ఒంపాను. అది పెదవులకి అనియ్యబోతుండగా, సత్య గుర్తుకు వచ్చింది. వుదయం ఏమైనా తిని వచ్చిందో లేదో!

చెమటలు కారుతున్న ముఖం, కళ్ళలో అలసటతో సత్యముఖం నా కళ్ళెదుట నిల్చింది.

యద్దనపూడి సులోచనారాణి

తాగబోతున్న టీ తిరిగి ఫ్లాస్క్‌లో పోసేశాను.

సత్యనికూడా తీసుకువచ్చి ఒకకప్పు యిచ్చి మిగతాది తాగుదామని అనిపించింది.

ఫ్లాస్క్ చేత్తో పట్టుకుని ఆ చోటికి వెళ్ళాను.

సత్య రెండుసార్లు కనిపించింది.

నేను పిలిచే లోపలే వెళ్ళి పోయింది.

ఒకసారి టెంటులోంచి బైటకివస్తున్న సత్యకి ఎదురు వెళ్ళాను.

నన్ను చూడగానే, "యిదేమిటి? మీరు వెళ్ళిపోలేదా?" అంది.

"వెళ్ళలేదు. యిందులో టీ వుంది. మీకిచ్చివెళదామని నిలబడ్డాను."

"థాంక్స్!"

నేను ఫ్లాస్క్ మూత తెరిచాను అందులోకి టీని వంపుతుండగా- 'హల్లో' ఎడిటర్ గారు యిక్కడికి దయచేశారే." అంటూ లింస వేసిన అమ్మాయి వచ్చింది.

నేను ఆ అమ్మాయిని విష్‌చేసి, సత్యకి టీ అందిచ్చాను


"ఏమిటమ్మ, టీయేనా? సత్యా! నా ప్రాణం పోతుందేమ్మా! రాత్రికూడా నేనేం తినలేదు. యిటివ్వు అది. చచ్చి నీ కడుపున పుడతాలే." అంటూ సత్యకివ్వబోతున్న నా చేతులోని టీ తను లాక్కుని తాగుతూ, 'అమ్మ! ప్రాణం లేచివచ్చింది! మీకు వేల వేల ధన్య వాదాలు' అంది నావంక గోముగా చూస్తూ.

ఒక్క నిముషం నా ముఖం అసంతృప్తికి ఆలయం అయింది,

ఫ్లాస్కులో యింకా టీ వుంది! ఆ అమ్మాయికి ఒకటి కాదు రెండు కప్పులివ్వమన్నా యిచ్చేవాడిని, కానీ సత్యకి నేను అందిస్తున్న కప్పు మధ్యలో కబంధహస్తంలా చాపి లాగేసుకుంది.

యిప్పుడే వస్తాను ఒక్క క్షణం' అంటూ సత్య వెళ్ళిపోయింది,

'సత్యది మరీ చాదస్తమండీ! ఒక్క నిముషం కూడా నిలవకుండా చేస్తుంది. కాస్త మధ్యలో ఆగి నిలబడి విశ్రాంతి



రవీంద్ర ఆర్ట్స్ 'ధర్మదాత' శతదినోత్సవ సందర్భంలో.

తీసుకోబోతే ఫెయింట్ అయి పడిపోము!' అంది.

సత్య తిరిగి వచ్చింది.

నేను సత్యకి టీ యివ్వబోతుండగా, సత్య హఠాత్తుగా నా చేయి గట్టిగా పట్టుకుంటూ. 'నాతో యిలా రండి మీరు' అంది' అంటూనే బాక్కెళ్ళినట్టుగా టెంట్ లోపలకి తీసుకు వెళ్ళింది, అక్కడ వరసగా పడుకోబెట్టిన గరాచి చిట్టచివరి వ్యక్తిని చూపిస్తూ 'యిది మీరు ఫోటో తీసుకున్నారా!' అంది.

నేను క్షణంసేపు నిరుత్తరుడైనట్టు నిలబడిపోయాను.

సత్య యింత యిదిగా నాకు చూపించిన ఆ వ్యక్తి నుదుట పొడుగ్గా వున్న బొట్టుతో, బుగ్గన కాటుకతో. పసుపు బట్టల్తో వున్న పెళ్ళికొడుకు!

అతనికి వొంటి మీద గాయాలు లేవు!

సత్య తల వెనక తగిలిందని చెప్పింది,

నిశ్చలంగా, నిద్రపోతున్నట్టుగా వున్నాడు.

నేను కెమెరా ఎత్తి అతన్ని ఫోటో తీసుకున్నాను.

'యివతల తండ్రట! 80 ఏళ్ళకి పైగా వున్నాయి. తన సంతానంలో అందరికంటె చిన్నవాడుట. ఆయన బ్రతికినాడు ఆయన శోభ చెప్పనలవి కావడం లేదని సత్య నాకు వివరిస్తుండగానే, కళ్ళల్లో గిర్రున

నీళ్ళు తిరిగాయి. విషాదానికి మారు పేరులా వున్న సత్య కళ్ళల్లోకి ఒక్క క్షణం నన్ను నేను మర్చిపోయి, విచలితుడైనట్లు చూస్తూ వుండిపోయాను,

సత్య అంతలో తనని తాను సంబాళించుకుంటున్నట్టుగా, చిరునవ్వు నవ్వింది,

'రండి వెడదాం'అంది చెయ్యి వదిలేస్తూ

ఇద్దరం బైటకి వచ్చాం,

ఇంకోవైపు పని మీద వెళ్ళబోతున్న సత్యని నేను ఆపి టీ తాగి వెళ్ళమని హెచ్చరించాను.

''యిప్పుడా! ఈ గొడవలోనా! నాకు తాగాలనిపించడం లేదు, అదుగో వాళ్ళు పిలుస్తున్నా రక్కడ! వస్తావా? వెడదామా అంది.

''ఫర్వాలేదు. ఒక్క ఐదు నిముషాలు'' నేను బలవంతంగా ఆపి టీ యిచ్చాను.

''మీరు నాతోవస్తే అక్కడ బిస్కెట్స్ వున్నాయి. మీకివ్వమని, మీరు తినేలాచూడమని మీ ఆంటీ మరీ మరీ చెప్పారు, ఆవిడ చెప్పిన పని చేయకుండా వెళ్ళే సాహసం లేదు. రండి జీప్ యిక్కడే వుంది'' అన్నాను.

సత్య ఏమనుకుందో ఏమో నా వెంట వచ్చింది,

నేను చాక్లెట్లు, బిస్కెట్సు తీసి యిచ్చాను,

మళ్ళీ ఫ్లాస్కు మూత నిండా టీ నింపి యిచ్చాను.

సత్యకి రెండు బిస్కెట్స్ తినేసరికి ఆకలి గుర్తుకు వచ్చినట్లుంది. యింకా కావాలని అడిగి తీసుకుని తింది.

టీ తాగబోతూ 'మీరు తాగారా?' అంది'

'మీరు తాగండి. తర్వాత తాగుతాను. అన్నాను.

'అరె, మీరు తాగివారనుకున్నాను నేను' నాకు తిరిగి యిచ్చేస్తూ అంది. నేను తరువాత తాగుతానని, మరీ మరీ చెప్పి ఎంతో బలవంతం చేసి తాగించాలనిపించింది.

సత్యకి నాకు లోన విషయాలు రెండు:

మొట్ట మొదటిది, మున్మూర్తులా స్త్రీత్వంలో వుండే పొందిక తనం! రెండోది ఏంత సేపూ ఎదుటివారి కష్ట సుఖాల గురించి ఆలోచించటం!

నాజూకుగా బొమ్మలా వున్న యీ అమ్మాయిలో యీ వినయం, విధేయత, సౌమ్యత. చెప్పని ఆదరణలు అర్పిస్తాయి.

''మీరు వెళ్ళిపోతారా?'' అంది టీ తాగడం పూర్తవగానే.

''వెళ్ళిపోదామనే అనుకుంటున్నాను, మీరు వచ్చేటప్పటికి ఎంత ఆలశ్యం అవుతుంది?''

''యింకా రెండు మూడు గంటలు పట్టవచ్చు. వస్తాను. టీ యిచ్చినందుకు

థాంక్స్." నమ్రతగా చేతులు జోడించి వెళ్ళిపోయింది!

నేను సత్య వెళ్ళిన వైపే చూస్తూ కొద్దిసేపు అక్కడే నిలబడి పోయాను,

రెండు మూడు గంటలేగా! ఎలాగో ఆలస్యం అయింది.

నేను సత్య వచ్చేదాకా వుండదల్చుకున్నాను.

ప్లాస్క్, కెమెరా జీప్‌లో పెట్టి మళ్ళీ టెంట్స్ వైపు వచ్చేసాను. పూరికే నిలబడటం నా కెప్పుతూ అలవాటు లేదు,

అక్కడున్న డాక్టర్‌ని 'నేనేమైనా చేయగలన సాయం మీకు?' అని అడిగాను, నాకు వెంటనే పని చూపింగారు. అంతే! రెండు గంటలు కాదు. నాలుగు గంటలు ఎలా తిరిగిపోయాయో నాకే తెలియలేదు. నా నడుము, చేతులు నొప్పి పుట్టి పోయి నాయి.

సాయంత్రం అయేసరికి అంతాక్లియర్ అయింది. నా బట్టలు మాపినాయి. నా క్కూడా రంపటగా అనిపించసాగింది. సత్య వాళ్ళ బృందంతోపాటు వెళ్ళబోతోంది. నేను పిల్చాను,

"మీ కోసం నేను వెయిట్ చేస్తుంటే మీరు నన్ను వదిలేసి వెళ్ళిపోతారా?" కావాలని నిష్టూరం నటిస్తూ చిరునవ్వుతో అన్నాను.

సత్య కళ్ళల్లో నన్ను చూడగానే ఆశ్చర్యము కదులాడింది.

"యిదేమిటి? మీరు వెళ్ళిపోలేదూ?" అంది,

"ఊహూ! మీ కోసం చూస్తున్నా యిద్దరము కలిపి వెళదామని"

సత్యకళ్ళల్లో ఒక్క నిముషం విషాదం పోయింది. ముగ్ధురాలయినట్టు నా వైపు చూసింది.

"థాంక్స్! యిప్పుడే వస్తానుంవుండడి" అంది.

నేను సత్య ఒక్కత్తె నాతో వస్తుందని అనుకున్నాను, కానీ జీప్ దగ్గరికి వచ్చేసరికి సత్య వెనక సలీమ్‌తోపాటు యింకో నలుగు రైదుగురు వచ్చారు.

ఆ రోజు సలీమ్ వేసిన పిల్ల ఆవిధంగా రెండోసారి నాకు నిరాశ కలిగింది. నా ఆగ్రహానికి గురి అయింది. జీప్‌లో అందరము కిక్కిరిసినట్టు కూర్చున్నాం. జీప్ కదిలింది.

(సశేషం)

---

* మతిమరపు పత్రికా సంపాదకునికి వున్నట్లుంకోరోజు తెలివి పెరిగింకి ఆరోజు ఉత్తరాలు చూచి అసిస్టెంట్‌ను కోపంతో కేకేశాడు. అతను రాగానే...

"ఒకే కథ ఆరునెల్లు పత్రికలో ఎందుకు ప్రచురించావ్? ' బిగ్గరగా అరిచాడు.

'అది కాంట్రాక్ట్ కథండి'' వినయంగానే సమాధానం యిచ్చాడు అసిస్టెంట్,

''ఏమయ్యా నీకేమన్నా మతుందా? కథలుక్కూడా కాంట్రాక్ట్ వుంటుందా?''


సమాధానం యివ్వలేదు అసిస్టెంట్.

''ఎవరా రచయిత?'' చివరకు విసిగిపోయి అడిగాడు.

ఒక్కసారి ఆయన ముఖంలోకి చూచి "మీ రేనండి" అన్నాడు,

— వుయ్యూరు సుశీల.

పదబంధ ప్రహేళిక శ్రీశ్రీ



అడ్డు

1. రేడియోలో తిరుగుటపా
2. భూమి ఖరీదు
4. నోరులేనిగుంపు
6. కవిత్వం మధ్య ననువులు మొదలెట్టి ఆకర్షించు
8 అనడు, కనడు, వినడు! అకవిలేడు, ప్రో!
9. ఇదోమంట! రోకలి మింగితే చల్లారదు.
11 చెడిపోయిన వూళ్లలో వ్యాపారకేంద్రం.
13 తత్వమసిలో ఉన్నావు.
14 అన్ని పితలాట కాలకీ నాన్న ముందుంటాడు.
16. "అమెరికా కాగితం—'' అన్నాడు మావో.
17 తలతిరిగిన తీగ
19 డుకారం చేరిస్తే పెనిమిటి కాగలడు.
21. తప్పకుండా వస్తుంది.
23. కనుదెరచి చూడరా! శిష్యా! కనబడుతుంది చక్రం.
25 గురుతిడనిచోట వెనక్కిచూసి పరిభ్రమించు.
27. ఇంటికీ, వింటికీ కావాలి.
28. వాచీలో వెదుకు, "వెంట్రుక—''
30. అతడిలో చెమ్మ.
31. చుక్కకి ప్రాసయిదే. పర్యాయపదం ఇదే.
32. పరువుకింద రక్తపిపాసి.

నిలవు


1. తలకిందైన కమ్యూనిస్టుపార్టీ ఇందు లోనే బతకాలి.
3. ఎప్పుడూ మీదనే ఉంటాడు.
4. మీదకిచూడు, కనబడుతుంది.
6 "—దంపుడు" అని కొన్ని ఉపన్యాసాలని వర్ణించవచ్చు
7. దీనికోసం నిఘంటువుల్లో వెదుక్కో.
8. 26 తిరగేసి ఇది కలిపితే మందహాసం.
9. జనసంఘీయుల దేవత, పాలిస్తుంది వొట్టిపోకుంటే.
10 శిలలమీద మనిషి, నుదుటిమీద దేవుడూ రాసేది.
12. వంటింట్లోనూ, **Vatican** లోనూ.
13. ఇదో రంగు నీలిమబుక్కల ప్రారంభం.
15. తల పుచ్చిపోతే ఇది ప్రారంభమవుతుందా?
18 దీర్ఘాంత ద్విరేఫధ్వని ఒక ఆహ్వానం
20. అదృష్టం, అతిగర్వంలో వెనకనుంచి.
21 పండు.
22. ఎవరివి నువ్వు? తిరగేసి వెదుక్కో వ్వు
24. తొడలొలిచిచ్చినతాత శత్రుశిబిరంలో దాగున్నాడు.
26. 8 నిలువుచూడు.
27. రోగనిదానానికి డాక్టర్లు ముందుగా చూసేది
29. రెండుస్వరాలు చాలు.
30 కతలల్లికల కరిగితే అమ్మ.

సొల్యూషన్ సెప్టెంబరు 20 వ తేదీలోగా ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారి పేర్లు పై సంచికలో ప్రకటిస్తాం. వాడుకలో ఉన్న ఒకటి రెండు ఇంగ్లీషు మాటలు కూడా పజిల్‌లో ఉన్నాయి.

గత నెల సొల్యూషన్

నా	వ		ప	స	రు		కొ	న
నా	గ	తి		న		సొ	మె	త
	రు		లా	క	డు		డో	
ప		యం		స		గా		పం
కొ	సు	బ్ర	హ్మ	నం	ద	రె	డ్డి	ది
కి		హ్మ		ద		లు		ని
	ని		జ	నా	భా		లా	
క	రు	లు		దు		న	టు	న
వి	డు		ము	లు.	కు		రీ	తి

గోల్డ్ రింగ్! ఉంగరం!



టెంపోరావ్

సాయంత్రం అయిదయింది రామ్మూర్తి ఆఫీసులోంచి బయటకొచ్చాడు. బస్టాప్ వైపు మెల్లిగా నడిచాడు. బస్టాప్ జనంతో కిక్కిరిసివుంది. తనెక్క వలసిన బస్సులు రెండువచ్చి ఆగకుండా వెళ్ళిపోయాయి. ఆకలేస్తోంది. **అతను** కోటు కింది జేబును వేళ్ళతో వెతికాడు. ఉలిక్కిపడ్డాడు. అందులో పడేసిన చిల్లర ఏమయింది? మళ్ళా జేబులోకి వేళ్ళను పోనిచ్చాడు. జేబుకి చిల్లుందని గ్రహించాడు. ఆ చిల్లులోంచి చిల్లర డబ్బులు ఎక్కడో పడి పోయి వుంటాయి.

ఇప్పుడు తను బస్టాప్ దగ్గర నిలబడి లాభంలేదు. రామ్మూర్తి నలువైపులా చూశాడు. తెలిసిన ముఖాలు ఎక్కడా కనపడలేదు. ఇంటికి నడిచిపోవాలి. అతను రోడ్డమ్మట మెల్లిగా నడవసాగాడు. మరో నాలుగు రోజులు పోతేగాని చేతికి జీతం రాదు. ఇంటికెళ్ళగానే తను భార్యకిచ్చి కోటు జేబును కుట్టమనాలి. అతని మెదడులో ఏవేవో ఆలోచనలు సాగుతున్నాయి. రాజమోహన్ హత్య కేసులో గత పదేళ్ల

నుంచీ అతను గుమస్తాగా పనిచేస్తున్నాడు. సంవత్సరానికి పదిరూపాయలు ఇంక్రిమెంట్ వస్తుంది, ఇప్పుడతనికి రెండొందలయాభై రూపాయలు వస్తోంది.

రామ్మూర్తి తనభార్య లక్ష్మిని గురించి ఆలోచించ సాగాడు. వెనుకనించి ఏదో కారు హారన్ వినిపించింది. అతను కారు వైపు చూశాడు. తెలిసిన వాళ్ళెవరేనా కార్లో వుంటే తనకు లిఫ్ట్ దొరుకుతుంది. 'వైట్ పాంట్. చారలస్లాక్ ధరించిన యువకుడు కారును రాష్‌గా తోలుకుపోతున్నాడు.

రామ్మూర్తి కోడంబాకం పోస్టాఫీసు దాటి వంతెనవైపు నడుస్తున్నాడు, చటుక్కున కాలికి ఏదో తగిలి ఆగాడు. నేల మీద తళతళ మెరుస్తూన్న ఉంగరం అతనికి కనిపించింది. వంగి దాన్ని తీసుకున్నాడు. దానివైపు పరీక్షగా చూశాడు. ఇది గోల్డ్‌కోటెడ్ ఉంగరం కాదనిపిస్తోంది. బరువుగాకూడా వుంది. ఈ బంగారపు ఉంగరాన్ని ఎవరో పోగొట్టుకుని వుండాలి. అతను వంతెన ఎక్కి దిగాడు. రోడ్డు వారగా వున్న ఒక నేమ్‌బోర్డు వైపు చూశాడు. పరమానంద్ జైన్, పాన్ బ్రోకర్. ఆ షాపులో ప్రవేశించి పరుపు మీద కూర్చున్న జైన్‌కి ఉంగరాన్ని అందించాడు. ఉంగరాన్ని పరిశీలించి. "దీని మీద 50 రూపాయలు యిస్తాం," అన్నాడు జైన్.

"అమ్మేస్తాను." అన్నాడు రామ్మూర్తి, "ఎనభై రూపాయలు యిస్తాను."

రామ్మూర్తి ఒక పత్రంమీద సంతకం పెట్టాడు. ఎనభై రూపాయలు తీసుకుని చిల్లు లేని జేబులో పడేసుకున్నాడు. ఉషారుగా రోడ్డమ్మట నడవసాగాడు.

అతని మెదడులో ఆలోచనలు చేపల్లా ఈదుతున్నాయి. తను మంచి జోళ్ళు కొనుక్కోవాలి. భార్యలక్ష్మి అతనికి గుర్తుకి వచ్చింది. ఆమెకు జాకట్లులేవు ఉన్న రెండు మూడు జాకట్లూ అనేకచోట్ల చిరిగితే కుట్టుకుని అలాగే ధరిస్తోంది. ఆమెకు జాకట్టు గుడ్డలు కొనాలి, అతని ఆరుగురు పిల్లలూ జ్ఞప్తికొచ్చారు. ప్రతిరోజూ ఏవేవో కావాలని వాళ్ళు అడుగుతున్నారు. శీతం వచ్చాక చూద్దాం అని అతను జరిపిస్తున్నాడు. పెద్దకూతురు వనజ పెన్ కావాలంది. కాలేజీలో ఆమె పి. యు. సి చదువుతోంది. కొడుకు రాజు టిఫిన్‌బాక్సు కొని పెట్టమన్నాడు. మరోకూతురు నళిని గౌనుగుడ్డ కొనమంది. ఈ డబ్బుతో తను అందరి కోర్కెలనూ తీర్చాలి.

రామ్మూర్తి ఆలోచిస్తూ ఒక జోళ్ళ షాపులోకి దూరాడు. కొత్తజోళ్ళు కొనుక్కుని పాకెట్ చేత్తో పట్టుకుని బయటకు వచ్చాడు. చీకటి పడింది. రోడ్డు దీపాలు వెలుగుతున్నాయి. అతను రాస్నేపట్లో పాండీబజారు చేరుకున్నాడు. బజారు కిటకిట్లాడుతోంది, షాపుల్లో ఫ్లోరసెంట్‌ట్యూబులు ప్రకాశవంతంగా వెలుగుతున్నాయి. అతనొక హోటల్లో ప్రవేశించాడు. ఆకలి తీరిందాకా టిఫిన్ తిన్నాడు. వేడి వేడి కాఫీ తాగి బయటకొచ్చాడు. పక్కనే సిగరేట్ షాపుంది. ఒక్కసిగరేట్‌కొని వెలిగించి పొగ పీలుస్తూ ఇటూ అటూ చూశాడు. ఎదురుగా ఒక టేబుల్ మీద లాటరీ టిక్కట్లుపరిచి వున్నాయి. అందవిహీనంగా వున్న ఒకస్త్రీ అతనివైపు నవ్వుతూ చూపింది.

"హర్యానా, పంజాబ్ రేపే డ్రా,



సార్," అందామె. ఎన్నిసార్లో అతను లాట్రీ టిక్కట్లు కొన్నాడు, కాని అదృష్టం రాలేదు, రామ్మూర్తి రెండురూపాయలిచ్చి లాట్రీ టిక్కట్లు కొని జేబులో పడేసుకున్నాడు. అనుకోకుండా తనకు దైవం ఎనభై రూపాయలిచ్చాడు. ఇవాళ అదృష్టం తనని వరించింది. ఈ లాట్రీ టిక్కట్లు నెగ్గితే తనొక లక్షాధికారి అవుతాడు!

రామ్మూర్తి ఆలోచిస్తూ పేవ్‌మెంట మ్మట నడుస్తూన్నాడు. పెద్దబట్టలషాపు కనిపించింది. అందులోకి ఉత్సాహంగా దూరాడు. తన భార్యకి చీర, జాకట్టుగుడ్డ కొన్నాడు. పిల్లలందరకూ ఏవేవో తీసుకున్నాడు. షాపులోంచి బయటకొచ్చాడు. కొంచెం దూరం నడిచేసరికి పెన్నులు అమ్ముతున్న ఒక వ్యక్తి అగుపించాడు. అతను తన కూతురు వనజ కోసం ఒక పెన్ను కొన్నాడు. మరికొంత దూరం నడిచాడు. తన చేతులో చాలా పాకెట్లున్నాయి. ఒక ఫాన్సీషాపు వైపు వెళ్ళాడు. ప్లాస్టిక్ బాగ్ కొన్నాడు. అందులో పాకెట్లన్నీ పెట్టకుని ఉషారుగా బస్టాప్ చేరుకున్నాడు. అందరికీ అన్నీ కొనగా తన జేబులో ఇంకా పదిరూపాయలు, కొంత చిల్లర మిగిలింది.

బస్సు రాగానే అతను ఎక్కాడు. సీటు మీద కూర్చుని బజారు షాపులవైపు చూడసాగాడు. బస్సు కదిలింది. అతని మెదడులో ఆలోచనలు మెదుల్తున్నాయి. తన చేతిలోని బాగ్‌ను చూడగానే అందరూ ఏమిటని అడుగుతారు, జీతం వచ్చేముందే ఇవన్నీ కొని పట్టుకొచ్చినందుకు సంతోషిస్తారు. ఆల్వార్‌పేట ప్రాంతంలో రామ్మూర్తి బస్సులోంచి దిగాడు. తన యింటివైపు గబగబా అడుగు లేశాడు.

ముందు గదిలోకి అడుగుపెట్టి పేమ్ కుర్చీలో కూర్చున్నాడు. పక్కగదిలోంచి రేడియో నాటకం వినిపిస్తోంది. పిల్లలందరూ రేడియో చుట్టూ గుమికూడి వుండాలి. వంటింట్లోంచి లక్ష్మి ముందు గదిలోకి వచ్చింది. అతని వైపు నవ్వుతూచూపింది.

"ఇవాళ చాలా ఆలస్యంగా వచ్చారు!" అందామె.

"బస్సు దొరకలేదు"

"ఆ బాగ్‌లో ఏముంది?"

అతను జవాబివ్వలేదు, నవ్వి ఊరుకున్నాడు.

"ఉండండి, టిఫిన్ తెస్తాను,"

ఆమె వంటింట్లోకి వెళ్ళిపోయింది. కాస్సేపట్లో ఉప్మా తెచ్చి అతని కందించింది.

"ఆకలి లేదు. నేను హోటల్లో తిన్నాను, పిల్లలకి కావలిస్తే ఇచ్చేయి," అన్నాడతను, ఆమె అందించిన కాఫీ గ్లాసును తీసుకున్నాడు, కాఫీతాగి మూతి తుడుచుకున్నాడు.

పక్కగదిలోంచి వనజ బయటకొచ్చింది. ఆమెవైపు అతను నవ్వుతూ చూశాడు.

"అదేమిటండీ?"అడిగింది భార్యమళ్ళా.


రామ్మూర్తి బాగ్‌ను భార్య కందించాడు. రేడియో నాటకం పూర్తిఅయింది. పిల్లలందరూ గదిలోకొచ్చారు.

"ఆ పెన్ను వనజకు", అన్నాడతను.

"ఆ చీర, జాకట్టుగుడ్డ నీకు!" అన్నాడు భార్యతో.

పిల్లలు కొన్ని వస్తువుల్ని తీసుకుని ఆనందంతో గెంతులు వేస్తున్నారు. రామ్మూర్తి కాళ్లు చాచుకుని కుర్చీలోవెనక్కివాలాడు. దగ్గరగా వచ్చిన వనజవైపు

ఆఫీసుకి ఇలా హడావిడిగా వెళ్ళకపోతే
కాస్తంత్వరగా లేచి అందరిలా ఎందుకు వెళ్ళరూ?



నవ్వుతూ చూశాడు. ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండాయి.

"పెన్ను కొనిస్తే ఏడుస్తున్నా వేమిటమ్మా?" అన్నాడు. రామ్మూర్తి.

"నాన్నా, నీకొకటి చెప్పాలి."

"ఏమిటది?"

"ఇవాళ కాలేజీనుంచి కోడంబాకం పోస్టాఫీసు పక్కనున్న నా స్నేహితురాలింటికి వెళ్ళాను. నా వుంగరం ఎక్కడో పడిపోయింది నాన్నా!" అంది వనజ.

రామ్మూర్తి నోటమ్మట మాట రాలేదు. అతను కూతురువైపు ఆశ్చర్యంగా చూశాడు. పోస్టాఫీసు ప్రాంతంలోనే తనకీ వుంగరం దొరికింది.

"ఇవన్నీ ఎలా కొన్నారు? డబ్బెక్కడిది?" అడిగింది లక్ష్మి. రామ్మూర్తి క్షణకాలం భార్యనీ కూతుర్నీ చూస్తూ వుండిపోయాడు.

"వనజా, వుంగరం పోయిందని బెంగ పెట్టుకోకు, నేను అదేతోవమ్మట వస్తాంటె ఆ వుంగరం నాకు దొరికింది."

వనజ కళ్ళు నక్షత్రాల్లా మెరిశాయి. తల్లివైపు సంతోషంగా చూపింది.


"ఎంత అదృష్టవంతులం!" అంది వనజ.

రామ్మూర్తి సూటిగా కూతురువైపు చూశాడు.

"అమ్మాయ్, నీవుంగరం నా జేబులో లేదు" అది నీదని నేను పోల్చలేదు. దాన్ని అమ్మేసి ఇవన్నీ కొనితెచ్చాను!"

వనజ కాస్సేపు నిశ్శబ్దంగా నిలబడింది.

"మన వుంగరం మరో రూపంలో మనకు దక్కింది," అందామె నవ్వుతూ.



ఆ రోజు తరగతంతా కోలాహలంగా ఉంది. విద్యార్థుల పరిభాషలో నలుగు రైదగురు 'పకోడీ'ను మాత్రం మినహాయిస్తే మిగతావాళ్ళంతా గుంపులుగా చేరి అదే విషయం వింతగా చెప్పుకొంటున్నారు. వాళ్ళ ముఖాల్లో ఎక్కడలేని సరదా, సంతోషం తొంగి చూస్తున్నాయి. మరీ సంతోషం పట్టలేని వాళ్ళు కేరింతలు కొడుతున్నారు. మరి కొందరు 'డెస్క్'లనే ఆర్కెష్ట్రాగా వినియోగించుకొంటూ సినిమా పాటలతో వాళ్ళ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడ బడితే అక్కడ ప్రత్యక్ష ఆ విషయంలో ప్రధాన పాత్ర తీసుకుంటు మవుతూ అందరనూ నవ్విస్తూ కవ్విస్తూ న్నాడు. రాజశేఖరం ఉరఫ్ రాజబాబు:

నిజానికి ఇటువంటి విషయాలలో పూర్తి వివరాలు సేకరించి పత్రికా విలేఖరిలా నిముషాల మీద ప్రచారం చెయ్యగల ప్రజ్ఞ ఆ తరగతిలో అతనొక్కడి సొత్తే. అందుకే విద్యార్థినుల దగ్గర నుండి ప్రధానోపాధ్యాయుని వరకు రాజబాబు అంటే తెలియనివారు లేరు. ఇక ఆ రోజు రాజబాబు డిమాండ్ మరీ ఎక్కువగా ఉంది. అతనెక్కడుంటే అక్కడికి విద్యార్థులు ఈగల్లా మూగి రకరకాల ప్రశ్నలు వేసి వివరాలు వింటున్నారు. రాజబాబు ఆ అమ్మాయి అందచందాలను గురించి లెక్చర్ దంచేస్తున్నాడు. అందరూ శ్రద్ధగా వింటున్నారు. ఇంతలో ఎక్కడ నుంచో కామేశం బాణంలా వచ్చిపడ్డాడు.

"ఒరేయ్! కోసెయ్యకురా అడ్డంగా— అసలు ఆ అమ్మాయి నీకెలా తెలుసురా?" రాజబాబు చేత మళ్ళీ ఓసారి సమగ్ర చరిత్ర చెప్పించాలని కామేశం అభిప్రాయం.

"అబ్బబ్బ! మళ్ళీ నువ్వెక్కడ దాపరించావురా బాబూ!" ఆయాసంతో ఓసారి నిట్టూర్చాడు రాజబాబు. అంతకంటే చేసేది లేక. కామేశానికి ఆ మాత్రం ఇంపార్టెన్స్ ఇవ్వకపోతే రస భరతం పడతాడు: అప్పుడప్పుడు క్లాసులు ఎగ్గొట్టి మాట్నీకి పోవాలంటే తనకు అప్పిచ్చేవాడు కామేశం మాత్రమే:

"డు వన్ థింగ్. అల్లరి చెయ్యకుండా ఎవరి స్థానాల్లో వాళ్ళు కూర్చోండి, మీకన్ని విషయాలు చెపుతాను," రాజబాబు మాట విన్నదే తడవుగా క్లాసంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు—బహుశా ఏ మాష్టారి క్లాసులోనూ ఇంత వరకూ అంత నిశ్శబ్దంగా కూర్చోలేదేమో—ఎప్పుడైనా లీజర్ పీరియడ్స్‌లో సినిమా పాటలు పాడించు కొనేటప్పుడు తప్ప.

రాజబాబు టేబిల్ దగ్గర నిలబడి గొంతు సవరించుకున్నాడు. తన కండూతిని తీర్చుకోడానికి ఇటువంటి అవకాశాలను ఎప్పుడూ వృధాపోనీడు రాజబాబు. చదువులో ఎలాగూ రాణించడం లేదు. గనుక ఆర్థికంగా ఫరవాలేదు గనుక అదృష్టం కలిసి వస్తే భవిష్యత్‌లో ఏ మినిష్టరయినా అయితే 'ఇనీషియేటివ్' ఉండాలని అతగాడి దూరాలోచన కావచ్చు!

"మై డియర్ స్టూడెంట్స్! ఈ రోజు మనమంతా ఇంత ఉత్సాహంగా పండుగలా గడపడానికి కారణం ఓ శుభవార్త అన్న విషయం మీ అందరకూ తెలిసిందే. అంటే సహారా ఎడారిలా పైగా ఉన్న మన క్లాస్‌కి ఈ రోజు ఓ 'బ్యూటిఫుల్ కలర్' వస్తోంది. పాపం మరీ బాధపడిపోతున్నారు. ఈ 'పూర్ క్రీచర్స్' అని మీ అందరి మీద దయదలచి ఈ రాజబాబుగారు అంటే ఉడ్ బి మినిష్టరు గారు వాళ్ళ ఫాదర్‌కి ట్రాన్స్‌ఫర్ చేయించి ఈ ఊరు వేయించి ఆ అభినవ కౌముదిని ఈ క్లాసుకి పంపించారు. ఇప్పుడు వాళ్ళ నాన్నగారు మా నాన్నగారి ఆఫీసులో ఆఫ్టరాల్ ఎల్. డీ. సీ. గా పని చేస్తున్నారు. ఈ శుభవార్త మా డాడీ నాతో చెప్పగానే నేను మీ అందరితో చెప్పేశాను—నేను మంచోణ్ణేనా మరి! ఇంతకీ ఆ అమ్మాయి పేరు.... పేరు...."

గాజుల సవ్వడి అతని దృష్టిని గుమ్మంవైపు పిలిచింది. ఎదురుగా ఓ పదహారేళ్ళ అందమైన అమ్మాయి. రాజబాబుకి ముచ్చె

మట్లు పోసాయి. "యస్. యస్. ఎల్. సి. క్లాసు ఇదేనాండి?" ఆమె గొంతు మృదు మధురంగా పలికింది.

"అవునండి" రాజబాబు గొంతు తడబడింది.

ఆమె సరాసరి లోపలికివచ్చి ఓ ప్రక్కన ఖాళీగా ఉన్న బెంచీపై కూర్చుంది. అందరి దృష్టులు అటువైపే మళ్ళాయి.

"ఆ....చూడండి. మీరు కొత్తగా జాయిన్ అయ్యారని తెలిసి మీ గురించే మాట్లాడుకుంటున్నాం. దయచేసి మీ పేరు....?" ధైర్యాన్ని పుంజుకొని ఎంతో నమ్రతగా అడిగాడు రాజబాబు.

"విశాలాక్షి" ఆమె సమాధానంతో రాజబాబుకి వెయ్యేనుగుల బలం వచ్చి హీరో పోజు పెట్టేశాడు.

"వెరీ గుడ్. మీ రాక మా అందరకూ ఎంతో సంతోష దాయకంగా ఉంది. బై ది బై నా అసలు పేరు రాజశేఖరం. ఇంట్లో ముద్దుగా బాబు అంటారు. క్లాసులో అందరూ నా సెన్స్ ఆఫ్ హ్యూమర్‌ని రాజబాబు అన్నారు...."

అతని ఆత్మ పరిచయం పూర్తిగాకుండానే అంతా లేచి నిల్చున్నారు. "నీ క్లాసు అయిందంటే ఇహనే వస్తాను మరి" వస్తూనే ఆచార్యులవారు రాజబాబుపై విసిరేశారు.

"ఎంతమాట? మీ కోసమే గదండి ఇంతసేపు కుర్రాళ్ళకి క్రమశిక్షణ పాఠం చెప్పింది—చూడండి మరి ఎంత నిశబ్దంగా ఉన్నారో" న్యూటను మూడవ సూత్రాన్ని ఇటువంటి చోట్ల రుజువు చెయ్యడంలో రాజబాబుది అందె వేసిన చెయ్యి. తన స్థానంలో వెళ్ళి కూర్చున్నాడు.

"విశేషమే" అంటూ ఆచార్యులవారు కుర్చీలో కూర్చోబోతూ యాదృచ్ఛికంగా విశాలాక్షి వైపు చూశారు. ఆమె నమస్కరించింది.

"ఏవమ్మా? ఏమైనా పనుందా?" కళ్ళజోడు సర్దుకుంటూ ఆమె వైపు పరీక్షగా చూసారు.

"కాదండి—నేనీ క్లాసులో చేరాను"

"ఏవిటి—క్రొత్తగా వచ్చి చేరావా? ఇది ఎస్. ఎస్. ఎల్. సి. తరగతి అని తెలుసా?"

ఆమె అవునన్నట్టు తలూపింది.

"ఏ ఊరినుండమ్మా వస్తా? మీ నాన్న

గారు ఉద్యోగస్థులా?''

"అవునండి—రాజమండ్రి నుండి ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది."

"మంచిదమ్మా—ఇహ కూర్చో."

ఇంతలో ప్యూన్ వచ్చి అటెండన్స్ రిజిస్టరు ఇచ్చి వెళ్ళిపోయాడు. ఆచార్యుల వారు అటెండెన్స్ తీసుకుంటున్నారు....

"....నెంబర్ ఫిఫ్టీన్'' సమాధానం లేదు. తలెత్తి చూశారు మాష్టారు.

"ఏవిటోయ్ ఎప్పుడూ ఆలశ్యమే ఇతను — ఆదర్శప్రాయుడైన నాయకు డన్నాడు.''

"క్షమించాలి మాష్టారూ—సైకిలు పాడై పడింది. రేపటి నుండి రెగ్యులర్‌గా వస్తాను'' అప్పుడే గుమ్మం దగ్గర కొచ్చి నిల్చున్నాడు నవీన్—బ్లాక్ పాంట్‌పై లైట్ వైట్‌షర్టు నీటుగా ఇన్సర్టు చేసుకొని అందంగా పొడవుగా ఉన్న ఉంగరాల జుట్టు అబ్బాయి.

"సరే తప్పుతుందా?—రా లోపలికి. నాయకుడు లేంది కధ సాగుతుందా?''

"కాబోయే సినిమా నాయకుడండి,'' రాజబాబు జోక్ పేలింది. నవీన్ నవ్వు కుంటూ వచ్చి రాజబాబు పక్కగా కూర్చు న్నాడు.

"పోనీలే. నీలా రాజకీయ వినాయకుడు కావాలనుకోవడం లేదు'' నిజానికి రాజ బాబు చేత అతిగా వాగించడమంటే ఆచార్యుల వారికి ఎంతో ఇష్టం.

అటెండన్సు పూర్తయ్యే లోపల రాజ బాబు నవీన్‌కి ఆ అమ్మాయిని గురించి తనకు తెలిసిన భోగట్టా యావత్తూ చెపు తున్నాడు.

"సైలెన్స్ ప్లీజ్!'' ఓ క్షణం తరగతి నిశ్శబ్దంగా ఉంది. అటెండన్సు వెయ్యడం పూర్తిచేసి ఆయన టెక్ట్స్ బుక్ తీసారు.

"ఇవాళ పొడుగు వెధవో, పొట్టి వెధవో, కంసాలో, కమ్మ—ఇలాంటి వాళ్ళు వ్రాసినవి కాదు మనం చదువుకునేది. విశ్వకవి రవీంద్రుడు వ్రాసిన 'గీతాంజలి' నుండీ ఓ భాగం చదువుకో బోతున్నాం. గీతాంజలి నోబుల్ బహుమానం పొందిన గ్రంధం. ఈ పాఠం చాలాఇంట్రెష్టింగ్‌గా ఉంటుంది. జాగ్రత్తగా వినండి....''

ఇదీ పాఠానికి ఆయన చెప్పే పరిచయ వాక్యాలు. ఏం చేస్తాడు? ఆయన బాధ ఆయనది. ఇంగ్లీషు భాష మీద అభిమానం లేకపోయినా, కనీసం ఇంగ్లీషు రచయితల పేర్లన్నా ఇష్టం లేకపోయినా పిల్లా జెల్లా గలోడు గనుక పైౖవేటుగా, తేరగా వస్తున్న ఇంగ్లీషు M. A డిగ్రీ కాస్తా పుచ్చు కున్నాడు—డిగ్రీలతో తెలివి కొలిచి ఉద్యోగాలిచ్చే దేశంలో పుట్టాడు ఆయన ఖర్మ కాలి ఉద్యోగం వచ్చేదేచదువైనా సరే అనుకున్నాడా రోజు—M. A. డిగ్రీ ఉంది గనుక చెప్పగలడా లేదా అనే ప్రశ్నకు తావు లేదు గాని ఈ రోజు అంతరాత్మని మాత్రం సమాధాన పర్చ లేక ఈ అక్కసు—ఫలితాన్ననుభవించే విద్యార్థులు ఏం చెప్పినా ఎవరూ నమ్మరు!

"అన్నట్టు చూడమ్మా! మీ కింత వరకు పాఠాలయ్యేయా?''

"నాలుగు పాఠాలు కావాలం డింకా''

"అయ్యో! అర్ధ సంవత్సర పరీక్షల్లో ఇక్కడ ఈ పాఠం వరకు ప్రశ్న లుంటాయే! అందుచేత ఓ పని చెయ్యి. స్టోరీలూ, నోట్సు, డిక్టేట్ చేశాను. కాస్త బాగా నోట్సు వ్రాసిన వాడి దగ్గర తీసు

పమిట : సినిమాతారలు కొద్దిగా జారవిడవడానికి వేసుకొనేది.

కొని వ్రాసుకో'' ప్రతీ మాష్టారులాగే పాపం ఆయన కూడా పరీక్షల దృష్ట్యా 'క్లూ' ఇచ్చాడు.

''అలాగే నండి.''

''పాపం ఇంకెవ్వరూ అమ్మాయిలు లేకపోవడం కాస్త చిక్కుగానే ఉంటుంది నీకు'' ఆచార్యుల వారి సానుభూతి.

''అదేమిటి మాష్టారూ? — ఆమె మాత్రం ఈ క్లాసులో స్టూడెంట్ కాదా? విద్యార్థినులు లేకపోయినంత మాత్రాన ఆమెను వెలివేసినట్టు చూస్తామా? ఆమెకు కావలసిన నోట్సులన్నీ నే నిస్తాను. ఒక విద్యార్థి క్రొత్తగా జాయిన్ అయితే మా సహకారం ఉండదా? మా స్నేహితుడు కాడా? అలాగే ఈమె కూడా. దీనికి స్త్రీ పురుష భేదాలేమిటి? ఇరవయ్యో శతాబ్దంలో కూడా మీరిలా మాట్లాడ్డం ఆశ్చర్యంగా ఉంది''

నవీన్ ప్రసంగంతో క్లాసులో గుస గుసలు చెలరేగాయి. చాల మంది అతని వైపు హేళనగా చూశారు. 'కాకా' 'పోట్' 'హీరో' ఇత్యాదిపదాలు వారి గోల నుండి అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

''నీ ఆదర్శాల పట్ల నాకు సందేహం లేదనుకో—కాని చూడు. నీ మిత్రులిప్పుడే ఎలా యాగీ—చేస్తున్నారో.''

''పోనివ్వండి. ఎవ్వరేమనుకున్నా నేను భయపడను. నేను చేస్తున్నది మంచి పనే 'అనే' విశ్వాసం నాలో ఉన్నంత కాలం నే నెవ్వరినీ లెక్కచెయ్యను.''

క్లాసులో మళ్లీ ఒకసారి గొడవ ఎక్కువైంది 'సంస్కర్త' 'ఆదర్శవాది' మొదలైన పదాలు ఎంత మెల్లిగా ప్రయోగించబడినా అతనికి మాత్రం కర్ణకఠోరంగానే వినిపించాయి. 'సైలెన్స్ ప్లీజ్' అని ఆయన టేబుల్ తట్టేసరికి మళ్లీ ఓ క్షణం క్లాసులో నిశ్శబ్దం ఆవరించింది. పాఠం మొదలు పెట్టారు. పూర్తి కాకుండానే గంట మ్రోగింది' ఆచార్యుల వారు వెళ్లి పోయారు. నవీన్ వచ్చి టేబిల్ దగ్గిర నిల్చున్నాడు. ఇంక రెండవ పీరియడ్ మాష్టారు రాలేదు. ఆమె వెళ్లిపోలేదు గరల్స్ 'వెయిటింగ్ రూం'లోకి. విద్యార్థులంతా ఆమెకేసి విచిత్రంగా చూశారు. ఆమె ఘటికురాలని కొందరి అభిప్రాయం—కాదు, వెయిటింగ్ రూం ఉందని తెలియక వెళ్ళలేదని మరికొందరి

వాదం. ఐదు నిముషాలయింది. మాష్టారింకా రాలేదు. కనీసం నవీన్ అయినా వెయిటింగ్ రూమ్ ఉందని ఆమెతో చెప్ప లేడని ఆశించారు కొందరు. అవకాశం తీసుకొని ఆమెతో బాతాఖానీ కొడతాడని అనుకున్నారు మరి కొందరు. కాని ఎవరి అంచనా నిజం కాలేదు. అతను బోర్డు దగ్గరకు వెళ్లి డస్టర్‌తో శుభ్రంగా తుడిచి తరగతి పేరు, తేదీ వ్రాశాడు ఓ మూల. బోర్డు వైపు అప్రయత్నంగా చూసింది విశాలాక్షి. తిలక్ కవిత తనలో తనే మననం చేసుకుంది.

"నా అక్షరాలు వెన్నెలలో ఆడుకొనే అందమైన ఆడపిల్లలు.

నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయాపారావతాలు...."

అతని అక్షరాలు చూస్తుంటే తనకు సాహిత్యాభిరుచి ఉంది గనుక ఆ పంక్తులు గుర్తుకొచ్చాయి గాని ఇక్కడ అన్వయ మేమిటి అని ఆశ్చర్యపోయిందామె. ఏమైనా అతని అక్షరాలుమాత్రం అందంగా ముత్యాల సరాల్లా ఉన్నాయి. ఆమె కళ్ళు బోర్డు మీద అక్షరాలను ఉద్రేకంగా చూస్తు న్నాయి. చాల మంది కళ్ళు మాత్రం ఆమె మీద ఉన్నాయి. కృష్ణమూర్తి మాష్టారి రాకను ఎవరూ గమనించలేదు. ఆయన వచ్చి కూర్చోవడంతో అందరూ ఓడ బాటుతో లేచి నిల్చున్నారు. నవీన్ పోయి తనస్థానంలో కూర్చున్నాడు. కృష్ణ మూర్తికీ తనకూ సరిపడదు.

"ఈ పీరియడ్ మీది కావండీ మాష్టారూ" రాజబాబు హెచ్చరిక.

"నాకు తెలుసు—నువ్వు చెప్పక్కర్లే. సోషలు మాష్టారు రమణారెడ్డిగారు సెలవు పెట్టారు. లాస్ట్ అవర్ ఎలాగూ లేదు గనుక థర్డ్ అవర్ కూడా విడిచి పెట్టేస్తాను."

అందరి ముఖాల మీద సంతోషం ఫేస్ పౌడర్‌లా మెరిసింది.

"థాంక్యు మాస్టారూ" అందరి అభి ప్రాయాలనూ 'రిప్రజెంట్' చేశాడు రాజ బాబు. అందరు కూర్చున్నారు. తను 'సిట్ డౌన్' అనకుండా కూర్చున్నారని కృష్ణమూర్తి బాధ—పాపం ఏం చేస్తాడు. ప్రజాస్వామ్యలక్షణాలు జీర్ణించుకుపోయిన విద్యార్థులు! అక్కడనే ఇటువంటి చిన్న విషయాలకు పట్టించుకుని తరచుగా విద్యా ర్థులతో తగాదా పడటం ఆయనకు పరి పాటే.

'ఎపొలీనియస్ థీరమ్' ఆ రోజు చెప్పిన పాఠం, సాధారణంగా మధ్యలో ప్రశ్నలు వేసే వారిని చూస్తే ఆయనకు విసుగు. విద్యార్థులకు ఆయనంటే వెగటు. మొత్తం మీద పాఠం అయిపోయింది. అర్థం కానివాళ్ళను లేచి నిల్చోమన్నాడు. ఎవ్వరూ లేవలేదు—విశాలాక్షి, నవీన్ తప్పిస్తే. కృష్ణమూర్తి విశాలాక్షి వైపు చూశాడు.

"కొత్తగా చేరావు కదూ? పేరు — విశాలాక్షి అవునా?" ఆమె తలూపింది.

"సరే కొత్తకదూ, కొంచెం గాబరాగా వుంటుంది, అయినా పాత సిద్ధాంతాలు కూడా తెలిస్తేగాని ఇది బోధపడదు. ఖాళీ అయినప్పుడు నేను వేరే చెప్తానులే నీకు."

"థాంక్స్" ఆమె కూర్చుంది.

"నీకు బోధపర్చాలంటే దేవుడు దిగి రావాలి—కూర్చో" అవహేళనగా నవీన్

వైపు చూశాడు.

"మీకు భయపడిగాని నిజంగా ఎంత మందికి అర్థమయిందో చెప్పమనండి చూద్దాం."

నవీన్ సవాలే అంగీకరించి కృష్ణ మూర్తి ఒక్కొక్కరినీ ఆధీరమ్ గురించి అడిగాడు. క్లాసుకి సగంపైగా లేచి నిల్చు న్నారు.

'సరే నీ పన్నాగం తెలిసింది. నన్ను ఇన్సల్ట్ చెయ్యాలని నీఉద్దేశం. మీరందరూ ఈ సిద్ధాంతం గడగడా చెప్పేవరకు ఈ క్లాసుకి తిరిగిరాను," అలనాటి అర్జును డిలా ఓ భీషణ శపథం చేసి ఆయన కోపంగా లేచి వెళ్లిపోయాడు. కొంత మంది అవకాశవాదులు ఆయన వెనుక వెళ్ళారు, రాగా పట్టడానికి ఇదే అదనని.

అందరూ వెళ్లిపోతున్నారు. ఆమె లేచి నవీన్ వైపు చూసింది.

"ప్లీజ్ మీ ఇంగ్లీషు నోట్సు ఉంటే..'

ఆమె వాక్యం పూర్తి గాకుండానే నోట్సు తీసిచ్చాడు, నాటకానుభవాన్ని పురస్కరించుకుని కట్ డైలాగ్స్ బాగా తెలుసుండాలి నవీన్‌కి.

"సందేహించకండి. మీకేం కావలిసినా అడగండి."

"థాంక్స్" ఆమె వెళ్లిపోయింది.

క్లాసంతా ఎర్రగా చూశారు. వరండాలో స్కూలు రోమియోలు ఆమె వైపు వెర్రిగా చూశారు.

"గురూ; చాలా అందమైన అమ్మాయి...."

"అంటే నీ ఉద్దేశ్యం" రాజబాబు మాటను మధ్యలోనే కట్ చేశాడు నవీన్.

"ఆహా! - అదికాదు. మనకి పిస్టల్ లభించడం ఎంతైనాగర్వకారణం" అంటూ నవీన్ చెయ్యినొక్కాడు రాజబాబు-ఇద్దరూ నవ్వుకుంటూ స్కూలునుండి బయటకు వచ్చారు.

. . .

నాలుగురోజులు గడిచాయి. తరగతి వాతావరణంలో ఆ నాలుగురోజుల్లోనూ చాలా మార్పొచ్చింది. క్లాసులో రెండు వర్గాల మధ్యఉన్న వైషమ్యాలు మాత్రం తీవ్రమయ్యాయి. నవీన్‌కి విశాలాక్షికిఉన్న పరిచయాన్ని పురస్కరించుకొని రకరకాల కథలు సృష్టించి ప్రచారం చేస్తున్నారు ప్రతి పక్షంవారు. దానికి కృష్ణమూర్తి మద్దత్తు కూడా పరోక్షంగా ఉన్నట్టు చూచాయగా తెలిసిందని నవీన్‌కి రాజబాబు తీసుకొచ్చిన రాజావార్త. విశాలాక్షి ఇంగ్లీషు నోట్సు ఇచ్చేసి మళ్లీ రెండునోట్సులు తీసుకెళ్ళింది. కేవలం నవీన్ నోట్సులే తీసుకెళ్ళడంలోని అంతర్యం గురించి క్లాసులోఅప్పుడప్పుడూ ప్రతి పక్షంవారు పరోక్షంగా విసరుతున్న శరపరంపర విశాలక్షికి తగులుతున్నా ఆమె పట్టించుకున్నట్టులేదు, బహుశా ఆమె మనస్సుకేదో లోహిత కవచం ఉండి ఉం డాలి!

ఆ రోజు లాస్టు పీరియడ్ తెలుగు. ప్రసంగవశాత్తు పాఠం వదిలిపెట్టి ఆధు నిక సాహిత్యం గురించి మొదలుపెట్టారు తెలుగు మాష్టారు గోపీనాధరావు. అడపా తడపా పత్రికల్లో ఆయన రచనలు అచ్చవు తుంటాయి. ఆ విషయాలపై విశాలాక్షి

● దగ్గిర వస్తువులు సరిగ్గా కనిపించక బాధపడే ఒక మిణుగురు పురుగు ఎవరో పారేసిన సిగరెట్టు పీకని పెళ్ళిచేసుకున్న సంగతి మీకు తెలుసా?


GOLD SPOT

కనబర్చిన ఆసక్తిని చూపి అభ్యుదయ కవిత్వం గురించి, వచన కవిత గురించి, ఆధునికకవితా సంపుటాలపైన ఆమెతో చర్చించారు. ఆమె సాహిత్య జ్ఞానానికి ముచ్చటపడి ఆమె ఆ రంగంలో తప్పక రాణించగలదని అందుకు తనేవిధంగా సహకరించగలిగినా సంసిద్ధుడననీ చెప్పారు. ఈ సంఘటనకు అమితంగా సంతోషించిన వారిలో నవీన్ ముఖ్యుడు. ఆమపై తనకున్న అభిప్రాయాలకు ఈనాడు తెలిసిన విషయాలు దోహదం చేసి తన అభిమానాన్ని రెట్టింపు చేశాయి. ఇంతలో 'లాంగ్‌బెల్' అయిపోయింది. విశాలాక్షితో అప్పుడప్పుడూ తనకు కనపడుతుండమని చెప్పి గోపీనాధరావు వెళ్ళిపోయాడు ఆమె పుస్తకాలు తీసుకొని పైకిలేచింది. ఎవరో పిల్చినట్లయింది. వెనుదిరిగి చూసింది. నవీన్ ఆమెకోసమేనన్నట్టు నిల్చున్నాడు, రాజబాబు, నవీన్ తప్పిస్తే అందరూ వెళ్ళిపోయారు.

"పిల్చారా" ఆమె దగ్గరగా వచ్చింది.

"మీరు మరో విధంగా భావించకపోతే రెండు క్షణాలు మాట్లాడాలి" నవీన్ ఆమె ముఖంవైపు చూశాడు. ఆమె ముఖంలోని నైర్మల్యం అతన్ని ముగ్ధుణ్ని చేసింది.

"దానికేం మాట్లాడండి. మీవంటి ఆదర్శవాదులతో పరిచయం కలగడం నా అదృష్టం" ఆమె కలుపుగోలుతనం అతన్ని విచలితుణ్ని చేసింది.

"మరేంలేదు. ప్రొద్దుట నాకు తిరిగిచ్చిన సైన్సు నోట్సులో మీ కవిత 'ఉషస్సు' మర్చిపోయారు. అప్పుడప్పుడూ విశాలాక్షి పేరుతో ప్రచురింపబడుతున్న రచనలు మీవేనని ఊహించాను. అదృష్టవశాత్తు ఈనాడు తెలుగు పీరియడ్‌లో జరిగిన సంభాషణ నా నిర్ణయం నిజమేనని రుజువు చేసింది. ఇంతకీ ఆ రచయిత్రి విశాలాక్షి మీరేనా? దయచేసి చెప్పండి."

"అంత పెద్ద పదానికి అర్హురాలిని కాకపోవచ్చు. కాని అభిరుచిని చంపుకోలేక అప్పుడప్పుడు ఆ పేరుతో రచనలను చేస్తున్నది మాత్రం నేనే."

"తక్కువగా చేసి చెప్పుకోవటం గొప్పకాదు - క్షమించండి. కాస్త సూటిగా మాట్లాడే స్వభావం నాది మీరన్యధా భావించకపోతే ఓ సలహా. చూడండి మీ రైటింగ్ అసలు బాగుండలేదు. పత్రికలవాళ్ళకి అంత ఓపిగ్గా చదవడం వీలుకాదు గనుక త్రోసివేస్తుంటారు. అందుచేత ఇక్కడున్నంతకాలం నేను ఫెయిర్ చేసి ఇస్తుంటాను. ఈ కవిత రేపు ఇస్తాను."

"థేంక్స్! నేనే మిమ్మల్నా సహాయం చెయ్యమని అడుగుదామనుకున్నాను"

'చూడండి ప్రతీ చిన్న విషయానికి ఆత్మీయుల మధ్య థాంక్సులు, నోమెన్షన్లు నాకు నచ్చవు - అది కేవలం దూరాన్ని పెంచుకోడానికే. ఇకపోతే మిమ్మల్ని చూసిన తర్వాత విశాలాక్షికంటె విశాల అంటేనే బాగుంటుందేమో అనిపించింది. మీకభ్యంతరం లేకపోతే ఇకనుంచి విశాల అనే పేరుతోనే రచనలు పంపిస్తుంటే సంతోషిస్తాను. మిమ్మల్ని చూసిన మొదటి రోజు మీ పేరు తెలియకుండానే విశాల అంటే బాగుంటుందనుకున్నాను, అదృష్టవశాత్తు మీ పేరు దగ్గరగానే వచ్చింది."

"పేరు గురించి నేనంత పట్టించు

కోలేదు - అయినా మీ సలహాని పాటిస్తాను.''

"థాంక్స్' చెప్పనుమరి! అన్నట్టు నా పేరు గురించి చెపితే ఆశ్చర్యపోతారనుకుంటాను, అసలు పేరు నరసింహ వీరవెంకట సాగవర్ధన్ - నా కిష్టంలేక నవీన్ అని మార్చుకున్నాను. మీ భావాలు ప్రవర్తన నా అభిరుచులకు సరిగ్గా సరిపోయాయి. మీతో స్నేహం చెయ్యాలనీ, ఎప్పటికీ ఆత్మీయులుగా ఉండాలని నా కోరిక.''

"వింతగా మాట్లాడుతారు మీరు - మనమిప్పుడు స్నేహితులంకాదా?

"థాంక్స్' వస్తామండి మరి'' రాజబాబు కంగారుగా భరతవాక్యం పలికాడు. ఇద్దరూ కరచాలనం చేశారు వెళ్ళిపోతూ. రాజబాబు కంగారు పడ్డానికి హెడ్మాస్టరు నరసింహారావుగారు వరండాలోంచిపోతూ తమవైపు తీక్షణంగా చూడ్డమే కారణమని నవీన్ గ్రహించలేదు. బయటికి వస్తుంటే ప్రతిపక్షవర్గం నాయకుడు బసవరాజు అదృశ్యంలో వేయబడుతున్న ఈలలు మాత్రం వినిపించాయి.

మరుసటిరోజు స్కూలు గోడలనిండా కొట్టవచ్చేలా కనపడినవి 'బ్లాక్ అండ్ వైట్ నిషా కుషీ' అనీ 'నిషా హీరో' అని ఇంకా రకరకాల వ్రాతలు ఎప్పుడూ బ్లాక్‌పాంట్, వైట్ షర్టు వేసుకొని నీట్‌గా ఉండడం చూచి సహించలేక తనతో పోటీచేసి ఓడిపోయిన బసవరాజు తనకి 'బ్లాక్ అండ్ వైట్' అనే నిక్‌నేమ్ పెట్టి ప్రచారం చేసినట్లు నవీన్‌కి తెలుసు, 'నిషా' అనే పేరు విశాలకిచ్చిన టైటిల్ అని అతను సులువుగానే గ్రహించగలిగాడు. మాష్టర్లతో సహా అందరికీ తెలిసిపోయింది ఈ వార్త. తర్వాత ఎప్పుడో హెడ్మాష్టరు అవి చెరిపించి వెల్ల వేయించారు, స్కూలు వార్షికోత్సవం వస్తుందనగా.

ఈ లోపుగా చెప్పుకోదగ్గ విశేషాలు మాత్రం జరిగాయి, విశాలాక్షి రచనలు ఒకటి రెండు విశాల పేరుతో అచ్చయినాయి ఆమె రచయిత్రి అని అందరికీ తెలిసిపోయింది. ఒక కథలో ఆమె పెట్టిన కథానాయకుడి పేరు నవీన్ గురించి తమ ఊహ నిజమేనని దృఢపర్చుకున్నారు విద్యార్థి సోదరులు. కొంతమంది ఉపాధ్యాయులు కూడా ఈ విషయంలో విద్యార్థులతో ఏకీభవిస్తున్నట్లు ఇన్ఫర్మేషన్ బ్యూరో రాజబాబు తీసుకొచ్చిన వార్త. ఇక అర్థసంవత్సరం పరీక్షల్లో లెక్కలు పరీక్షలో మంచిమార్కులు రాలేదని విశాలాక్షికి ప్రైవేటు చెపుతానన్నాడు కృష్ణమూర్తి: ఆమెకంతగా ఇష్టంలేకపోయినా ఆమె తండ్రి సుబ్బారావుని కలుసుకొని ఆమె అంటే తనకభిమానమని. చెల్లాయికంటే ఎక్కువగా చూసుకుంటానని చెప్పాడు. నవీన్ విశాలల సంబంధాన్ని చూచాయగా మాటల సందర్భంలో వ్యక్తంచేసి కాస్త విశాలను మందలించమని చెప్పాడు. ప్రస్తుతం కృష్ణమూర్తి దగ్గరకు విశాల ప్రతిరోజు

● ఫ్యాక్టరిని తనిఖీ చేయడానికి వచ్చిన ఇన్స్పెక్టరు మేనేజరుతో: "మీ ఫ్యాక్టరీలో ఎంతమంది పనిచేస్తున్నారండీ?"
మేనేజరు: "సగం మందండీ"

సాయంకాలం ట్యూషన్‌కి వెళ్తోంది.

స్కూలు వార్షికోత్సవాలలో తన నాటికలో విశాలచేత వేషం వేయించడానికి నవీన్ నిశ్చయించుకున్నాడు. ఆమె అంగీకరించింది. తెలుగు మాష్టారు గోపీనాధరావు ప్రోత్సహించాడు. కాని హెడ్మాష్టరు నరసింహారావుగార్కి ఈ విషయం తెలిసేసరికి ముక్కున వ్రేలేసుకొని స్కూలులో ఇంతవరకు ఇటువంటి ఘోరాలు జరగలేదని స్కూలు చరిత్రకే మచ్చ తెస్తున్నావని నవీన్‌కి మొఖం వాచేలా చివాట్లు పెట్టి మరీ పంపించాడు. ఆయనకు నవీన్‌పై మరీ అంత దురభిప్రాయం కలగడానికి కారణం అవకాశమొచ్చినప్పుడల్లా కృష్ణమూర్తి నవీన్‌పై చేసే దర్భోధ అన్నవార్త రాజబాబు ముందే సేకరించాడు. ఆ సంవత్సరం నాటికల పోటీలలో నవీన్ పాల్గొనలేదు. బసవరాజు నాటిక ఒకటే ప్రదర్శింపబడింది. ఏదో సామెతలా అతడే ఉత్తమ నటుడు. ఇంటర్వెల్ ప్రాంతానికి కష్టాలన్నీ అమాంతంగా చుట్టుముట్టేసి ప్రేక్షకుల సానుభూతికిమాత్రం నోచుకునే డీలా పడిన సినిమా హీరోలా ఉన్న నవీన్ స్కూలు గొడవల్లో జోక్యం కలిగించుకోవడం మానేశాడు.

• • •

"ఓ విచిత్రమైన అబ్బాయి అభ్యుదయం, ఆదర్శం అంటూ కాస్త ప్రవాహానికి ఎదురుగా పోయే రకం. సరే కథ మొదలయింది మరో అమ్మాయి రాకతో. ఆమెగారు రచయిత్రట. వీళ్లిద్దరూ కలిసి చనువుగా తిరుగుతుండడం నాకూ తెలుసు. వాళ్లిద్దరూ కలిసి ఏదో నాటకం కూడా వేస్తామన్నారు. దానికి నేను సుతరామూ ఇష్టపడలేదు. సరే ఆ తర్వాత వాళ్ళ గురించి నాకు చాలా తెలిశాయి. వాళ్లిద్దరూ ప్రేమించుకున్నారని మేష్టర్లతో సహా చెప్పుకుంటుంటే విన్నాను. నాకు కూడా ఆ అనుమానముంది. ఏమైనా కాలం మారిపోయింది. ఏ విద్యాసంస్థల్లో చూసినా ఈ ప్రేమకథలే - ప్రేమించానసే పదం తేలికైపోయిందీకాలం యువతీయువకులకు. తీరాచూస్తే వట్టి పిరికివాళ్లు. మొత్తంమీద ఈ విషయం అమ్మాయి నాన్నవరకు వెళ్ళింది. అతనేమో మా అమ్మాయిని అల్లరిపాలు చేశావు పోనీ పెళ్ళి చేసుకోమని అడిగాట్ట ఆ అబ్బాయిని. అతనేమో ఆమెను తనసలాంటి దృష్టితో చూడలేదని వాళ్ళనుబంధమేదో పవిత్రమైందని తప్పించుకున్నాట్ట వాళ్ళిద్దరి ప్రేమాయణాన్ని గురించి వర్ణిస్తూ వచ్చిన నాలుగయిదు ఆకాశరామన్న ఉత్తరాలు తీసుకొచ్చి ఆ అమ్మాయి తండ్రి ఇప్పుడా కుర్రాణ్ని స్కూలునుండి బయటికి పంపించకపోతే ఆ అమ్మాయిని మానిపించి తనకు చేతనయినదేదో చేస్తానంటాడు. ఆ అమ్మాయి నడిగితే అతను నిరపరాధి అని అన్నయ్యకంటె ఎక్కువగా భావిస్తున్నానని చెప్తుంది. పైగా ఆ అబ్బాయి తాను ఆ అమ్మాయిని చెఱచబోయినట్టు పుకారు పుట్టించాడని కృష్ణమూర్తి మాష్టారి ఫిర్యాదు. ఆ అబ్బాయికి రేపటిలోగా టి.సి. ఇవ్వకపోతే మేష్టర్లచేత సమ్మె చేయించేస్తాడట. ఈ పరిస్థితుల్లో నాకేం చెయ్యాలో పాలుపోవడంలేదు కాంతా" సాయంకాలం సతీమణి దగ్గర తన సమస్య చెప్పుకుంటున్నారు హెడ్మాష్టరు నరసింహారావుగారు.

"నాకు ఆ అబ్బాయి తెలుసు. నవీన్ కదండీ పేరు - చాలా మంచివాడండీ పాపం కృష్ణమూర్తి మాష్టారే మంచివారు కాదట నిజం తెలియకుండా ఆ అబ్బాయి కన్యాయం చెయ్యకండి.''

"ఏమైనా ఆడదానివనిపించావు. పైగా నిన్న గొడవ జరిగిన తర్వాత మళ్ళీ ఆ అబ్బాయి స్కూలుకు రాలేదు.''

"అయ్యో పాపం - ఏ అఘాయిత్యమైనా చెయ్యలేదుకదా?''

"అంత పిరికివాడనుకోనుగాని ఈ పరిస్థితుల్లో అతనికి టి. సి. ఇచ్చి పంపెయ్యడంకంటె మరోమార్గం కనిపించడం లేదు'' నెరిసిన మీసాల మీదనుండి అనుభవం తొంగి చూసింది.

ఆయన నిర్ణయానికి ఆమె విస్తుపోయింది. అంతకంటె బాధపడింది. ఇంతలో 'పోస్ట్' అనే కేకతోబాటు ఓ కవరు వచ్చి లోపల పడింది. ఆయన కవరు తీసి ఫ్రమ్ ఎడ్రసు చూశాడు, నవీన్ దగ్గరనుండి. ఆత్రంగా చదవసాగారు.

పూజ్యులు ప్రధానోపాధ్యాయులవార్కి—

నమస్కృతులు - కొన్ని విషయాలు నిన్న మీ ఎదట ధైర్యంగా చెప్పలేకపోయాను. అది నా బలహీనత - లేదా మీ యెడల ఉన్న భయంవలన కావచ్చు ఏమైనా ఇప్పుడు మరో ముఖ్యాంశం నేను చెప్పదలచుకున్నవాటికి జోడించి ఈ సుదీర్ఘమైన లేఖ వ్రాస్తున్నాను. దయచేసి పూర్తిగా చదవండి. చదివిన తర్వాత కూడా నన్ను నమ్మకపోతే క్షమించండి చాలు—

అసలు విషయం వ్రాసేముందు నా గురించి కొంత పరిచయం అవసరమనుకుంటాను. చిన్నప్పుడే సర్వస్వం కోల్పోయిన అభాగ్యుణ్ణి. లేదా లోకం దృష్టిలో పుట్టుకతోటే తల్లిదండ్రులను సాగనంపాను. మా చిన్నాన్నగారి సంరక్షణలో చదువుకుంటున్నాను. చిన్నప్పటి నుండి సాహిత్యమంటే చెవి కోసుకునే వాణ్ణి. ఆ ప్రభావమే నాలో కొన్ని ఆశయాలను రేకెత్తించిందేమో! బూజుపట్టిన బూర్జువా భావాలను తుడిచిపెట్టి సమాజంలో విశాల దృక్పథాలను కలిగించాలనే పేరాశ నాకుండేది అందుకనుగుణంగానే ప్రవ

ర్తించేవాడిని స్కూలు జీవితంలో కూడా. ఆ ప్రత్యేకత కొందరికి నా పట్ల దురభిప్రాయాలను కలిగించినట్టు నాకు తెలుసు. అయినా నేను లెక్కచెయ్యలేదు. అదృష్టవశాత్తు విశాల - క్షమించాలి, అలవాటయిపోయింది. విశాలాక్షి ఇక్కడికి రావడం, ఆమె కూడా నా కోవకు చెందిన భావాలుగల వ్యక్తి కావడం జరిగాయి. అందుకే ఆమె అంటే నాకంత అభిమానం. ఆమెను కేవలం నా స్నేహితురాలుగానే చూసాను. కావాలంటే కృష్ణమూర్తిగారిలా నేను కూడా చెల్లాయి మొదలైనపదాలతో పిలువగలను. కేవలం బంధుత్వం రాలూకు తీయని పదాలతోనే ఆత్మీయత వస్తుందనుకోవడం పొరపాటు. నిజానికి బంధుత్వం కంటె ప్రియమైనది, మహత్తరమైనది స్నేహమని నా అభిప్రాయం. అరుదుగా లభించే మంచి స్నేహితులకంటె జీవితంలోకావలసిందేదీ లేదనుకుంటాను నేను. మాస్నేహన్ని అపార్థం చేసుకొన్న విద్యార్థులు అల్లరి పెట్టినా నేను లెక్కచెయ్యలేను. ఆమె మానసిక ధైర్యం చూసి మరింత సంతోషించాను. ఆమె రచనలు, భావాలు మా సన్నిహితత్వానికి దారితీసాయి. ఒకరోజు ఆమెతో అర్జెంట్‌గా మాట్లాడవలసిన పనుండి ఇంటికి వెళ్ళాను. ఆమె ట్యూషన్‌కి వెళ్ళిందని చెప్పారు. కృష్ణమూర్తి మాష్టారు ఆమెకు ట్యూషన్ చెపుతున్నారని తెలిసి అక్కడకు వెళ్ళాను. నేను వెళ్లేటప్పటికి తలుపులు గడియపెట్టి ఉన్నాయి. లోపలనుండి ఏవో కేకలు వినిపిస్తున్నాయి. అనుమానించి తలుపు గట్టిగా తట్టాను. ఆయన కంగారుగా తలుపు తీసారు.ఎదురుగా భయాందోళనలతో నిల్చున్నవిశాల నన్నుచూసి బావురుమంది. సమయానికి నేను వెళ్ళకపోతే అతని పశుకామాగ్నికి అన్నెం పున్నెం ఎరుగని ఆ అమాయకురాలి జీవితం బలై ఉండేది. భార్య పుట్టింటికి వెళ్ళినప్పుడు ఎవ్వరూలేని అవకాశం చూసుకొని ఆడపిల్లను ట్యూషన్‌కి పిల్చి ఆయన తలపెట్టిన ఘనకార్యం అది. చెల్లాయని పిలిచే ముప్పయ్యేళ్ళు నిండిన విద్యావంతునిలో ఇంత నీచమైన అభిప్రాయం దాగుంటుందని, శ్రీరంగనీతులు చెప్పేవారి చరిత్రలిలా ఉంటాయని ఆమె ఊహించలేదు ఆ క్షణం ఆయన్ని చూస్తే నాకసహ్యమనిపించింది. ఏదో సమర్థించుకోబోయాడు. అతని సంజాయిషీ వినకుండా తీవ్రంగా మందలించి ఆమెను తీసుకువెళ్ళి ఇంటిదగ్గర దిగబెట్టాను. ఆ విషయం మాత్రం సుబ్బారావుగారితో కూడా చెప్పొద్దన్నాను ఆరోజునుంచి ఆమె ట్యూషన్‌కి వెళ్ళడం మానేసింది. కృష్ణమూర్తిగారు సుబ్బారావుగారికి కబురు పంపించి ఆమెను నేను మోసం చేస్తున్నానని, నాతో కలిసి తిరుగుతూ ఆమె ట్యూషన్‌కి రావడం లేదని చెప్పారట. సుబ్బారావుగారు ఆమెపై కోప్పడితే తనకు ట్యూషన్ అక్కరలేదని చెప్పారట. దానితో ఆయనకు నాపై అనుమానం ధృవపడింది. కృష్ణమూర్తిగారు నీడను చూసి భ్రమపడ్డారు. నేను అసలు విషయం రచ్చకెక్కిస్తానని భయపడ్డారు. బహుశా సుబ్బారావుగార్కి వచ్చిన ఉత్తరాలు ఆయన ప్రోత్సాహమే అయిఉండాలి. సుబ్బారావుగారు, కృష్ణమూర్తిగారు పెట్టిన గడువు రేపేననుకుంటాను, రేపటితో ఈ సమస్య పరిష్కారం కావాలి. మీరేం చెయ్యగలరో నాకు

తెలుసు. అంతకంటే ముందు సమస్య లేకుండా జేసి వెళ్ళిపోతున్నాను. నా అనే వాళ్లలేకపోయినా కనీసం నన్నర్థం చేసుకో లేనివాళ్ళమధ్య నేను జీవించి ప్రయోజన మేమిటి? అందుకే కొన్నాళ్ళపాటు ఈ లోకాన్ని చూసి వద్దామని వెళ్ళిపోతున్నాను. అంతకంటే స్నేహితురాలిగా విశాల క్షేమం కోరి ఆమెకు నేను చెయ్యగలిగిన సహాయమేదైనా ఉంటే ఇదే ననుకొని వెళ్ళిపోతున్నాను. స్నేహంకోసం త్యాగం (అనుకుంటే) చెయ్యడంకంటె అదృష్టం మరెక్కడుంది? అందుకు గర్విస్తున్నాను. కాని విశాలవంటి మంచినేస్తాన్ని విడిచి పెట్టి వెళ్లిపోతున్నందుకు బాధమాత్రం లేకపోలేదు. ఒక్కకోరిక. విశాలనర్థం చేసుకొని ఆమె అభివృద్ధికి సహకరించండి. ఆమె వెలుగులోకివస్తుంది-అప్పుడుపొందే తృప్తికంటె మీ జీవితానికి కావాలసిందే ముంటుంది?

వెళ్ళపోయేముందు మీ పెద్దతనాన్ని ధిక్కరిస్తున్నాననుకోకపోతేరెండుమాటలు ....నాటిక ప్రదర్శనకు మీరెందుకు విముఖత చూపారో, ఇప్పుడుకూడా మిగతావారి తోబాటు నన్నెందుకు అర్థం చేసుకోలేక పోయారో ఆలోచిస్తే మీలో ఇంకా ఛాందసత్వం పోలేదనిపిస్తుంది. సుబ్బారావుగారు మాత్రం?-నాకూ విశాలకూ మధ్య ఆయన ఊహించిన సంబంధం మమ్మల్నిద్దరినీ దిగ్భ్రాంతులను చేసింది. మా ఇద్దరిమధ్య రక్తసంబంధంకంటె పవిత్రమైన అనుబంధం మొదటి పరిచయంలోనే ఏర్పడింది. ఇంతకంటె మా ఆత్మీయతను మాటల్లో ఎలా వ్యక్తం చెయ్యాలో తెలీడంలేదు— నేనేం రచయితను కాను. అయినా వయసులోఉన్న యువతీ యువకుల మధ్యఉన్న సంబంధాన్ని 'వాంఛ' 'ప్రేమ' మొదలైన పదాలతో తప్పిస్తే మరోకోణంచూడలేని సంకుచితత్వం సంఘంలో ఆచారమైపోయింది. ఆ అమ్మాయిని అదేవయస్సులో వున్న అబ్బాయిలా చూసి స్నేహం చెయ్యగల మానసిక బలం మన విద్యార్థుల్లో లేకపోవడం శోచనీయం. పెద్దలుకూడా యువతీ యువకుల సంబంధాల్ని అర్థం చేసుకుంటున్న తీరు యువక ఆలోచనల్ని పెడదారులు పట్టిస్తోంది. ఈ కలుషిత వాతావరణానికి పరోక్షంగా పెద్దలే కారణమని నా అభిప్రాయం. విద్యావంతులైన మీరు కూడా....? నిర్మలమైన స్నేహానికి స్త్రీ పురుష జాతిమత వివక్షత లేమిటో?— సృష్టిలో స్నేహం కంటె మధురమైనదీ విశాలమైనదీ మరేముంది? సృష్టి, సముద్రం, వెన్నెల, ఆకాశం మొదలైన వాటి లోతు కనుక్కోవాలనుకోవడం గీతలు గియ్యడం అవివేకం.

ఆవేశంలో ఏవేవో వ్రాశాను-క్షమించాలి. ఇప్పుడైనా నన్ను నమ్మండి. ఎప్పుడైనా తిరిగి కలుసు కుంటాను. (గలనని అనుకుంటాను.)

సెలవ్

భవదీయ,

నవీన్.

ఉత్తరం మడిచి జేబులో పెట్టుకొని బరువెక్కిన హృదయంతో ఆయన బయటకు నడిచాడు. శాంత ఆశ్చర్యంగా చూసింది. వెళ్తున్న ఆయన గుమ్మందగ్గర ఆగి యాధృచ్ఛికంగా పైకి చూశాడు— వెక్కిరిస్తున్నట్లు అనంతమైన ఆకాశం నిండా వెల్లివిరిసిన చల్లని వెన్నెల!

మోళ్ళు చిగురుస్తాయి

శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం

అర్ధరాత్రి అంధకారం. చక్కటి వెన్నెలను పారద్రోలే చిక్కని చీకట్లు. శబ్దమో, నిశ్శబ్దమో తెలియని భ్రాంతి. మూగవోయిన మనసు. మాగన్ను పడ్డ కన్నులు. చాపమీద చీకటి గదిలో ఆలిసిపడివున్నది సీత

హరికేన్ లాంతరు వెలుగు మొహం మీద పడింది. సీత కన్నులు తెరిచి చూసింది. దగ్గరగా లాంతరు పట్టుకుని తల్లి దూరంగా చాకలిరామి. అది అన్నీ పట్టుకుని సిద్ధంగా వున్నది.

"సీతా చాకలిరామి వచ్చింది. లేచిరా, తెల్లవారకముందె తిరిగి రావాలి మనం."

సీత అర్థం కానట్లు తల్లివైపూ, చాకలి రామివైపూ మార్చి మార్చి చూసింది. ఒక్క క్షణమే, ఆ మరుక్షణంలో ఆమెకంతా అర్థమయింది. అడుగు ముందుకు పడలేదు. ఈ పదిరోజులనుండి రాని దుఃఖం ఇవ్వాళే ముంచుకొచ్చింది. బలి పశువులాగా గింజుకు పోయింది సీత.

"అమ్మా, అర్ధరాత్రి ఏటి కెందుకమ్మా ఇక్కడే....ఇక్కడే స్నానంచేస్తే సరి పోలా?"

దుఃఖంతో సీత గొంతు పూడుకుపోయింది. తల్లికూతురు వైపు దిగాలుపడి చూసింది. తల్లీ కూతుళ్ళకెదురుగా చాకలి రామి. అది చీర చంకన ఇరికించుకుని ముందుకొచ్చింది.

"శానా దూరంలేదమ్మా ఏరు. నూసేపు పట్టదు, కాకపోతే నలుగురు నాలుగు మాట లంటారు; నేనుండగా మీకు భయమెందు కమ్మా?"

సీత నిట్టూర్చింది. తల్లి వైపు చూసింది

"ఇప్పటికే మనం లోతు నీటిలో దిగ బడి వున్నాం. తప్పులు దొరికితే సంఘం విడువదు. ఇది కాస్తా పూర్తి చేస్తే మన బ్రతుకు తెరిపినపడుతుంది."

ఈ మాటలు నిజంగా తల్లి చెప్పలేదు. తల్లి కళ్ళల్లో అదే భావం చూసింది సీత. సీత గుండెల్లోనూ అదే పలికింది. తెరిపిన పడటం. ఎంత సత్యం? తెల్లవారితే తన బ్రతుకుకొక మార్గం ఏర్పడుతుంది. అది తాను నిశ్చయంచేసుకునే మార్గం. అందులో ఎవ్వరి జోక్యమూ వుండబోదు. తన పిల్లల కోసం ఏర్పరచుకునే క్రొత్త బాట.

సీత నిశ్శబ్దంగా వాళ్ళిద్దరి వెంటా బయలుదేరింది.

చాకలి రామి దారి పొడుగునా ఏదో చెపుతూనే వుంది.

"అమ్మా, ఎనకటా చారాలుండా యమ్మా? మా యమ్మ సెప్పేదీ వూర్లో ఒక్క దొరపోతే ముత్తయిదువులంతా నీళ రేత్తిరికాడ లేచేవోరంటమ్మా. ఒక్క మంగళసూత్రం తెగితే నూటొక్క మంగళ

మాత్రాలు గజ గజా వొణికేవంట. అందు కని అప్పుడందరూ మొహాలు కడుక్కొని బొట్టు పెట్టుకునేవారంటమ్మా!"

ఈ ప్రసంగం సీత తల్లి కిష్టంగా లేదు. ఆమె నిశ్శబ్దంగా వూరుకున్నది. చాకలి కనుక్కున్నదేమో ప్రసంగం మార్చేసింది.

చాలా సంవత్సరాలుగా ఈ వూరి అల వాట్లూ, ఆచారాలూ సీతకు అర్థమవుతూ వచ్చినవే. మొదట చీదరించుకున్నది. చిరాకుపడింది. కాని ఒంటరిగా వీటిని ఎదిరించలేకపోయింది. క్రమంగా తల వొగ్గక తప్పలేదు.

• • •

ఏటి నీళ్ళు పాదాలను తాకుతుంటే ఎంతో హాయనిపించింది. ఆ నీళ్ళు చల్లగా, తల్లి తన బట్టలను ఓదారుస్తున్నంత చల్లగా తగిలాయి. చిరుగాలికి ఏటి వొడ్డున చెట్లు జాలిగా తల లూపాయి.

సీత జడపాయలు విప్పి నీటిలో మునిగింది. చాకలి తన పని చేసుకోసాగింది. గాజులు చిట్లించింది. మెళ్ళో తాడు తెంపేసింది, ఏటి నీటిలో కుంకుమ కరిగిపోయింది. చాకలి తెల్లచీర అందించగా సీత కట్టుకుని తల వెంట్రుకలు ముడిపెట్టుకుంది

సీత తల్లి ఏట వైపు మొహం తిప్పి కూర్చుంది, ఏడుస్తున్నదో, కళ్ళు మూసుకు కూర్చుందో తెలియదు, ముగ్గురూ నోరు విప్పలేదు.

ఘడియలో తెల్లవారుతుందా? మంద పవనాలు వీచే వేళ. గూటిలో పక్షులు వేకువ జాము కోసం ఎదురు చూసేవేళ.

అది నిశ్శబ్దగానం. మనసెక్కడో విహరిస్తున్నది. ప్రస్తుతంలో నిలువనంటున్నది బాధో, భయమో ఏదీ తెలియదు.

ఒకప్పుడు.......

వెన్నెల రాత్రిళ్లు సీత కోసం ఎదురు చూసేవి. సీత లేకపోతే వెన్నెల చిన్న పోయేది. అట్లతద్దినాడు గోరింటాకు పెట్టుకుని తెల్లవారు ఝామున పులిహోరలో పెరుగు వేసుకు తిని వెన్నెలలో పరిగెత్తేది సీత,

ఆడపిల్లలందరూ ఒక్కచోట చేరితే...

"సీత చూడవే చంద్రరేఖ పెట్టుకున్నది"

"లక్ష్మీ, బంగారు వేసుకున్నావా? చక్కగా వుందే."

"రమణి చూడండి ఎంత బాగా పండిందో మంచి మొగుడొస్తాడు"

"గాజు లెప్పుడు వేసుకున్నావే"

"నిన్న గాజులసెట్టి అట్లతద్దెకని గాజులు తెచ్చాడు మీ ఇంటికి రాలేదా"

"అబ్బ, ఈ నీలి గాజులు నా కెంత ఇష్టమో"

"ఎవరు ముందు పరిగెడితే వాళ్ళకే వుయ్యాల."

గాజులు గలగలలాడించుకుంటూ అమ్మాయిలు పరిగెట్టారు. వారిలో కనుక్కున పల్లేరు కాయలు గుచ్చుకున్నాయి కవటా కులవంటి పాదాలు వుచ్చుకుని కూలబడి పోయారు అమ్మాయిలు, తుమ్మచెట్ల వెనక అబ్బాయిలు కిసుక్కున నవ్వారు.

వెన్నెలలో తళతళలాడి పోతున్న అమ్మాయిల మొహాలు కోపంతో ఎర్రబడి పోయాయి.

"ఎంత పొగరూ, మాష్టారుతో చెప్పి మీ పని పట్టించకపోతే చూసుకోండి,"

"అమ్మాయిలు మన పని పట్టిస్తారటో హో"



అబ్బాయిలు హోలోమని పరిగెట్టారు.

''ఛీ ఛీ, మడ్డిదున్నలు, ఎవరే వీళ్ళకు లీడరు?''

సీత రోషంగా అడిగింది.

''ఇంకెవరు' చంద్రయ్య కొడుకు - సూర్యం.''

సీత స్నేహితురాలు రమ చెప్పింది.

'వూహూ, సరే.''

ఇంకేమీ మాట్లాడకుండా వుయ్యాల దగ్గరకు పరిగెత్తింది సీత.

నిజంగా ఆమె తెల్లవారి మాష్టారుతో చెప్పి సూర్యాన్ని కొట్టించిన సీత దిగాలు పడిపోయింది. మాష్టారు అంతలా కొడతారని అనుకోలేదు సీత. కొట్టవద్దని చెప్పటానికి వీల్లేక, కొడుతుంటే చూడలేక విలవిల్లాడిపోయింది.

సీత ప్రతిమాలితే నిర్లక్ష్యంగా నవ్వాడు సూర్యం.

"మాకు చేతనయింది మేం చేశాం. మీకు చేతనయింది మీరు చేశారు. మళ్ళీ బాధ పడటం ఎందుకు సీతమ్మవారూ!"

సీత మనస్సు వెనక్కుపోయి సూర్యం కోసం వెతుక్కున్నది. సూర్యం తన పరిస్థితుల నేమీ మార్చలేదు. మళ్ళీ వెనకటి రోజులు తెప్పించలేదు. అయినా సూర్యం కోసం మనస్సు ఘోషిస్తున్నది.

కాగితపు పడవలు చేసి వాననీళ్ళలో విసిరి ఆడుకున్న రోజులు, వానపాములు కాగితంలో చుట్టి మిత్రుల మీద విసిరి మాష్టారిచేత దెబ్బలుతిన్న రోజులు అన్నీ గుర్తొచ్చాయి, వాన పడుతుంటే బడిచుట్టూ తిప్పి సీత కింద జారిపడితే లేవదీసి ఓదార్చాడు సూర్యం.



ఆది కలలాంటి జీవితం. ఇట్టే కరిగిపోయింది. అసలు జీవితం ఇక్కడ ఈ పూళ్లో ప్రారంభమయింది.

సీత అందం విలువ లేనిదై - భర్త అసమానాలకు ఆస్కారమయింది. ఆమె చదివిన చదువు - పని చేతకాదని సాధించే అత్తగారి వుపన్యాసాలకు వుపయోగించింది.

మరుభూమిలో విత్తనమయింది బ్రతుకు.

ఎందుకో తెలియని జీవితం, సుఖమో దుఃఖమో అర్థంకాని జీవితం. దాని కంతు లేదు. వదిలించి పారిపోతానంటే పెవిరించి బెట్టింది. మునులకు కూడా అలవికానంత నిర్లిప్త జీవితాన్ని అత్తింటి కోడళ్ళు మాత్రమే గడపగలరేమో.

"అమ్మా, త్వరగా నడవండి. తెల్లారొస్తున్నది."

చాకలి హెచ్చరిస్తున్నది. సీత వులిక్కిపడి చుట్టూ చూసింది.

చీకట్లో నిశ్శబ్దంగా ఎదురు చూస్తున్నది ఇల్లు. పిల్లలిద్దరూ నిద్ర లేవలేదు.

తెల్లవారితే క్రొత్త జీవితం. సీత తనకు తానై ఏర్పరచుకోవలసిన జీవితం. పిల్లల భవిష్యత్తుకోసం మంచి పునాది వేయాలి.

కుట్టుమిషనా? పిల్లలకు ప్రయివేట్లూ పాడిగేదెలూనా? ఎన్నో ప్లాన్లు.

అయితే ఇన్నాళ్ళనుండీ సీత భర్త మరణంకోసం ఎదురు చూసిందా? ఛీ, ఛీ ఎంత అసహ్యంగా ఆలోచిస్తున్నానని తనని తాను తిట్టుకున్నది సీత.

"కాదు, కాదు,"

గిలగిల లాడింది సీత మనసు.

అయితే సీత ఈ పదిరోజులనుండీ అందరి ఆడవాళ్ళలా తల గోడకు కొట్టుకుని ఏడవలేదు ముందుజీవితమేమిటని ప్రశ్నలు వేసి జవాబులు చెప్పుకున్నది.

ఒకప్పుడు భర్తని మనసులో నిరసించింది. నిష్క్రియాపరుడనీ, పేకాటరాయుడనీ తిట్టుకున్నది. తామిద్దరూ ప్రేమగా మాట్లాడుకున్న క్షణాలున్నాయా? లేవు. అతను రచ్చబండదగ్గర కాలం గడిపాడు. ఆమె వంటింటి పొగలో కూరుకు పోయింది.

కష్టపడి డబ్బు సంపాదించవలసిన కొడుకు కాలం విలువ తెలియకుండా దుర్వినియోగం చేస్తుంటే అతని తల్లి కోడలిమీద విసుక్కుంది. డబ్బులు చాలనపుడు భర్త సీతమీద చేయి చేసుకునే వాడు.

అవన్నీ గడచిన గాధలు. వాటిలో బాధలే మిక్కుటం.

ఇప్పుడేమీ లేదు.

ఏడుపూ, బాధా సుఖమూ ఏదీ తెలియని నిర్లిప్తత.

వెలుగు కిరణాలు దూసుకొస్తుంటే ఆవైపు ఆశగా మాస్తూ నిలబడింది సీత. ●

● మృగరాజసం

అప్పుడే నిద్రలేచిన సింహం అలా షికారుగా తిరిగొద్దామని బయలు దేరింది. రోవలో ఒక పెద్దపులి ఎదురైంది. సింహం దాన్ని నిలేసి నేనెవరినో తెలుసా? అని అడిగింది.

"ఎవరేమిటిసార్ తమరు మృగరాజులు పంచాననులు, హర్యక్షులు" అని భట్రాజులా పొగిడింది పెద్ద పులి.

"సరే పో" అని, సింహం ముందుకు సాగింది.

కొంతదూరం పోయాక తోడేలు ఎదురైంది. దాన్నికూడా సింహాం అడిగింది "నేనెవరో తెలుసా?" తోడేలు నక్కలా వణికిపోతూ "త-త-తమరు తెలియకేమండి. పలికోయ, దొడ్డ పెబువులు రచ్చించాలి" అంది.

"అంచేత వెళ్ళో నీ దారిన్నువ్వు" అని సింహం ఇంకా ముందుకుపోయింది. దారికడ్డంగా ఒక ఏనుగు నుంచుంది, సింహం దాని దగ్గరకెళ్ళి "నేనెవర్నో తెలుసా?" అంది.

ఏనుగు దానికేసి ఓరగా చూసింది. తొండంతో లుంగచుట్టి సింహాన్ని ఎత్తి గిరాటేసింది.

సింహం ఒళ్ళు దులుపుకుంటూ లేచి "తెలియకపోతే తెలియదనొచ్చుగా? ఎత్తి పడెయ్యాలేమిటి బడాయిగా?" అని రీవిగా వెళ్ళిపోయింది.

స్త్రీద్వేషి లేక హీరో వీరాంజనేయులు కథ

"ఆడదాన్ని ప్రేమించకు.... ప్రేమించినా పెళ్లిచేసుకోకు.... చేసుకున్నా సంసారం చేయబోకు.... ఈ మూడు సూత్రాలూ బ్రహ్మచారుల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న వీరాంజనేయులు (పూర్తి పేరు తోకల సూర్య చంద్ర హరిహర బ్రహ్మానంద వీరాంజనేయ వరప్రసాద్) గారు దేశోద్ధరణకి కంకణం కట్టుకొన్న తొలిరోజుల్లో శెలవిచ్చినవి.

సదరు వీరాంజనేయులు పుట్టినప్పటినుంచీకూడా స్త్రీ ద్వేషి అనే చెప్పాలి. తల్లి చిన్నతనంలోనే కన్నుమూసింది. ఆడదిక్కులేని ఆయింట్లో మూడో సంతానమే మన హీరో వీరాంజనేయులు. తండ్రి బడిపంతులు. పెద్దవాడు హైస్కూల్లో చదువుతున్నాడు. రెండోవాడు పాలుపట్టి (బజారులో తండ్రి కొనితెచ్చిన పాలడబ్బాలు సుమండీ) మన హీరోగారిని తయారు చేశాడు.

ఐదోఏడు ప్రవేశించేనాటికే మన హీరోగారు పలకా బలపం చేత పట్టుకొని బడికి బయలుదేరాడు. ఆ రోజుల్లోనే ప్రక్కింటి వాళ్ళమ్మాయి సునంద సరదాపడి ఆడుకోవటానికివస్తే "ఇదిగో అమ్మాయ్.... నువ్వాడపిల్లవి: నేన్నితో ఆడను పో...." అంటూ ఆ అమ్మాయిని దూరంగా నెట్టేసి మగపిల్లాడినని నిరూపించుకొన్నాడు వీరాంజనేయులు.

ఐదో తరగతి పుస్తకంలో ఆడపిల్లల బొమ్మలకు మీసాలు పెట్టి గౌనుల్ని లాగూలుగా దిద్ది మగబొమ్మలుగా మార్చివేశేసేవాడు. అప్పుడప్పుడు తండ్రి కోప్పడితే జానపద చిత్రాల్లోని బాలవీరుడులాగా నిర్లక్ష్యంగా చూసేవాడు.

అటువంటి వాతావరణంలో పెరిగిన వీరాంజనేయులు పెద్దవాళ్ళిద్దరికీ పెళ్ళిళ్ళై వదినలు కాపురానికి వచ్చేసరికే వేరే యింట్లోకి మకాం మార్చాడు. అప్పటికే తండ్రిచచ్చిపోవటం, అన్నలిద్దరూ పెళ్లిళ్లు చేసుకోవటానికి పూనుకోవటం వీరాంజనేయులి విచారానికి కారణా లయ్యాయి. ఆ విచారంతోనే వదినల ముఖాలు చూడకుండానే తన భాగం పంచుకొని వేరై పోయాడు.

తిరువీధుల
జగన్మోహనరావు
"శ్రీసుధ"



కాలేజీలో చదువేటప్పుడుకూడా కో-ఎడ్యుకేషన్ లేనిదాంట్లోనే చేరాడు. ఆ రోజుల్లో ఒకసారి శకుంతల కథ చదివాడు. తపోనిష్ఠలో నున్న విశ్వామిత్రున్ని వలపులలో ముంచి తపోభంగం చేసిన మేనక మీద మన హీరోగారికి చెప్పలేనంత కోపం వచ్చింది. ''మహానుభావా. అంత గొప్పవాడివి నువ్వుకూడా ఆఫ్టరాల్ ఒక్క స్త్రీ మాయలోపడి తపోభంగం చేసుకున్నావా '' అంటూ తన సానుభూతిని ప్రకటించాడు.

కాలేజీ చదువు పూర్తయి ఉద్యోగంలో స్థిరపడ్డాక కూడా మన హీరో వీరాంజనేయుడు బ్రహ్మచారిగానే నిలిచిపోయాడు. అన్నలిద్దరూ పెళ్ళిచేసుకోమని ఎన్నోవిధాలుగా చెప్పినప్పటికీ కొండలాంటి మన హీరోగారి మనసు కరగలేదు.

బ్రహ్మచర్యంలో ఎంతో సుఖముంది. ''సంసారం మహాసాగరం'' అని పెద్దలు చెప్పినట్లు సంసారికి అన్నీ బాధలే ... పెళ్ళాన్ని గురించీ పిల్లల్నిగురించీ ఇంట్లో మంచీ చెడూ గురించీ ఎప్పుడూ ఏవేవో ఆలోచనలే: పాపం: సంసారికి ఒక క్షణమైనా తీరిగ్గా కూర్చొని ఊపిరి పీల్చుకోవ

టాని'కూడా అవకాశముండదుకదా'

వంటాడికి పాలడబ్బా ఐపోయింది.... పెద్దమ్మాయికి బట్టలు కుట్టించాలి....చిన్న దానికి వంట్లో బాగోలేదు....ఇంట్లో బియ్యం నిండుకున్నాయి.... నాకు బొత్తిగా చీర ల్లేవు . అబ్బబ్బబ్బ....యిలా వుంటుంది సంసారుల గోల....వాళ్ళకి అడుగడుగునా సమస్యలే....

ఏదో మంచి పిక్చర్ వచ్చిందికదా వెళదామనుకుంటే "ఏమండీ నేనుకూడా వస్తానండీ:" అంటూ శ్రీమతిగారు తయా రౌతుంది....శ్రీ వారికి చిరాకు... ఏదైనా మంచి నవల చదువుకుందామని తెచ్చి ఇంట్లో పడేస్తే ఏసిసింద్రీగాడో కసిగా కాయితాలన్నీ చించిపారేస్తాడు. దానికి తోడు కొన్ని కాయితాలు శ్రీమతిగారి సిఫార్సుతో అగ్నిప్రవేశం [పొయ్యిలోకి] చేస్తాయి

ఇంటికి వచ్చిన పెద్దవాళ్ళతో మాట్లాడు తూంటే మధ్య మధ్య పిల్లల గోల .... ఆ గోలమధ్య యింటావిడగారి పొలికేకలు.... ఇక చూడండి.... వచ్చినవాళ్ళు ఆముదం తాగిన ముఖాలుపెట్టి అర్ధాకలితో (వాళ్ళ ఉపన్యాస ప్రవాహానికి అడ్డుకట్ట పడటంతో) నిరాశగా లేచిపోతారు.

ఎక్కడికైనా పిక్నిక్కు పోదామని తయారైతే "మేం వస్తాం నాన్నా! మేం వస్తాం!" అంటూ చిందులు త్రొక్కే చిచ్చరపిడుగులు....ఇక శ్రీమతిగారి సంగతి సరేసరి....

వచ్చే జీతం కాస్తా తారీఖుల్ని నిల బెట్టి తాను తప్పించుకు పోగా నెల చివరికి కన్పించిన వాడినల్లా కాకాపట్టి అప్పుల కోసం చేతులు చాచటం....ఛీ....ఛీ....ఛీ ....అడుక్కునే వాళ్ళకన్నా హీనం.

మంచి మంచి జోక్సు చదివి నవ్వుకో వాలంటే యింటావిడ కెక్కడ కోపం వస్తుందోనని భయం....క్లాసుగా క్లబ్బుకు వెళ్లి కాలక్షేపం చేయటానికి సంసారులకి అన్నీ అడ్డంకులే....

అదీగాక పెళ్ళి కాకముందు వంటపట్టి నట్లు చదువు పెళ్లయిన తర్వాత తన్నుకు చచ్చినా వంటపడుతుందా? అందుకే బ్రతికి బాగుపడదలచుకున్న వాడెవడూ చూస్తూ చూస్తూ సంసార సాగరంలో దూకడు.... అఫ్ కోర్స్....కొంతమంది అజ్ఞానులు దూకుతుంటా రనుకోండి....

ఈ విధంగా తన బుర్రలో సుడులు తిరుగుతున్న భావాలకి మన హీరో వీరాంజ నేయులుగారు దాసుడై పోయాడు.

ప్రతి రోజూ ఆఫీసుకు వెళ్లే సమయా నికి సీతాకోక చిలకల్లాగా కాలేజీ గరల్సు దివ్యదర్శన మిచ్చి మన హీరోగారికి నేత్రోత్సవం చేస్తున్నారు కదా అనేది వేరే విషయం. అందమైన ఆడపిల్లల్ని చూసినప్పుడు తన మనసు కొంచెం చలించినట్లనిపించేది మన హీరోగారికి. వెంటనే షర్టు గుండీలు రెండూడదీసి "ఏయ్ హార్టూ! నీకేమైనా బుద్ధుందా?లేదా? ఎందుకలా అందమైన అమ్మాయిలని చూసి నీళ్లుకారి పోతావ్? ఇంకోసారి గనక ఈలాగే చేశావంటే నీ డొక్కచించి డోలు కట్టేస్తాను .... ఛేక్‌కేర్ ... " అంటూ వీరాంజనేయులు హార్టుని నువ్వీ కూతలెయ్యక పోలేదు. అప్పుడేమో ఆ హార్టు తెలుగు సినిమాలో హీరోయిన్ లాగా కడవలు కడవలు కన్నీళ్లు కారుస్తూ తప్పంతా తనదే కాదనీ కళ్లు తాము చేసిన



ఫలితములను చూడండి, బట్టలను ఆఖరు సారి జాడించునప్పుడు కొంచెము టినోపాల్ వేయండి, అప్పుడు చూడండి, బట్టలు ఎంత తెల్లగా, కళ్లు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ చొక్కాలు, చీరలు, దుప్పట్లు, తువాళ్లు మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

దానికయ్యే ఖర్చు? బట్టకు ఒక పైసా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. రెగ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ మరియు బాల్చీకి సరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.



® టినోపాల్ జె.ఆర్. గైగీ ఎస్.ఎ, బాసిల్ స్విట్జర్లెండ్‌వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుహృద్ గైగీ లిమిటెడ్,
పి.ఒ. బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.

Shilpi HPMA 12A/70 Tel

తప్పుని తన మీద రుద్దుతున్నాయనీ వాపోతుంది. ఆ వెంట మన హీరోగారు కళ్లకి కూడా ఒక వార్నింగ్ యిచ్చేవాడు. తక్షణం కళ్ళు కళ్ళు తిరిగి పడిపోయినంత పనిచేసి ఆ దిక్కు చూట్టమే మానేస్తాయి.

• • •

వీరాంజనేయులు పని చేసే ఆఫీసులోనే సుజాత అనే లేడీ టైపిస్టు పని చేస్తున్నది. ఆఫీసులో అందరికళ్ళూ సుజాత మీదే....మన హీరోగారిని కూడా తొందరపడి ఆ లిస్టులో వేసుకునేరు సుమాండీ!

లీజర్ టైములో కాఫీ హోటల్లో కూర్చున్నప్పుడు కూడా వాళ్ళ సంభాషణ సుజాత అందచందాల ప్రశంసతోనే ప్రారంభమయ్యేది.

సుజాత తెలుగు సినిమాల్లోని కె.ఆర్. విజయ లాగా వుంటుందని, సుబ్బారావు వాదన.

కాదు....హిందీ ఫిల్ములోని షర్మిలా టాకూర్ లాగా వుంటుందని రాంబాబు వాదన.

"ఏడిశారు వెధవలు....ఎప్పుడూ అమ్మాయిలని గురించే వీళ్ళ ఆలోచనలు....వీళ్ళకి నిజంగా బుద్ధిలేదు....బుద్ధే గనక వుంటే యిటువంటి చెత్త టాపిక్కు మీద చర్చ పెట్టుకుంటారా?" వీరాంజనేయులు మనసులో అనుకున్నాడు.

ఆ రోజు శ్యాంసుందర్ తను కలసి మాట్లాడుకుంటూ ఆఫీసునుంచివెళ్తున్నారు ఒకచోట సినీతారల క్యాలెండర్లు, మంచి మంచి సీనరీలుగల క్యాలెండర్లు ఫుట్‌పాత్‌కు పైన పెట్టి అమ్ముతున్నారు. శ్యాంసుందరే తన నక్కడికి బలవంతంగా లాక్కుపోయాడు. అర్ధ నగ్నంగా కన్పిస్తున్న ఓ క్యాలెండర్ కొన్నాడు. వెధవ కొంటే కొన్నాడు. దారి పొడుగునా ఆ క్యాలెండర్‌లోని సుందరిని గురించిన ప్రశంసే....బోర్ కొట్టించి తనకి.

ఆడపిల్లలన్నా, ఆడవాళ్ళ బొమ్మలన్నా ఈ ఫూల్స్ ఎందుకలా పడిఛస్తారో? తలచుకుంటూంటే పెదాల మీద చిరునవ్వు చిందులు తొక్కింది. వీరాంజనేయులి చిరునవ్వు పసికట్టాడు రాంబాబు.

"ఏం బ్రదర్! నవ్వుతున్నావ్....నువ్వు చెప్పు....సుజాత కె. ఆర్. విజయ లాగా వుంటుందా షర్మిలా టాగూర్‌లాగా వుంటుందా?" అని అడిగాడు ఎవరి వాదన రైటో నిర్ణయం తేలక రాంబాబు.

"సారీ బ్రదర్! నాకా సినీ తారలను గురించి తెలీదు...." వీరాంజనేయులు చెప్పిన ఆ సమాధానం వాళ్ళకి నచ్చలేదు. అందులో నిజం కన్నా అబద్ధం పాళ్ళు ఎక్కువని వాళ్ళ కనుమానం. చెప్పి తీరాల్సిందేనని పట్టు పట్టారు.

మనహీరో వీరాంజనేయులికి నిలువెత్తు కోపం వచ్చేసింది. ఆ వెంటనే ఉగ్రరూపం ధరించినట్లుగా ఒకపోజుపెట్టి తనకుగల స్త్రీ ద్వేషాన్నంతా కలిపి ఓ లెక్చర్ దంచేశాడు. అది విని దంగైపోయిన సహప్రేమోపాసకులు తాగుతున్న కాఫీలు సాంతం కాకుండానే వీరాంజనేయులి బిల్లు కూడా తామే చెల్లించి వచ్చిన శవాల్లా ఆఫీసుకి చేరుకున్నారు.

ఆ తర్వాత వీరాంజనేయులికి తన ఉపన్యాసశక్తిమీద చెప్పలేనంత అభిమానం పుట్టుకొచ్చి తనని తానే మెచ్చుకొని మురిసిపోయాడు. ఆనాటి నుంచీ మనహీరో వీరాంజనేయులుగారి పేరు ఆఫీసంతా



తామర గజ్జియిత్యాది అంటురోగాలు వ్యాపించినట్లుగా గబగబా పాకిపోయింది.

ఒకనాడు మనహీరో ఆఫీసుకి అందరి కన్నా ముందు వచ్చాడు కరెక్టుగా టైముకు వచ్చే వీరాంజనేయులు ముందు రావటానికి కారణమేమిటో తెలీక ఆఫీసు ప్యూను వెంకన్న అమాంతం నోరువెళ్ళ పెట్టాడు. వెంకన్న అప్పుడప్పుడూ అలా నోరువెళ్ళ పెట్టటం ఈగలు దోమలు యిత్యాది చిన్న సైజు ప్రాణులు ఆగుహలోనికి ప్రవేశించ టానికి ప్రయత్నించబోవటం వీరాంజనేయు లకి తెలియనిదికాదు....కానీ తననుచూసి అలా అయిపోయినందుకు మాత్రం నొచ్చు కొని సంగతేమిటో చల్లగా చెప్పాడు.

పాపం; వీరాంజనేయులు రూమ్ ఖాళీ చెయ్యాల్సిన అవసరం వచ్చిందట....కార ణం....అందరి దృష్టిలో అది చిన్నదిగానే కనబడవచ్చు....కానీ వీరాంజనేయులి దృష్టిలో మాత్రం అంతకుమించిన పెద్ద కారణం కన్పించదు....ప్రక్కగదిలో ఆనాటి వరకూ సింగిల్‌గా వుంటున్నాయన తనలాగానే బ్రహ్మచారి అనుకున్నాడు. కానీ ఆ నిర్భాగ్యుడు (ఈరోజు అతని పెళ్ళాం, బిడ్డలు అని పిలవబడుతున్న రాక్షసి మూకతో) సిగ్గూ లజ్జా లేకుండా సాటి మగవాళ్ళందరికీ తలవొంచుకునే గతి పట్టించాడు....లేకపోతే ఎప్పుడూ పెళ్ళాం కొంగుపట్టుకొని తిరుగుతాడా ఫూల్? వాడి కసలు సెన్సేమన్నా వుందా? అదీగాక ఆ పిల్లల గోల....అబ్బబ్బబ్బ....యమలో కం అంతకంటే వేరేవుంటుందా? తన వంటి హీరో అది భరించగలడా? లేదు.... లేదు....ఆరు నూరైనా (అఫ్‌కోర్స్.... అలా అవుతాయా అని మనం ఆలోచించ

పాడము) తను భరించలేడు....అందుకే అద్దెకిచ్చి నాయనతో ఈరోజే తాను రూమ్ ఖాళీచేస్తానని చెప్పేశాడు....

అందుకే వెంటనే తనకోరూమ్ కావాలి ... అద్దెసంగతి ఆలోచించాల్సిన పన్లేదు.... చుట్టు ప్రక్కలెవరూ ఆడవాళ్లు లేకుంటే చాలు....

సరే వెంకన్న హీరోగారిని వెంటపెట్టుకొని గృహాన్వేషణకు బయలుదేరాడు· మన వీరాంజనేయులి అదృష్టం పండిందనే చెప్పాలి....బ్రహ్మాండమైనరూమ్.... అద్దె కూడా తక్కువే....అన్నిటినీమించి చుట్టు ప్రక్కల ఆడవాళ్లున్నట్లు కన్పించలేదు.... మొదటినెల అద్దె అడ్వాన్సుగా ఇచ్చేశాడు.

ఇద్దరూ ఆఫీసుకి వస్తూంటే దారిలో సుజాత తగిలింది. ఆడవాసన ముందే పసిగట్టిన మన హీరో వీరాంజనేయులు తప్పుకుపోవాలనిచూశాడు కానీ సాధ్యంకాలేదు....

"ఏం వెంకన్నా! యిలా ఎక్కడ నుంచొస్తున్నారు?" సుజాత అడిగింది. వెంకన్న రూమ్‌సంగతి చెప్పేశాడు. సుజాత చిరునవ్వు నవ్వుతూ "ఓహో: అలాగా....మంచిది....మంచిది....మన వీరాజంనేయులుగారు మాకు దగ్గరగా వస్తున్నారన్నమాట!" అంది కోరచూపులు చూస్తూ.

ఆ చిరునవ్వు తనకు పుండులావుంటే ఆ కోర చూలు కాపురం చల్లినట్లుగా వున్నాయ్ వీరాంజనేయులుకి. తన బాధంతా లోలోపలే దిగమింగుకొని సభ్యతకోసం "ఔనండీ" అన్నాడు లేని నవ్వుచిందిస్తూ.

సుజాత, వెంకన్న. వీరాంజనేయులు ముగ్గురూ ఒకేసారి ఆఫీసులో అడుగుపెట్టటం చూసి ఆఫీసులో కొందరు కళ్ళు చిట్లించారు. ఇంకా కొందరు పళ్ళికిలించారు. మరికొందరు మూతలు ముడుచుకున్నారు. వాళ్ల చేష్టలు చూసి మన హీరోగారికి వళ్ళుమండిన మాట నిజం....ఐనా తమాయించుకొని తన సీట్లోకి వెళ్ళి కూర్చున్నాడు.

ఆరోజు ఆదివారం. శలవుదినం కావటంవలన కొంచెం ఆలస్యంగా నిద్ర లేచి కాలకృత్యాలు ముగించుకొని హోటేల్ కెళ్ళి టిఫిన్ తీసుకొని వస్తూ వస్తూ కొత్త వీక్లీ కొనితెచ్చి రూమ్‌లో కూర్చొని చదువుకుంటున్నాడు వీరాంజనేయులు. దగ్గర్లో ఏదో ఆడపిల్ల నవ్వు విన్పించింది, రూమ్ అద్దెకిచ్చినాయన యింట్లో ఆడవాళ్లెవరూ ఉన్నట్లులేదు. ఒక కుర్రాడూ ముసలాయన మాత్రమే. ఈ రోజు అమ్మాయి గొంతు విన్పించటంతో అందులోనూ ఆ గొంతు తనకు సుపరిచితమైనట్లుగా తోచటంతో మన హీరోగారి చేతులు పుస్తకాన్ని మూసి వేసినై. మనసు ఆలోచించటం మొదలుపెట్టింది....ఎవరిదా గొంతు? అయినా ఎవరిదైతే తన కెందుకు? అలా వీల్లేదు....తను తెల్సుకోవాల్సిందే....ఆ(.... లేడీ టైపిస్టు సుజాతది కదూ! ఔను .... ఆ గొంతు తప్పకుండా సుజాతదే....

ఆరోజు వీరాంజనేయులి కళ్ళూ మనస్సూకూడా స్ట్రయికుచేయటం మొదలుపెట్టాయి. కాళ్ళుకూడా యిదే మంచి సమయమనుకొని తనని కిటికీ దగ్గిరిగా లాక్కుపోతున్నా యనిపించింది హీరో వీరాంజనేయులికి.

కిటికీచువ్వల సందులగుండా సుజాతను చూస్తున్నాడు హీరో వీరాంజనేయులు. హఠాత్తుగా సుజాత తనవంక చూడటం

చూసి హీరోగారు కాస్తా అమాంతం హీరోయిన్‌లాగా సిగ్గుపడిపోయి సుజాతకు కనుమరుగయ్యాడు.

మన హీరోగారికి అదృష్టమో దుర దృష్టమో చెప్పలేంగానీ ఒకరోజున ఉన్న ట్లుండి జ్వరం వచ్చింది. శలవు చీటీ రాసి యిల్లుగలాయన కొడుక్కిచ్చి ఆఫీసుకి పంపించాడు. ఆ మర్నాడు సాయంత్రం సుజాత తన రూమ్‌కి వచ్చింది. ఆమెను చూడగానే పాపం హీరోగారికి ముచ్చెమ టలు పోశాయి. ఎంతో ఆప్యాయతతో పలకరించింది. ఆ పలుకులో పన్నీరు చిలకరించిందేమో? లేకపోతే మత్తుమందే మైనా కలిసిందేమో? అని మన హీరోగారి కనుమానం. అందుకే హార్టు టకటకమని కొట్టుకోసాగింది.

తనకి రూమ్ అద్దెకిచ్చినాయన సుజా తకు పెద్దయ్య వరసట. ఆయనగారి కిద్ద రాడపిల్లలు, ముగ్గురు మగపిల్లలు అనీ, ఇద్ద రాడపిల్లలకీ, ఇద్దరు మగపిల్లలకీ పెళ్ళి ళ్ళయిపోయాయనీ, అందరూ ఏవేవో ఉద్యోగాలు చేస్తున్నారనీ, ఆయనగారి భార్య పెద్దపిల్లకు వంట్లో బాగుండటం లేదని తెల్సి చూసిరావటానికి వెళ్ళిందనీ నిన్న ఆఫీసుకు శలవు చీటీ తీసుకువెళ్ళిన కుర్రాడే తండ్రికి వండిపెడుతున్నాడనీ సుజాత చెప్పింది. వీరాంజనేయులుగారి శలవుచీటీ చూసి తను చాలా విచారించా ననికూడా చెప్పింది. అర్జంటు పనులవల్ల నిన్న రావటానికి కుదర్లేదనికూడా చెప్పింది.

అంతా విని మన హీరోగారికి సుజాత మీద కొంచెం అనురాగం కలిగింది. అదీ కాక జ్వరం పూర్తిగా నయమయ్యేదాకా సుజాత ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కూడా వీరాంజనేయుని రూమ్‌కి వచ్చి పరామర్శిస్తుండేది .... అప్పుడప్పుడు డాక్టర్‌గారిచ్చిన మందు గ్లాసులో పోసి తాగించేది.

కొద్దిరోజుల తర్వాత ఒకనాడు మన హీరో వీరాంజనేయులు, లేడీ టైపిస్టు సుజాత నవ్వుతూ పేలుతూ చేతులు కలుపు కొని భుజం భుజం రాసుకుంటూ రిజిస్ట్రార్ ఆఫీసునుంచి రావటం చూసిన శ్యాం సుందర్, రాంబాబు, సుబ్బారావు యిత్యాది ఆఫీసు స్టాఫంతా ఆశ్చర్యంతో ఒక్కసా రిగా నోళ్ళు తెరిచారు. ఆ తెరిచిన నోళ్ళకి బ్రహ్మాండగా ఓ డిన్నరుపార్టీ యిచ్చి (శ్రీమతి సుజాతగారితో కలిసి సుమాండీ) మనహీరో వీరాంజనేయులుగారు మాతలు పడేటట్లు చేశారు. ●

● ఒక జిల్లాపరిషత్తు హైస్కూలు మేష్టారింట్లో దొంగలు పడ్డారు. తెల్లారి లేచేసరికి ఇంటినిండా కాగితాలు, కాంపోజిషను పుస్తకాలు చిందర వందరై ఉన్నాయి. "ఏమన్నా పోయాయేమో చూడండి" అని ఇరుగుపొరుగు వాళ్లు సలహా ఇచ్చారు. మేష్టారు ఇల్లంతా వెదుకు తుండగా డ్రాయరు సొరుగులో ఒక పదిరూపాయలనోటు దానికి గుచ్చిన ఒక కాగితం పెట్టి ఉన్నాయి గాని దానిమీద ఇలా రాసి ఉంది. "నువ్వెలా బతుకుతున్నావో మాకర్థం కావడంలేదు."

రాతిదేవుడు

జయంతి పాపారావు

'ఎల్లనా, మానవా....' అనుకున్నాడు ఎంకట సామి. ముందు నుయ్యి - వెనక గొయ్యిలా ఉంది వెంకటస్వామికి. ఎలాంటి చావు కావాలో కోరుకో మన్నట్లుంది వెంకటస్వామికి. 'దేవుడా! దేవుడా!! ఎల్లనా మానవా....'అని వెంకటస్వామి దేవుణ్ణే అడిగాడు.

ఆ దేవుడు రాతిదేవుడు. శిల్పి చేతుల్లో సొంపులు దిద్దుకున్న దేవుడు. ఆ దేవుడు విలాసంగా చిరునవ్వు నవ్వుతాడు. ఉల్లాసంగా కొంటె చూపులు చూస్తాడు. ఆ వెంకటస్వామికి ఏమీ సలహా యివ్వలేదు.

దేవుడు! దేవుడు!! ఏడీ దేవుడు ఏడీ? ఎక్కడున్నా డెక్కడున్నాడు? ఎక్కడాలేడు? ఎక్కడా లేడా? చేసిన అవకతవకల సృష్టికి చింతిస్తూ మంచం పట్టేసే దేంటి దేవుడు? కనబడితే ఈ జగతిని కదపారాసి ఇచ్చి సంచులు సంచులు గుమ్మరించి ఎవడైనా అడ్డుకుంటాడని ఎక్కడ నక్కేడో ఏంటో?! మన దేవుళ్ళకి పెళ్ళాలూ ఎక్కువే. ప్రేయసులూ ఎక్కువే. అంచేత, ఏ గుంటో కొంగు ముడేసి కదలకుండా కూకుందో ఏంటో?! లేదా. ఏ గుంట తగూలోనో ఇరుక్కుని గెడ్డాలూ మీసాలూ పెంచేసి కోర్టులంట తిరుగుతున్నాడో ఏంవో? లోకంలో పాపాన్ని రూపుమాపడానికి ఏ కొండ గుహల్లోనో కష్టలకు పదును పడుతున్నాడో ఏంటో? దేవుడు! దేవుడు!! ఎక్కడున్నాడు? ఎక్కడా లేడు? ఎక్కడా లేడా? అని కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్న వెంకటస్వామి అప్పుడు అనుకోకుండా ఉండలేకపోయాడు.

"ఎల్లాలి. ఎల్లక తప్పదు" అని వెంకటస్వామి అనుకున్నాడు.

• • •

వెంకటస్వామి ముసిలెద్దకు నీళ్ళు పెట్టి ఇంటి ముఖం పట్టాడు. నాలుగు వందల గుండ్రని ఒంటి గది మట్టిమిద్దె ఇళ్ళున్న ఆ వూరిలో ఉత్తరాన్న ఉన్న ఆఖరి ఇల్లు వెంకటస్వామిదే. ఆ వూరికి పెద్ది కూడా అతడే. ఆ ఇంటి తాటాకులు బాగా ఎండిపోయి, నల్లబడి, రేకులు రాలి పోతున్నాయి. ఎండ ఇంట్లోకి చొరబడుతూనే ఉండి, చోడి చొప్ప ఇంటి మీద పరిచి రెండు సంవత్సరాల నుంచీ కాలక్షేపం చేస్తున్నాడు. వెదుళ్ళముళ్ళు బిగి



తప్పి కిందకు జారిపోతున్నాయి. అర ఎకరా పండని భూమితో కుస్తీ పడుతూ జీవితాన్ని యీడుస్తున్న వెంకటసామికి కొత్తకమ్మా. వెదుళ్లూ కొని ఇల్లు బాగు చేయించుకోడం అసాధ్యమే అవుతూ వచ్చింది.

కుటుంబ భారం పెరిగిపోయి వంగిపోయాడు వెంకటసామి. మందు నీళ్ళయినా లేక జబ్బుతో మూల్గుతూ తాటి తడపల మంచాన్ని అంటుకుపోయిన భార్యా, మొగుడు చచ్చి సగం చచ్చి ఉన్న కోడలుపిల్లా, చిక్కి ఎముకల గూడుల్లా ఉన్న మనవడూ, మనవరాలూ వయసు మళ్ళిన వెంకటస్వామి రెక్కల కష్టం మీద బతుకుతున్నారు. చెట్టంత కొడుకు చచ్చిపోడంతో ఏనుగంత వెంకట

స్వామి పీనుగ్గై పోయాడు.

తొలకరి ముందు ఇల్లు నేయించక పోతే, వర్షాకాలంలో ఇల్లు కూలిపోతుంది. తలదాచుకోడానికి కూడా చావు లేకుండా పోతుంది. అందుకే, కొండబాబు దగ్గరకు అప్పుకోసం వెళ్ళాలని అనుకుని ఆ వేళ ప్పుడు ఇంటికి వచ్చాడు.

ఇంచుమించు ఆరడుగుల ఎత్తు ఉన్న వెంకటస్వామి కూచుని పంచదూరినా జారిన వెదురు కొర్రు బుర్రకు తగిలి బొడిపి కట్టింది. రక్తం కూడా చిమ్మింది, 'మా అయ్యె కోకంత పంచె బుట్టంత పాగా సుట్టుకునేడు. తలకు చుట్టుకోడానికి తుండు గుడ్డానేదు నాకు' అని చీకాకు పడ్డాడు.

లోతుకుపోయిన కడుపుల్తో దీనంగా నిద్రపోతున్న మనవణ్ణీ మనుమరాల్నీ చూసి విచారించాడు. బలుసాకు ఏరుతున్న ముసిల్దాన్ని చూసి బొడిపిని తడుము కుంటూ మూగవేదన పొందాడు. బలు సాకు ఏరుతున్న ముసిల్ది 'ఇది మాపిలి కిరా' అని వెంకటస్వామి మొహంలోకి చూస్తూ ఏడుపు నవ్వు నవ్వింది. 'మా అయ్యె బలుసాకు మేకలకు మేపే ఓడు, ఇప్పుడివి మాంతింటన్నాము' అని గతం లోకి చూస్తూ అనుకున్నాడు,

దెబ్బ తగిలిన చోట నూనె బొట్టు రాసుకోడానికి తలుపు తోసి గదిలో అడుగు పెట్టాడు. గిర్రున వెనక్కి తిరిగి తలుపు మూసాడు. 'నా కన్ను కాకి పొడవా' అని తిట్టుకున్నాడు, కొంచెం తెల్ల బడ్డా, బాగా నల్లగానే ఉన్న కోకచూరు మీద చూశాడు. అతని కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"ఎల్లాలి, ఎల్లాలి. ఎల్లక తప్పదు ఏది ఏదైనా ఎల్లాలి. ఎల్లాలి, ఎల్లాలి" అని వెంకటస్వామి అప్పుడు వెళ్ళడానికి స్థిరంగా నిశ్చయించుకుని సిద్ధపడ్డాడు. చిరిగిన చెప్పులు తొడుక్కుని పంచను వేలాడు తున్న తాటిరేకుల గొడుక్కి చేతికర్ర తగిలించి, ఆ గొడుగు బుర్ర మీద వేసు కుని వెంకటస్వామి బయలుదేరాడు.

• • •

ఎండ. మండుటెండ. నిప్పులు చెరుగు తూంది. గాలి, వేడి పొడిగాలి ధూళిని లేపు తూంది. పొద్దుపోతే కన్ను ఆనదని వెంకటస్వామి ఎండ వేళప్పుడే బయలు దేరాడు.

ఆ ఎండ ఎంతో ఎండగా, నిప్పులా వేడిగా ఉంది. అది దరిద్రుని గుండెల్లో మంటలా ఉంది. అది నిరాశా జీవుల నిస్పృహలా వేడి వేడిగా ఉంది. అది ఆకలిమంటలా భయంకరంగా ఉంది. అది చెంతకు చేరనిచ్చి చెయి వేయనీయని సరసిజాక్షి మనసులా క్రూరంగా ఉంది.

చెట్లలోని పక్షులు బిక్కచచ్చి చూస్తు న్నాయి. చెట్ల ఆకులు ఆఫీసర్లచే చీవాట్లు తిన్న గుమాస్తాల మొహాల్లా వాడిపోయి ఉన్నాయి.

ఆ గాలి వేడిగా, పొడిగా, వేడివేడిగా, పొడిపొడిగా, పరస్త్రీ కౌగిట్లోని గుబులులా

గుబులు గుబులుగా ఉంది.

ఆ తాడిచెట్లు, తమ నిరుపయోగమైన నీడల్ని చూసుకుని 'ఎత్తు ఒకటే ఉంటే సరిపోదు' అని చాటి చెబుతున్నాయ్.

నడుస్తున్న వెంకటస్వామి అడుగులు బరువుగా పడుతున్నాయ్. తొట్రుపాటు పడుతున్నాయి. కాళ్ళు వెనక్కే ఊగు తున్నాయి. కళ్ళు ఎర్రబడి మండు తున్నాయి. ప్రేగులు కరకర లాడు తున్నాయి. హృదయం బాధతో బరువుగా ఉంది. వేదనతో కుమిలిపోయి ఉంది. మనస్సు వికలంగా ఉంది. ఆలోచనను మనస్సును నిర్దాక్షిణ్యంగా హింసిస్తు న్నాయి. చిత్రవధ చేస్తున్నాయి.

'....నా కొడుకు, నా కొడుకు, పిడుగు నాటి మనిషి, మూడెకరాల భూమీ అప్పు లోడి ఒసెం అయిపోయినాడు. బెంగపడి పోయి, పిడుగుపడ్డ సెట్టులా ఎండి సచ్చి వాడు. ఆడు ఏం సేసినాడు? ఎయ్యి రూపా యిలు అప్పు లెచ్చినాడు. అది కాగితం మీద రెండు ఏలైె కూకుంద. అది కోరు టులో మూడు రెట్లయిపోనాది. కోరుటు వారికి ఒడ్డీ ఏపారం తెలీదు. దేవుడికీ తెలీదు. పీక్కోసి సేతుల్లో ఎట్టునట్టు— వున్న మూడెకరాల భూమీ అప్పులోడి సేతుల్లో ఎట్టేయని నాయం సెప్పింది. అంచేత నా కొడుకు అలాగే సేసినాడు. అంచేత ఆడు పిడుగు పడ్డ సెట్టులా ఎండి సచ్చినాడు. ఆడు ఎం తక్కువ సేసినాడు? ఎయ్యి రూపాయలే పుచ్చుకుని, రెండు ఏలు పుచ్చుకున్నట్లు కాగితం మీద రాపి నాడే, ఒడ్డీకింద రూపాయికి సోలడు నువ్వులో, అడ్డెడు సెనక్కాయలో కొలిపి నాడే, పండిన గింజలన్నీ ఆడికే అమ్మి నాడే, మరి ఆడు సేసిన నేరం ఏటి?నాయం పచ్చం నిలబడ్డం! మాటకాడ నుంచి ఓటు దాకా అప్పులోడికే తాకట్టు ఎట్టాలా? ఆడి సేతుల్లో బొమ్మలా వుండాలా? ఆడు కోరు టులో దొంగ సాచ్చెం సెప్పమంటే సెప్పాలా? మరి దేవుడేటి సేత్తుండు? ఆడు ఏదైనా ఎందుకు సేయాల? ఆటి కేటి లోటుందని సేయాల? అప్పులోడు నా కొడుకును దొంగసాచ్చెం కోరుటులో సెప్పమన్నాడు ఈపాడు లోకంలో నాయం గెల్దనీ, సత్తెం ఆపదలు లెస్తాదనీ, దమరం ముప్పు మోసుకొత్తాదనీ నా కొడుక్కి తెల్దు.

'శా....శ్శా....సచ్చినా దొంగసాచ్చెం సెప్పేను, అని నా కొడుకు నాయంపచ్చం నిలబడ్డాడు. '....అయితే సావు' అని అప్పులోడు సెపించి, ఆ కాగితాన్ని కోరు టుకి పంపేసినాడు. డబ్బుతో సాచ్చాన్ని కొనేసుకునే రోజుల్లో నాయం ఎక్కడ నిల బడతాది? నా కొడుకు సచ్చినాడు, నాయం సచ్చింది. అయితే....ఇప్పుడు నాగతేమిటి? అని వెంకటస్వామి వ్యాకులిత చిత్తుడై బలికి తీసుకు వెళుతున్న జంతువులా వెళు తున్నాడు. ఇల్లూ - కోడలుపిల్లకోకా - వెంకటస్వామిని కొరడాతో తోలుతున్నాయి.

వెంకటస్వామి వెళ్లేసరికి కొండబాబు

చుక్కల్లో చంద్రుళ్ళా కూర్చున్నాడు. దేవతలలో దేవేంద్రుళ్ళా, రాక్షసులలో రావణుడిలా సభ తీర్చి ఉన్నాడు. అక్కడకు చాలామంది చేరారు. వాళ్ళు చాలా చాలా రకాల మనుషులు, చాలా చాలా రంగులు మార్చిన మనుషులు, చాలా చాలా పనులు చేసిన మనుషులు, చాలా చాలా పనులు చేయడానికి చేరిన మనషులు, గుళ్లో దేవుడ్నయినా, కొండమీద కోతినయినాకొట్టుకు రాగలిగిన మనుషులు అందులో వున్నారు. వాళ్లు రక రకాల మనుషులు. వాళ్లు రక రకాల నవ్వులు నవ్వుతున్నారు. రక రకాలుగా మాట్లాడుతున్నారు. రకరకాల ఆలోచనలు చేస్తున్నారు. 'ఇదంతా ఎలక్షన్ల గొడవ'అని వెంకటస్వామి వెంటనే గ్రహించాడు. అంచేత అక్కడకుకొంచెం దూరంగానే ఉండిపోయాడు.

ఆలోచించకుండా అర నిముషంలో అరవయ్యో వంతు కూడా వుండడం అసాధ్యం. అంచేత యజమాని దొంగతనం చేసినా ఆ కుక్క మొరగదు. అది తోకే ఆడిస్తుంది. అని వెంకటస్వామి అనుకున్నాడు. 'జీవితం అంటే డబ్బే అని నిశానీ ఎట్టీవొచ్చు' అని కూడా అనుకున్నాడు.

"నాయం, దరమం, సత్తెం- ఇయట్టుకు ఎలబడుతున్నారు ఈ నోకంలో తిండీ బట్టా లేక తిప్పలు పడుతుండ్రు. ఈటి పీకనొక్కి ముందుకు పోయినారు మారాజుల్లా గున్నోరు. అలాంటప్పుడు ఇయ్యి భూమ్మీదెలా నిలబడగలవు? ఎలా నిలబడతాయి? మరి ఇయి నిలబడాలీ అంటే...." వెంకటస్వామి అనుభవం ఆలోచించింది.

అక్కడ చేరిన వాళ్ళందరూ వెళ్ళిపోగానే వెంకటస్వామి కొండబాబును దర్శించాడు. వినయంగా వందనం చేశాడు. దీనంగా తన బాధలు చెప్పుకున్నాడు. మూడు వందల రూపాయలు అప్పు కావాలని జాలిగా విన్నవించుకున్నాడు.

అర ఎకరా పండని భూమి ఉన్న వాడికి మూడు వందలు అప్పా అని మొదట కొండబాబు విసురు విసిరాడు. తర్వాత 'పూరి పెద్దవు కదా' అని చిరునవ్వు నవ్వాడు. ఆ తర్వాత మూడు వందలేటి, ఐదు వందలు పట్టుకెళ్ళు అని హామీ ఇచ్చాడు. ఆ పిదప వెంకటస్వామిని గదిలోకి తీసుకుని వెళ్ళాడు.

*   *   *

"ఒద్దు బాబూ, ఒద్దు. నాకు అప్పు ఒద్దు. ఏది ఏదయినా అప్పు నాకు ఒద్దు. ఇల్లు కూలిపోయినా, కోడలుకి కోక నేకపోయినా నీ అప్పు ఒద్దు నాకు. నన్ను నేను తాకట్టు ఎట్టుకోగలను. నా పూరిని తాకట్టు ఎట్టనేను. నేలతల్లి కంట్లో కారం జల్ల నేను.........ఈ దేవుడు రాతి దేవుడు. ఈ మనుషులు........" అని వణుకుతున్న కంఠంతో అరుచుకుంటూ వెంకటస్వామి బయటకు వచ్చి తక్షణం ఇంటిముఖం పట్టాడు.

అతిశయోక్తులు

"ఒక్క నిమిషంలో వస్తాను"

"లక్షసార్లు చెప్పాను"

"శతకోటి నమస్కారాలు"

"మోహన్ : నీకోసం ఒక నిముషం ఒక యుగంలా గడుపుతున్నాను'

"హృదయపూర్వక అభివందనలు"

"'ఉత్తరం రాయడం ఆలస్యమైనందుకు చాలా విచారిస్తున్నాను"

"థాంక్స్"

"మీ చరణదాసి"


"మీ జోకు విని నవ్వలేక చచ్చాను"

"పాలవాడు ఒట్టి నీళ్ళు పోశాడండి ఈ వేళ"


"బీచిలో నిశ్శబ్దంగా ప్రశాంతంగా ఉంటుంది"

"మా యింట లక్షవత్తులనోము చేసుకొంటున్నాము"

'మొన్న కోటి లింగాల దర్శనం చేసుకొచ్చాము"



గాలిబ్ రాసిన ఉత్తరాలు



11

23 మార్చి 1853

హరీ!

అమిత దుఃఖంతో నేను నీకీ ఉత్తరం వ్రాస్తున్నాను. దీనికి సమాధానం తిరుగు టపాలో వ్రాయి.

నిన్న భరత్‌పూరు రాజు చనిపోయినట్లు విన్నాను. ఎంత నిజమో తెలియదు. దగ్గరగా వున్న నీకు నిజం తెలియవచ్చును కనుక నాకు వెంటనే ఇందులో నిజా నిజాలు తెలియచెయ్యి.

జానీజీ నువ్వు అదే ప్రదేశంలోకి చెందినవారు. ఇంగ్లీషు ప్రభుత్వం క్రొత్త న్యాయసూత్రం ప్రకారం పిల్లలు మైనర్లయితే వాళ్లే పరిపాలించి పెద్దయినాక అధికారం యిస్తారట. ఇలాంటి నిర్భాగ్యకాలంలో నాకు ఏ ఆశా మిగలటం లేదు. కానీ జానీ సాహెబ్ వుంటే ఫరవాలేదు. ఏం చెయ్యాలో తెలియటం లేదు. భరత్‌పూర్ రాణీకి ఏజెంటుకీ పడుతుందో లేదో తెలియదు. ఏది ఏమైనా రాజ్యం ఇంగ్లీషువాళ్ళ చేతుల్లో పడిపోయింది. నీవూ ప్రస్తుతం ఏదీ అంటించుకోని నిరపేక్షుడివయినావు ఇకముందు అలావుండకు....నా కోసం అయినా అధికార్లతో పరిచయం పెంచుకో.

జానీజీ భరత్‌పూర్ వస్తే కాస్త చెప్పు. ఆయన అసలెక్కడ వున్నాడు? నా యందు దయవుంచి వివరాలు తెలియచేయి. అంతవరకూ చాలా ఆందోళనపడుతూ ఉంటానని నీకు తెలుసు—ఈ ఉత్తరం బజార్లోనే వ్రాసి పంపించాను. నీవూ వెంటనే వ్రాయి. ఇక ఈ స్థితిలో మరేం వ్రాయలేను. వెంటనే జవాబు వ్రాయి.

అసదుల్లా.

అనువాదం... లత

12

5 ఏప్రిల్ 1853

హరీ !

ఈ రోజు మంగళవారం మూడవ ఝామున నీ ఉత్తరం మున్షి ఉత్తరం, బాబూ సాహెబ్ ఉత్తరంలోని ఒక వార్తకి ఖంగారు పడ్డాను. ఎవరిదో ఉత్తరానికి వ్యతిరేకంగా వ్రాయమని అన్నాడు. అదేమిటో తెలియటం లేదు. నాలుగుకే వెళతానని ఇంకా ఆయన బయలుదేరకుండా ఉన్నాడా? ఆ ఉత్తరం ఎవరికి పంపను ? నా దగ్గరే ఉంచుకొని ఆయన తిరిగివచ్చాక పంపుతాను. అదేంలేదు అదొక రకం అర్జీ.

ఏమిటండీ మరో కవి జైపూర్ సర్కార్‌లో ప్రయత్నిస్తున్నాడు మనం కూడా ప్రయత్నించమని. జానీజీ జైపూర్‌లోనే ఉంటారట. అందుకే బాబూ సాహెబ్ అలా వ్రాసి వుంటాడు.

నాకూ విసుగ్గా వుంది. చిన్న విషయంకోసం సత్వాన్నీ పోగొట్టుకోనా ?

జానీజీ అంటే గౌరవం ఏర్పడింది కాని నా అనుమానాలు నాకూ ఉన్నాయి. నేను సరాసరి అర్జీ పెట్టటం ఏం మర్యాద ? నాకేం తోచటం లేదు....నీగజల్ అందు కున్నాను. ఆలస్యంగా తిరిగి పంపితే ఖంగారు పడకు.

అసదుల్లా.

13

2 మే 1853

భాయీ !

నీవు నాకు ఏ వంద రూపాయిలో తిండికి ఏర్పాటు చేస్తే ఇరవై రూపాయలు కేవలం నీ ఉత్తరాలకే ఖర్చు పెట్టి ఉండేవాడిని. నేను ఢిల్లీ డిప్యూటీ కలెక్టరునో కంపెనీ వకీల్నో అయితే తీరిక ఉండేదికాదు గాని ప్రస్తుతం పేద కవిని కనుక తీరికగా వున్నాను. ఏమీ చింతపడటం లేదు.

ఇంగ్లీషు గవర్నమెంటు వారు నా యందు దయయుంచి జూన్ నుంచే అయిదు రూపాయయిలు పింఛను ఏర్పరిచారు. ధన్యుడను.

బాబూసాహెబ్ ఉత్తరం చేరింది—ఉత్తరం ఆలస్యంగా వ్రాసినందుకు

సిగ్గు పడ్డుతున్నారట—రెండు రోజుల ముందు నా ప్రాణం పోయినా వ్రాసి ఉండేవాడిని కాను....కాని రాజు చనిపోయాడు. అదే నా ఖర్మ. జైపూర్ నుంచి రేపు కాస్త డబ్బు అందపచ్చును.

అసదుల్లా.

14

భాయీ !

పత్రికలో రాణీగారు పోయినట్లు చూశాను. నిన్న ఉత్తరం అందుకున్నాను. రాణీ చంపబడ్డది. ఇహ రాజ్యం గతి ఏమిటో—పసివాళ్ళు కూడా చంపబడరు గదా ?

వైద్యనాథ్ రాజ్యాన్ని ఏం చేస్తాడో మరి ? అతనికి బాబూ సాహెబ్ పేరు కూడా తెలిసి ఉండదు. అయినా మన పనులు జరుగుతాయనే ఆగపోయింది—ఇహ జయపూర్ గురించి ఆశే లేదు.

ఇదివరకు ఎండిన చెట్టులాటి ఆశైనా ఉండేది. ఇప్పుడదీ కొట్టివేశాను. పసిరాజు ఏమవుతాడో తెలియదు.

ఏదో కొంచెము పింఛను ఇస్తారని బాబూ సాహెబ్ ఆశ—నాకు ఏ ఆనందం లేదు—కాని ఆయిదు వందల రూపాయలు ఇస్తారని విన్నాక హోలీ రోజున ఆనంద పడ్డట్లు పడ్డాను. రెండు వందలు బాబూ సాహెబ్ పంపారు. మీర్ ఖాసిమ్ నా స్నేహితుడు. అతని పేర నాకు ఉత్తరం వచ్చింది. వచ్చి తీసికెడితే బాగుండును. చూడనయినా చూద్దును.

అసదుల్లా.

15

5 జూన్ 1853

చాలా విచిత్రం. అయిదు వందల రూపాయలకి హుండీ వచ్చింది. 28 రూపాయలు లెక్కతేల నందున నా డబ్బునుంచి పంపుతాను.

నా డబ్బు నుంచి నీకు పంపుతాను దిగులుపడకు యాత్రికుడా అని వ్రాశాను.

చూడు భాయీ ఆ డబ్బు ఇంకా రాలేదు. అప్పుల వాళ్ళందరికీ ఆ హుండీ వస్తుందని చెప్పాను. వాళ్లు నన్ను హింస పెడుతున్నారు. సిగ్గుచేత బాబూ సాహెబ్‌కి

ఏమీ వ్రాయలేను అతన్ని చింతపడవద్దను నాలుగో నూరు ఎలాగా అని అతను సిగ్గు పడుతున్నాడట పోనీ కాస్త డబ్బు తగ్గితే ఫరవాలేదు—కాని అతని దగ్గర నుంచి ఏ ఉత్తరమూ లేదు ఎక్కడున్నాడో ఏమో

విసిగి నీకు వ్రాస్తున్నాను సమాధానం వ్రాయి

అసదుల్లా

16

8 జూన్ 1853

నీ క్షేమ సమాచారాలు తెలిసాయి—గజల్ మాత్రం ఆట్టే శ్రమలేకుండా వ్రాసినట్లు తోస్తోంది—విషయం ఉన్నతంగా లేకపోయినా చదివిస్తోంది

ఐయవ్వార్ నుంచి రెండు వేలు వస్తే అప్పులు తీరితాయి ఇంకో నాలుగేళ్ళు బ్రతికితే అంతే అప్పు చేసి వచ్చేవాడిని ఇప్పటి నా అప్పులన్నీ కలసి పదహారు వందలు వుంటాయి బాబూ సాహెబ్ డబ్బు ఇంగ్లీషువాడు పట్టుకుపోతాడు గనుక ఆశ లేదు

ఇప్పుడిక అప్పులు ఎగవేస్తే మర్యాదకాదు ఆఖరికి మీ హిందూ ధర్మం ప్రకారం కూడా బాబూ సాహెబ్ ఉత్తరాలు పంపించాను బహుశా హుండీ వస్తుందనే ఆశతో ఉన్నాను

అసదుల్లా

17

25 జూన్ 1853

భాయీ!

నీకు ఉత్తరం వ్రాసిన మూడో రోజున అయిదు వందల హుండీ వచ్చింది—ఆరు రోజుల వరకూ ఆగలేక ఏభయి రూపాయిలు తక్కువకి హుండీ అమ్మి అప్పులు తీర్చాను

ఇప్పుడు నా దగ్గర ఉన్న ఆస్తి సర్వం ఏమిటంటే పెట్టెలో నాలుగు సీసాలు ద్రాక్ష సారాయి ఎదురుగా మూడు సీసాలు ద్రాక్ష సారాయి నలభై ఏడు రూపాయలు ఉన్నాయి

మీర్ ఖాసిమ్ ఉత్తరం యిచ్చావా? నే నతనికి ఉత్తరం వ్రాస్తాను. బాబూ సాహెబ్ ఏమయినట్లు? వస్తే వెంటనే చూచిరా,

అసదుల్లా.

18

21 ఆగష్టు 1853


భాయీ :

నీ కవిత్వాన్ని నే నెప్పుడూ గౌరవిస్తున్నాను—నీకు నీ సుఖ విశ్రాంతుల నుంచి విరామం దొరుకుతున్నదా? నీ రెండు కవితలూ అంత్యానుప్రాసాల అందం తోటి అద్భుతింగా ఉన్నాయి. అయినా వ్రాసిన వాటిని ఒకటి రెండు సార్లు చూస్తూ వుండు.

ఢిల్లీ నుంచి సికింద్రాబాద్ ఉత్తరం పంపి అక్కడి నుంచి ఆగ్రా పంపటం అనేది హాతింతాయి నేనూ తప్ప మరెవ్వరూ చెయ్యరు, అల్లా నిన్ను చల్లగా చూస్తాడు. నా మాటలకు నవ్వకు. జానీజీ గురించి దిగులుగా ఉంది. ఓ ఉత్తరం వ్రాసి చూద్దామా అని ఉంది. అతనెక్కడున్నదీ నీకూ తెలిసినట్టు లేదు. అజ్మీరులో ఉన్నా గాని ఉత్తరాలు చేరనీయరు గదా? ఎప్పుడు బయలుదేరుతాడో భగవంతుడికి తెలియాలి. భరత్‌పూర్‌లో అతని చుట్టా లెవరయినా నీకు తెలిస్తే అతని ఆనుపానులు తెలుసుకొని వ్రాయి.

అబ్దుల్ లతీఫ్—మున్షీ—యిద్దరూ అలీఘర్ చేరారు. నిన్న వాళ్ళ నుంచి ఉత్తరం వచ్చింది.

అసదుల్లా.




రెమీ
శాండల్ టాల్క్
నవోత్సాహం చేకూర్చి
రోజంతా ఉల్లాసంగా వుంచగలదు
Remy
SANDAL
family
talc
REMY PERFUMES
INDIA
Remy
SANDAL
talc

పనికిరాని పరిజ్ఞానం

భూమ్మీదగల సముద్రాలలో కెల్లా అతి పెద్ద సముద్రం—6,29,86,000 మైళ్ళ విస్తర్ణము, 5,35,410 అడుగుల లోతుగల పసిఫిక్ మహా సముద్రం.

అతి చిన్న సముద్రం 11,42,000 చ॥ మైళ్ళ విస్తీర్ణము, 14,43,561 అ॥ లోతుగల మెడిటరేనియన్ సముద్రం.

* * *

ప్రపంచంలో కెల్లా పెద్ద గ్రంథాలయము రష్యాలో ఉంది. అదే 'లెనిన్ స్టేట్ లైబ్రరీ' ఇందులో 1,10,00,000 [ఒక కోటి పది లక్షలు] గ్రంథాలు ఉన్నాయి.

* * *

ఇంటర్వ్యూలలో ముఖ్య భాగమైన 'రాంటలెజెన్స్ టస్ట్' మొట్ట మొదట బైనట్ అనే వ్యక్తిచే కనిపెట్టబడింది.

* * * *

సురక్షితమైన మంగలి కత్తి [సేఫ్టీ రేజర్]ని కనిపెట్టిన వ్యక్తి పేరు "గిల్లెట్"

* * * *

సేకరణ : ఎం. రామారావ్.

సైన్స్ కాంగ్రెస్ సాయంత్రం

"హాలో ప్రొఫెసర్, హౌడు యు డూ. మా యూనివర్శిటీలో ఎగ్జామినర్ల పానెల్లో నీ పేరు ఇరికించేశాను. బై ది బై, నా థానె సెలా ఉన్నాయక్కడ? ఎక్స్టెన్షన్ లెక్చర్లేవన్నా అరేంజ్ చెయ్యగలవా అక్కడ?

అరె భాయ్, మర్చిపోయా, నా స్టూడెంటొకడికి డాక్టరేటిప్పించాలి అర్జంటుగా వీడే నా మొదటి స్టూడెంటు వీడికి డాక్టరేట్ రాన్దే నన్నిలా లీడర్ గానే వుంచేస్తారు. ఏదో తంటాలుపడి సృష్టించానో థీసిస్, మనలో మనకు దాపరికాలెందుకు! గిట్టని వాడెవడో అన్నాడట దీన్ని "Sinthesis" అని.

కావచ్చు, బాబూ, త్వరగా చూసి పంపు నీ రిపోర్ట్ అఫ్ కోర్స్! నిన్నింత అడగక్కర్లేదు. ఐ నో యూ విల్ డూ ది నీడ్ ఫుల్. ఓ. కె. రేపు కల్సుకొందాం. గుడ్ నైట్!"

యం. శ్రీధరమూర్తి.

సౌందర్యము మరియు తాజాదనపు భావన...సింథాల్ సబ్బుతో





మీ కోసము...అపూర్వమైన సౌందర్యము,

రోజంతా తాజాదనము..

రెండు విధములుగా పనిచేసే సింథాల్ సబ్బుతో

సింథాల్‌లో ప్రపంచములో

కెల్ల ఎంతో బాగుగా పనిచేసే క్రిమినాశిని జి-11

(హెక్సాక్లోరోఫేన్) ఉంది.

జి-11 గల సింథాల్ మాత్రమే

మిమ్మల్ని అందముగా

తాజాగా ఉంచగలదు.

సింథాల్ నిజంగా దుర్గంధ నివారిణి సబ్బు

Interpub/ CS/20A TL

రాక్షసీ! నీ పేరు రాజకీయమా? వర్ధిల్లు!

"ఏవీ లేరేం ఖంగారు పడక్కర్లేదు. అజీర్ణము మామూలు వ్యాధే. తిమ్మాపురంలో ఈ వ్యాధి అతి మామూలు. నన్నడిగితే సగానికి సగం మంది తిన్నది అరక్క బాధ పడుతుంటే సరిగ్గా అంత మందీ తిండిలేక బాధపడుతున్నారు ఈ వూళ్ళో!" అన్నాడు డాక్టరు.

ఆ మాట విని సీతాపతి పక పకా నవ్వేసేడు.

"చూస్తుంటే మీరూ నాయకులై పోయేట్టున్నారు,"

"జోకా?"

"నన్ను తక్కువగా అంచనా వేయకండి మరి. మీరు నా నాడి చూచి వ్యాధి నిర్ణయం ఎలా చేస్తారో, నేను రాజకీయ నాడి చూచి రాజకీయ వ్యాధి నిర్ణయిస్తాను. నేను రాజకీయ డాక్టర్నండి బాబు. ఎంతయినా కనకంగారి అల్లుడ్ని కదా:"

"మంచి జోకే!"

"నా వ్యాధి కూడా మంచి జోకే మరి, కుర్రవాడ్ని. రాళ్ళు తిని జీర్ణం చేసుకునే వయస్సా? మరి నా కెందుకొస్తుందండి ఆ దిక్కుమాలిన రోగం? ఇట్లాంటి వ్యాధులు మావకీ, మన ఎక్స్ ప్రభువు శ్రీ రామదాసుగారికీ రావాలిగానీ నాకు రావడం జోక్కాదూ? ఆ వ్యాధికి నేనేపాటి వాడిని చెప్పండి?"

"అన్నట్టు సీతాపతి బాబూ, రామదాసు గారు రాజీనామా ఎందుకు చేసేరో మీకేమయినా వివరాలు తెలుసా?"

"అడక్కండి, అదంతా డిప్లొమసీ. సీజరుగాడికి రాజ్యాభిషేకం చేస్తామని కిరీటాన్నిస్తే వాడేం చేశాడో తెలుసాండి? వద్దంటే వద్దని మూడుసార్లు ఫోజు కొట్టేడు. అప్పటి ప్రజలు పిచ్చి వెధవలు కనుక బతిమాలి, బామాలి నాలుగో తడవ వాడి నెత్తిన కిరీటం వుంచేరు. అయ్యా!

•ఆదివిష్ణు•

ఇక్కడ సీనేమిటయిందంటే దాసుగారు కూడా పోజు కోసం రాజీనామా యిస్తే, ఇదే గొప్ప ఛాన్సని వెనకున్న యావగాళ్ళు కిరీటాన్ని లాక్కుని దాసుగారికి 'గోవిందా' కొట్టేరు. గొప్ప పిటింగ్సు లేండి. లోక నాధంగారు ప్రభువూ, మావ ఉపప్రభువూ అయ్యేందుకు ఇంతకంటె ఛాన్సెక్కడ ఏడ్చింది? అంచేత దాసుగారి డిప్లొమసి మన్ను కొట్టుకు పోయింది. పొలిటిక్సండి బాబూ గొప్ప ట్రిక్స్. అడక్కండి మరి" అన్నాడు సీతాపతి.

ఇంత కధా విన్న డాక్టరు బాబుకి ఉత్సాహం పొంగి వచ్చి, ఆయన మరో కధ చెప్పేడు——

"పొలిటిక్సంటే గుర్తు కొచ్చింది. మునుపేం జరిగిందో తెలుసా? ఈ దాసు గారికి గుండె జబ్బనీ, క్షణమో, అర క్షణమో అన్నట్టుంది వ్యవహారమనీ ఖబు రొచ్చింది."

"అవునవును. కానీ, మీరు ఆయన్ని రక్షించేరుగా!"

"అక్కడే వుంది ట్రిక్కు. గాడిద కొడుకు గుండ్రాయిలా వున్నాడండిబాబూ! అదంతా నటన. నన్నూ నటించమని ఖబు రంపేడు. ఛస్తానా, నటించేను. బాబూ! అప్పుడక్కడ జరిగిన సీను ఇవాళ గుర్తు కొస్తుంటే రామ రామ తడి గుడ్డలతో గొంతులు కోసేసేరు కదండి. అదుగో, అ సీనులోనేగా లోకనాధం గారికి ఉప ప్రభువు ప్రకటించేరు. లేకపోతే, ఈ లోక నాధంగారు కత్తి దింపేవారేనా?"

ఆ ఉదంతం విపీ వినటంతోటే సీతా పతితోపాటు అక్కడున్న నలుగు రైదు గురు పౌరులు ముక్కుల మీద వేళ్ళేసు కుని ఎంతో ఆశ్చర్యపోయారు. 'రామ రామ ఎన్నెన్ని రహస్యాలు వింటున్నాం' అని గూడా అనుకున్నారు. నోరు ఇంత దారుణంగా జారడంవల్ల, తన వృత్తిని శంకించి తన నెక్కడ దెబ్బ తీస్తారోనని డాక్టరు భయపడి, వెంటనే ప్లేటు మార్చి చాలా అనునయంగా అన్నాడు.

"మరో డాక్టరూ, మరో డాక్టరూ వస్తే గొప్పగా వుండదని ఇంత ప్రాక్టీసూ. పనితనం వున్న నన్నే ఆడించేరు దాసు గారు. ఏం చేస్తాను చెప్పండి, ఎంత పెద్ద డాక్టర్నయినా దాసుగార్ని ఎదిరించి ఈ వూళ్ళో ఎలా బతగ్గలను? అంచేత వప్పు కున్నాను."

వాతావరణం అనుకూలంగా నడవ డంతో సీతాపతి (చొరవగా) అక్కడున్న పెద్దలూ, డాక్టర్‌తో అన్నారు——

"చూసేరా, చూసేరా: ఎంత ఘోరమో ఎంత నీచమో విన్నారా? ఇవన్నీ గమ నించే ఈ దరిద్రగొట్టు రాజకీయ దెయ్యా లకి నేనో మందు కనిపెట్టాను. చెప్పా నుగా నేను రాజకీయ డాక్టర్నని."

"ఏమిటండీ అది?" అడిగేడొక బద్ధకస్తుడు'

"మనవి చేస్తాను! అంతా నింపాదిగా మనవి చేస్తాను. ముందు దీనికి వప్పు

కోంకి—ప్రజాసేవ చేస్తామనేగా ఎన్ని కల్లో ఇంతింత మంది గూండాలు పోటీలు పడి మనల్ని మోసం చేస్తుంది?''

''అవును,'' అన్నాడు రెండో బద్ధ కస్తుడూ, పెద్దమనిషీను.

''ప్రజాసేవంటే ఏమిటి? మనిళ్ళల్లో వాళ్ళొచ్చి వెట్టి చాకిరీ చేయడం కాదని నేనూ వప్పుకుంటాను. మనందరికీ ఉప యోగపడే అవసరా లేమిటో గమనించి, వాటిని మనందరి అందుబాటులో వుండే యేర్పాటు చేయడమే ప్రజాసేవ! వప్పు కున్నారా? ఉదాహరణకి రోడ్లు వేయిం చుట, వీధుల్లో దీపాలూ, కొళాయిలూ ఏర్పాటు చేయుట వగైరా వగైరా. బోరు కొడితే చెప్పండి సార్, ఆపేస్తాను. థేంక్స్....అయితే వినండింక. రేపొచ్చే ఎన్నికల్లో మీ వార్డులో పోటీ చేసే అభ్య ర్థుల్ని నిలబెట్టి, వాళ్ళ మొహాన్న అడ గండి-'మీలో నువ్వు గెలిస్తే మాకేం చేస్తావని? వాడొక కథ చెబుతాడు. రోడ్లూ, పంపులూ, లైట్లూ అంటాడు. అది మామూలే. అన్నీ వినండి. విన్న తర్వాత మరో అభ్యర్థిని అడగండి-అతని కథే మిటో? పౌరుషం పొంగి వాడు మరికొన్ని అదనమైన ఏర్పాట్లు చెబుతాడు. అదీ వినండి. తర్వాత మనమేం చెయ్యాలంటే జాగ్రత్తగా వినండి సార్. 'అయ్యరూ మా ఓట్లన్నీ మీలో ఒక్కరికే వేస్తాంగాని, మా మనవి ఆలకించండి. ఇదిగో ఈ రోడ్డుకీ, దీపాలకీ వగైరాలకు ఒక పది వేల రూపాయలు ఖర్చు అవుతుందని మేము అంచనా వేశాం. రేపొద్దున మీలో ఒకరు ఎన్నికయితే, మీరన్నట్టు యింత డబ్బునీ ప్రభుత్వం దగ్గర పుచ్చుకుని ఇవన్నీ చేయించాలిగదా? అవునా? మీ రప్పుడు చేయించగలరో చేయలేరో మాకు అనవసరం. ఇవాళ ఆ పదివేల రూపా యిలూ మా దగ్గర డిపాజిట్ చేయండి. మా సమస్తమైన వాళ్ళ ఓట్లూ మీకే వేస్తాం. ఆ తర్వాత మీరు ఎన్నికలముందు సెలవిచ్చిన విధంగా మా పనులు చేయించ గలిగితే మీరు డిపాజిట్ చేసిన పదివేలూ మీకు నిక్షేపంగా చేరతాయి. లేదూ మీ డిపాజిట్ సొమ్ముతో మాపనులన్నీ మేము చేయించుకుంటాం. మా క్కావలసింది మీరు గాఢంగా ఆశిస్తున్న ప్రజాసేవయే. మీకు శక్తివుంటే ప్రభుత్వం చేత చేయి స్తారు. లేదూ-మీ చేతి చమురుతో ప్రజా సేవ చేసి ధన్యులవుతారు. అంతేగాని బాబులూ. మీ మీ కట్టు కథలూ, తడి గుడ్డలూ, బోడి లిటిగేషన్‌లతో పని లేదని గట్టిగా మాటాడి చూడండి.తిమ్మాపురంలో ఎన్నికలంటూ అస్సలు జరగనే జరగవు. అయిదూ, పదీ యిచ్చి మనుషుల్ని కొను క్కోవటం తెలుసుగాని, హామీ యిచ్చిన ప్రజావసరాలు తీర్చగల దమ్ములెక్కడివి ఈ పాలకులకు? ఏమంటారు? అయ్యో, యిదండి బాబూ రాజకీయం. దీని దుంప తెంచడానికి నాలాటి వాడొకడుండి వాడి వెనక కొందరు నిలబడితే ఇక చెప్ప

నేల?''

డాక్టరుతోబాటు అక్కడున్న మనుష లంతా సీతాపతి వాగ్ధాటికీ, అతని తెలివికీ మురిసిపోయి 'అవునని' తలలూపేరు.

ఇప్పుడు మరో మనిషి మరో చిట్కా చెప్పడానికి ఉద్యుక్తుడయ్యేడు—

• • •

సుమతి డాక్టరు కోసం వీధిలోకి వచ్చింది.

అంత వీధిలోకి రాగానే సుమతి మొట్ట మొదట సిగ్గు పడింది. ఆ తర్వాత గుండె కొట్టుకోడం ఎక్కువై భయపడింది. ఇంత వీధిలో ఎవరు ఏది మాట్లాడినా, అది తన గురించేనని భ్రమపడి వణికిపోతోంది.

అయినా డాక్టరు కోసం నడుస్తూనే వుంది.

తలొంచుకుని నడుస్తున్నా చుట్టు పక్కల గమనిస్తూ, భయపడిన లేడి పిల్లలా ఒక్కోచోట నడక వేగం పెరుగుతూ, కాళ్లల్లో వణుకు పుట్టుకురాగా తప్పటడుగులు వేస్తూ, గుండెల్ని చేత్తో పట్టుకున్న విధంగా అంత భారంగా నడుస్తూనే వుంది.

ఆ పిల్ల వీధి మొహం చూచి చాలా కాలమైపోయింది. ఇంట్లో మంచానపడ్డ తల్లికి వ్యాధేమిటో డాక్టర్లు ఖచ్చితంగా చెప్పలేకపోయేరుగాని సుమతి మాత్రం సులువుగా గ్రహించింది.

గ్రహించిందేగాని ఆ వ్యాధి నివారణ నిమిత్తం మందేమిటో తెలీక అల్లాడి పోతోంది.

ఇవాళ ఆ తల్లి పరిస్థితి మరింత దారుణంకాగా, డాక్టరు కొరకు సుమతి వీధిని పడక తప్పలేదు.

ఇవాళ ఆ తల్లి స్పృహ తప్పిపోయే ముందు మళ్ళా తనతో ఆ వేడుకోలే చేసుకుంది. సుమతిని దగ్గరకు పిలిచి చేతులు పట్టుకుని ప్రాధేయపడి అన్నది—

'అమ్మడూ, నీకు అన్యాయమే జరిగి పోయింది. నిజమే-అయినా బతుకు. నిండా నూరేళ్ళు బతుకు అమ్మడూ, బతుకు. అలాగే పరాభవాన్ని సహించి బతుక

● మహిళా మండలినుంచి నురగలు గ్రక్కుతూ సరాసరి వంట గదిలోకి పరుగెత్తుకొచ్చాడో భర్త.

''ఏమేవ్.... మొట్టమొదటిసారిగా మహిళామండలికి నిన్ను అధ్యక్షురాలిగా ఎన్నుకొన్నారు.'' అత్యంత ఆనందంతో తెచ్చిన వార్త చెప్పాడు భార్యతో.

ఆమె మారు మాటాడకుండా గరిటెను భర్త చేతిలో పెట్టింది. అర్థంకా అయోమయంగా చూశాడు.

''జాగ్రత్తగా వంటచేస్కుకోవటం అలవాటు చేసుకోండి....'' అంటూనే వయ్యారంగా నడిచి వెళ్ళిపోయింది.

— వ్యాస్‌చంద్

ఎవరేమన్నా, నీ మనసెంత గాయ పడు తున్నా నా కోసం....నా కోసమే బతుకు. అంతేగాని అమ్మడూ నువ్వేదయినా అఘా యిత్యం చేసుకుంటే, నా గతేంగాను? నువ్వు బతికి నన్ను బతికించు తల్లీ!.... అలా అని మాటివ్వు.'

అంతకంటె ఒక ఆడది ఒక తల్లి ఏమంటుంది?

దీనికి తగ్గట్లు ఆ చుట్టుపక్కల వాళ్ళకి సుమతి కధ తెలీడంతో బయటపడి అక్కడ పోయినా, తల్లి, కూతుళ్ళని గుచ్చి గుచ్చి చూస్తూ, ఆ చూపుల్తో ఇద్దరినీ భయపెట్టే స్తున్నారు.

పల్లీ ఆ చూపుల కివేళ అవకాశ మిచ్చింది సుమతి. అందుచేత ఆ పిల్ల కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయి.

ఈ పాడు బతుకుని ఏ సముద్రంలోనో దూకి పూర్తి చేసుకుందామనుకున్న ప్రతి తడవా తల్లి దైన్య స్థితి జ్ఞాపకం వచ్చి, ఆ ప్రయత్నాలను విరమించుకోడం మామూలై పోయింది సుమతికి. తల్లి బ్రతికినన్నాళ్లూ (ఇంకెంత కాలం? దగ్గర పడిందిగదా) తనూ బతికి, ఆ తల్లి కన్ను మూసిన క్షణమే తనూ చావాలని చివరి నిర్ణయంగా అనుకుంది సుమతి.

ఇదుగో....అందుకే....ఈ తల్లి బతు కెన్నాళ్ళో సరిగ్గా తేల్చి చెప్పమని.... డాక్టర్ని అడిగేందుకు వీధిని పడక తప్పింది కాదు. అంతవరకూ ఈ అవమానం భరిం చక తప్పదు.

ఈ డాక్టరొకడు. రోజూ తల్లికి మందు కొచ్చే ప్రయత్నమే చేస్తాడుగానీ, క్షణంలో చంపే వైద్యం చేయడం లేదు. ఎన్నా ళ్ళిలా ఒకరి కొకరు సానుభూతి తెలుపు కుంటూ బతకాలని దేవుడు రాసేడో.

ఇవాళ సుమతికి గట్టి నమ్మకంగా వుంది. ఇవాల్టితో తల్లి చరిత్ర ముగిస్తే- రేపు తన కధ........

డాక్టరు డిస్పెన్సరీలో నవ్వులు వినిపి స్తున్నాయి.

ఈ మధ్య జన సముదాయాన్నిచూచినా నవ్వులు విన్నా సుమతికి భయంగా, బాధగా రోతగా వుంటోంది.

ఈ డాక్టరు తగ్గ ఢాక్టరే. ప్రాక్టీసు మామూలుగా వున్నా రోజు రోజుకీ యీ డిస్పెన్సరీ క్లబ్బు రూపాన్ని పొందు తోంది. తిమ్మాపురంలో మరెక్కడా చోటు లేనట్టు, తోచని మహాశయులంతా యిక్కడకు చేరడ మేమిటి?


'ఈ డాక్టరు దగ్గరకొచ్చే రోగులకు రోగాలుండవు. ఉన్నా, అవి తోచనిరోగాలే తప్పించి ప్రమాదకరమైన రోగాలు కావు' అనుకొంది సుమతి. శరీరం నిండా కొంగు కప్పుకొని లోపలికి అడుగు పెట్టింది.

రక్కున నవ్వు లాగిపోయేయి.

సుమతికి ఈ మార్పు భయంగావుంది.

తలెత్తకుండానే అడుగులు లెక్క పెట్టుకొంటోంది.

వెంటనే సీతాపతి గొంతు పసిగట్టు కలిగింది.



"పదండి సార్స్. వెళ్ళిపోదాం పదండి మన రోగాలు తణిఖీ చేసేరు డాక్టరుబాబు. ఇక ఇప్పుడు వారు తణిఖీ చేయబోయేవి మాయదారి రోగాలు. వళ్ళు తిమ్మిరెక్కిపోయి, కళ్ళు మూసుకుపోయి, ప్రేమ గోతుల్లోపడి బతుకు పాడు చేసుకొన్న హై క్లాస్ రోగాలు. మనం చూడకూడదీ రొంపి. రండి రండి పోదాం.

డాక్టరేమని హెచ్చరించేదోగాని ఆ పైన యింక మాటాడలేదు సీతాపతి. అందరూ తలో దోవా తప్పుకొన్నారు. ఆ డిస్పెన్సరీని ఖాళీచేసి వెళ్లి పోయేరు.

డాక్టరు ముందు శోక దేవతలా నించున్న సుమతి ఒక్క అక్షరం గూడా మాట్లాడలేక పోయింది.

"అమ్మగారికెలా వుందమ్మా?" అడిగాడు డాక్టరు.

"వచ్చి, దయచేసి వెంటనే వచ్చి, అమ్మని చూచి మీరే చెప్పండి" అన్నది సుమతి.

డాక్టరు మరి నోరెత్తకుండా సరంజామాతో సిద్ధమై డిస్పెన్సరీ వదిలేడు.

డాక్టర్ని వెంటబెట్టు కొచ్చిన సుమతి గుమ్మంలో నించున్న వ్యక్తిని చూచి తన కళ్ళని తానే నమ్మలేక పోయింది.

డాక్టరు ఇంట్లోకి వెళ్ళబోయేడు.

గుమ్మంలో నిలబడ్డ చిరంజీవి సుమతిని కళ్ళార్పకుండా చూస్తున్నాడు. సుమతికిది కలా, నిజమా అన్నట్టుంది. ఏదో మాటాడాలని ప్రయత్నించింది. గొంతులో గుండె నిలిచి పోయింది. పెదాలు వణికేయేగాని మాట రాలేదు. కళ్ళల్లో మొదట ఆశ్చర్యం నిలిచింది. ఆ పిదప ఆనందం తొణికిసలాడింది. నోటి నుంచి రాని మాటల్ని కళ్ళప్పగించింది. అనబోయే మాటనీ, ఆ భావాన్నీ కన్నీళ్ళు అందు

కొన్నాయి. చూపుకి కన్నీళ్ళు అడ్డం రావడంవల్ల చిరంజీవి కనుపించటం మానే సేడు.

మనిషి మొత్తాన్నీ పరవశత్వం కుదపగా సుమతి కదిలి పోయింది. వళ్ళు తూలింది. నిలబడ్డ చోటనే కుప్పలా కూలి పోతుండగా, అతి జాగ్రత్తగా ఆమెను ఆదుకొన్నాడు చిరంజీవి. అతని గుండెలకు ఆమెను హత్తుకొని అన్నాడతను—

"నన్ను క్షమించు."

అందుచేత—

సుమతీ, సుమతి తల్లి ఏ డాక్టరు సాయం లేకుండానే, ఏ మందూ వాడకుండానే బతికిపోయేరు.

14

పరీక్షలు రెండు రోజుల్లో పూర్తవుతాయనగా ఒక ఆదివారంనాటి మధ్యాహ్నం గదిలో మడత మంచంమీద పడుకొని సిరిపల్లెలో వున్నవాళ్ళక్క ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్నాడు ప్రసాదం.

చాలాసేపట్నుంచి అతని వాలకాన్ని గమనిస్తోన్న రవి యింకా మౌనంగావుండ లేక అడిగేడు.

"ఏమిటి ఆలోచిస్తున్నావు? సీతక్క గురించేనా?"

ప్రసాదం తలూపేడు.

"సీతక్కకొచ్చిన భయమేం లేదు. నా మాట విని పిచ్చి పిచ్చి ఆలోచనలు కట్టిపెట్టి పుస్తకం పుచ్చుకో. రెండు రోజులు...ఈ రెండు రోజులూ గడిస్తే మన ప్రాణాల పాలిట గండం గడిచినట్టు లెఖ. మూడో నాటికల్లా సీతక్క దగ్గర రెక్కలు కట్టుకు వాలు. నా మాట విని ముందు పుస్తకం తీయి."

ప్రసాదం రవివేపు కొంచెంసేపు చూచి తల దించుకున్నాడు.

గత ఆరు నెలలుగా అక్క మొహంలో నేను కొన్ని నీడలు చూస్తున్నాను. మొన్న నేను వెళ్ళినప్పుడు పూర్తిగా మారిపోయింది అక్క. నేనక్కడ వున్నరోజంతా అక్కతో సరదాగా గడుపుదామనుకున్నానా? వీల్లేకపోయింది. ఏదో పరాకు. వుండీ వుడిగీ కన్నీళ్ళు, కారణం అడిగితే చెప్పదు. మనిషి మంచం దిగి నేలమీద అడుగు పెట్టలేదు. నే నొచ్చేస్తున్నప్పుడు రవీ-అక్క నన్ను దగ్గిర తీసుకుని ఏడ్చిందోయ్. పాడు పరీక్షలు. ఈ పరీక్షలొచ్చిపడ్డాయి గనుక తప్పలేదుగానీ, లేకపోతే అక్క నా స్థితిలో వదిలి వచ్చే సమయమా యిది?" అన్నాడు ప్రసాదం దిగులుగా.

రవి కొంచెంసేపు ఆలోచించి అన్నాడు

"ఒక పని చేద్దాం. పరీక్షలయి పోవడముతోటే సిరిపల్లె వెళ్ళి సీతక్క నిక్కడికి తీసుకొద్దాం. ఇక్కడ మంచి మంచి డాక్టర్లున్నారు."

"అక్క ఎక్కడికీ రాదు. అక్క సంగతి నాకు బాగా తెలుసు."

"అలా అని వూరుకుంటారూ? బతిమాలో, భయపెట్టో తీసుకొస్తాంగాని ఆ

దిక్కుమాలిన పల్లెటూళ్లో వదిలేస్తామా? అవన్నీ నెంపాదిగా ఆలోచించవచ్చు - ముందు చదువు. అది ముఖ్యం.

కొంచెం సేపాగి ప్రసాదం అన్నాడు.

"ఇప్పుడు చదవాలని లేదు రవీ! రాత్రి అంతా కూచుని చదువుతాను. నాకేం ఫరవాలేదు. నే నీ పరీక్ష పాసవుతాను."

ఆ తర్వాత రవి ఏమీ మాట్లాడలేదు. ప్రసాదం అటు తిరిగి పడుక్కున్నాడు.

ఆ సాయింత్రం రవి బజారు వేపు వెడుతూ ప్రసాదాన్ని అడిగేడు—

"వస్తావా? రంగుల మేడ సెంటర్ వరకూ వెళ్దాం."

"నే రాలేను. నువ్వెళ్ళు" అన్నాడు ప్రసాదం.

రవి సంశయిస్తూ నించున్నాడక్కడే,

"నేను రాత్రికి చదువుకుంటానుగా. నా విషయం పట్టించుకోవద్దు, నువ్వెళ్ళి రా రవీ."

రవి అయిష్టంగానే ఆ గది విడిచి వెళ్ళేడు.

రవి వెళ్ళిఇంకా సేపటికి ప్రసాదం లేచి స్నానం ముగించేడు. తల దువ్వుకుంటుం డగా గుమ్మం దగ్గర చప్పుడైతే అటువేపు చూసేడు.

గుమ్మంలో రామదాసు నిలబడి వున్నారు.

ప్రసాదం కళ్ళింతవి చేసుకుని ఆశ్చ ర్యంగా చూసేడు. వాలు కుర్చీని గది మధ్యకి లాగి 'రండి' అన్నాడు ప్రసాదం.

రామదాసు లోపలి కొచ్చేరు.

"కూచోండి" అన్నాడు ప్రసాదం.

"చాలా సంతోషం. గుమ్మం నుంచే వెళ్ళిపొమ్మంటావేమో అనుకొన్నాను. గౌరవ ముంచేవు."

"అంత మాట నేనెందు కంటాను? ముందు కూచోండి" అన్నాడు ప్రసాదం.

రామదాసుకు వెన్ను చరిచినట్టయింది.

చెట్టుక్రింద వున్న జ్యోతిష్యుడు దగ్గరకు వెళ్ళాడొకాయన. చెయ్యి అందించాడు.

"ఓహోహో! ఏమి అదృష్టం....ఏమి అదృష్టం...." పావలా మరోచేత్తో అందుకుంటూ అన్నాడు జ్యోతిషులవారు.

"ఏమిటీ?" ఆతృతగా చూశాడతను.

"నువ్వు ఇరవై నాలుగు గంటలూ ఇంపాలా కారులో తిరుగుతూ వుండవలసిన యోగం...."

ఆ వ్యక్తి తెల్లముఖం వేశాడు.

"ఆనందించవలసింది పోయిచ్చి అలా అయిపోయావేమిటీ నాయనా?!"

"ఈ జన్మ డ్రైవరు ఉద్యోగంతో పోవలసిందేనన్నమాట....?!" నీరసించి పోయాడతను.

అయినా, వెంటనే సర్దుకున్నారు.

"నేను కూచోడానికి రాలేదు బాబూ. నీకేం అభ్యంతరం లేకపోతే, మనమలా నడుచుకుంటూ వెడదాం వస్తావా?"

నిజానికి ప్రసాదానికి వెళ్ళాలని లేక పోయినా, రామదాసు గారేదో పని మీద వచ్చినట్టు గమనించి ఆయనతో కలిసి వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు.

తలుపుకి తాళం వేసి రామదాసుగారి వెంట నడిచేడు ప్రసాదం. దార్లో రామదాసు మాట్లాడటం ప్రారంభించేడు.

"సుమతికీ, చిరంజీవికీ పెళ్ళి చేసేను"

"విన్నానండి, చాలా మంచి పని చేసేరు."

"పెళ్ళి చాలా సామాన్యంగా జరిగి పోయింది. ఎవర్నీ పిలవలేదు."

"అవునట."

"ఆస్థి మొత్తం సుమతిపేర్న రాయించేను,"

"ఆ విషయమూ విన్నానండి."

రామదాసు చాలా హాయిగా నివ్వేరు.

"అయితే నువ్వు అన్నీ విన్నావన్న మాట. ఇప్పుడు చెప్పు నాయనా! నేను మంచివాడినా లేక యింకా దొంగనేనా?"

ప్రసాదం ఏమీ జవాబివ్వలేదు.

"ఫర్లేదు నిర్భయంగా చెప్పు. నేనిప్పుడు పురప్రభువుని గూడా కాను. రాజీనామా యిచ్చేసేను గదా. గనుక సామాన్యుడ్ని. చాలా మందిలాగా అతి సామాన్యుడ్ని. కొన్ని మంచి పనులు చేస్తున్న మనిషిని అవునా?"

అప్పటికీ ప్రసాదం మాట్లాడలేదు.


రామదాసు మెల్లిగా నవ్వేసి అన్నారు.

"పదవిలో వున్నప్పుడు నేను దొంగనని నేనూ వప్పుకుంటాను. అందుచేత ఆ పదవి నొదిలి మంచివాడి నయ్యానోయ్ ప్రసాదం, పూర్తిగా మారిపోయేను. నేనిప్పుడు నా మేడలో వుండటం లేదు. ఆ మేడకి కొంచెం దూరంలో ఒక చిన్న కుటీరం కట్టుకుని దానిలో వుంటున్నాను, కారులో తిరగటం మానేసి నడవడం ప్రారంభించేను. నౌకర్లందర్నీ వదిలేసి అన్నీ నేనేగా అయిపోయేను. ఇన్ని చేసుకుని, ఇంత మారిపోయిం తర్వాత ఇప్పటికీ నన్ను దొంగనే అంటావా?"

"నా తీర్పు మీకు అంత అవసరమా?"

"మరి? అంత అవసరం లేకపోతే పని గట్టుకుని నీ గదికి నడిచి వస్తానా? పూర్వం ఘరానా మనుషులు నాకోసం నామేడకొచ్చి నా దర్శన భాగ్యం నిమిత్తం పడి గాపులు కాచేవారు. ఇవాళ నీకోసం నేనే వచ్చేను. ఎందుకో తెలుసా? నేను చేస్తున్నది కిరాతకమని ఆ రోజు నన్ను హెచ్చరించి వెళ్ళేవు, గుర్తుందా? ఇవాళ ఏమంటావో విని వెడదామని నిన్ను వెతుక్కుంటూ వచ్చేను."

"మీరు బజారువేపు వెళ్ళలేదనుకుంటాను. అటువేపు వెళ్ళండి. మీగురించీ, మీ రాజీనామా గురించి చాలా కథలు చెప్పుకుంటున్నారు ప్రజలు."



"నాయనా! నేనిప్పుడు ప్రజలకోసం బతకడంలేదు. వాళ్లేవనుకుంటున్నదీ నాకు ముఖ్యంకాదు, నీ విషయం చెప్పు."

ప్రసాదం చాలా ఖచ్చితంగా చెప్పేడు.

"నేను మీతో వాదించిందీ, మీరన్నట్టుగా మిమల్ని హెచ్చరించిందీ సుమతి విషయంలో, ఇప్పుడు ఆ అమ్మాయి మీ కోడలయ్యింది. నేనాశించిందిమీరుచేసేరు."

"అవునా? కనీసం ఈ ఒక్క విషయంలోనైనా నేను మంచే చేసేనుగదా! థేంక్స్."

"కాని, రా మ దా సు గా రూ! ఎవరో ఫలానా వ్యక్తికి మంచిగా కనుపించాలనే తాపత్రయంతో మంచి చేయడంకంటె పదిమందికీ మంచేవిఁటో తెలుసుకుని అ మంచినే చేయడం ఉత్తమమేమో? ఆలోచించండి."

రామదాసుకి అలవాటులేని ఈ నడక వల్ల అలసట కలగడంతో ఒకచోట ఆగిపోయి అన్నారు.

"ఇక్కడాగుబాబు! నేనింక నడవలేను. ఇక్కడ కాసేపు కూచుందాం"

ఆ మైదానంలో ఒత్తుగా పెరిగినగడ్డి వున్నచోటు నెంచుకుని అక్కడ కూచున్నారు. ఆయన పక్కనే ప్రసాదం కూచున్నాడు.

అప్పుడన్నారు రామదాసు—

"నిజమే నాయనా! నువ్వన్నట్టు పదిమందికోసం మంచిచేసే అవకాశం నా చేయిదాటిపోయింది. ఈ జన్మకి మంచి చేయడమంటూ జరిగితే-ఇదిగో సుమతి పెళ్లొక్కటే! అదొక్కటే చేసేను. ఈ మంచి అయినా, నువ్వు నాదగ్గిరికి రావడం వల్లనే జరిగింది. ఇంకో రహస్యంగూడా చెప్పేదా?"

"చెప్పండి"

"నిరాటంకంగా సాగిపోయే నా ఆరా చకం నీవల్లనే ఆగిపోయింది. తెలుసా!"

ప్రసాదం ఆ మాటకి ఉలిక్కిపడ్డాడు. తక్షణమే అన్నాడు—

"చాలా ఆశ్చర్యంగా వుంది సుమాండీ! నేన్నమ్మలేను."

రామదాసు చిరునవ్వు నవ్వి అన్నారు-

"నమ్మలేవూ? తిమ్మాపురం ప్రజలు గూడా చాలావిషయాలు నమ్మలేరు. నువ్వూ వాళ్ళల్లో ఒక్కడివై నన్ను బాధపెట్టకు. నేను దుర్మార్గుడిగా వున్ననాడు నన్ను దుర్మార్గుడంటె నమ్మలేదు ఈ ప్రజలు. నేను మారిపోయి మంచి పనులు చేద్దామనుకున్ననాడు-ఏం విన్నారోగాని-మళ్ళా యిప్పుడూ నన్ను నమ్మడంలేదు. నువ్వు మందలో మనిషివి కావు నాయనా! నువ్వు...." ఆయనేం చెప్పినారోగాని, ఏమీ చెప్పకుండానే మాటనక్కడితో వదిలేసేరు.

"నాలాటి కుర్రవాళ్లు మీకు చాలా మంది తెలుసు సుమతి పెళ్లి విషయమై నేను కాకపోతే మరో కుర్రవాడొచ్చి మిమ్మల్ని అడిగివెళ్లేవారు. అలాంటిది నాలో ఏం ప్రత్యేకత వుందని నావల్ల మీరు మారిపోయేనని అనుకుంటున్నారు?"

"అదే-దాన్ని అంత సుళువుగా చెప్పలేను. కాని, నేనన్నది మాత్రం నిజం. ఈ తిమ్మాపురానికి నేనింతకు మునుపు కొందరు స్వాముల్ని రప్పించేను. వాళ్లొచ్చి ప్రజల ఖర్చులమీద నాలుగు రోజులు ఇక్కడ గడిపి, ధర్మోపదేశాలు సెలవిచ్చి చేతులు దులుపుకు వెళ్ళిపోయేరేగాని వాళ్ల ఉపదేశాలు నా తలకెక్కినవికావు. ఎందుచేతనో తెలుసా? వాళ్ళ అసలురంగు నాకూ తెలుసు. కాని బాబూ: నాకు ఒక నిజమైన స్వామి కనుపించి, చాలా బలమైన దెబ్బ కొట్టి, బుద్ధిగా బతకమని హెచ్చరించేడు. అదుగో, అప్పట్నించీ—అ స్వామివల్లనే నేను పూర్తిగా మారిపోయేను."

"అ స్వామిని నేనా రామదాసుగారూ?" అన్నాడు ప్రసాదం నవ్వేస్తూ.

"ఇప్పటికైనా అర్థం చేసుకున్నావు గదా! థేంక్స్....అవునూ-నీపరీక్ష లెప్పటి వరకూ వున్నాయి?"

● ముంగిస ఒక పెద్ద హోటల్లోకి వెళ్ళి కాఫీ ఆర్డరిచ్చింది. తాగిన తరువాత కౌంటరు దగ్గరికి వెళ్ళి పదమూడు నయాపైసలు బల్లమీద పెట్టింది.

"కాఫీ ఇరవై సలండి" అన్నాడు హోటలతను.

ముంగిస జేబులోంచి ఇంకో ఏడు పైసలు తీసి ఇచ్చింది. హోటలతను థాంక్స్ అని నవ్వుతూ "మా హోటలుకి ముంగిస రావడం ఇదే మొదటిసారి" అన్నాడు.

మీరిచ్చే కాఫీ ఇరవై పైసలయితే ఇదే ఆఖసారి కూడాను" అంది ముంగిస సీరియస్‌గా.



"రెండురోజుల్లో పూర్తవుతాయి."

"అయితే ఒక చిన్న రిక్వెస్టుబాబూ! నీ పరీక్షలు పూర్తయిన్నాడు, ఆ రాత్రి నా కుటీరంలో నీకు విందు ఏర్పాటు చేస్తున్నాను. నేను నీకు ప్రేమతో యిచ్చే మొదటివిందన్నమాట తప్పకుండరావాలి."

"విందా?"

"కాదనకు. నువ్వు కాదంటె నేను చాలా బాధపడతాను."

"పరీక్షలు పూర్తయిన వెంటనే అక్కడగ్గిరికి వెడదామనుకుంటున్నాను, సర్లెండి. మీ యింట్లో భోంచేసి ఆఖరి బస్సుకి వెడతాను."

"చాలా థేంక్స్. నీకు పరీక్షలు గనుక మనం కాలాన్ని వృధాచేయకూడదు. పద బాబూ! నడుద్దాం."

వాళ్లిద్దరూ తిరుగు మొహం పట్టేరు. ప్రసాదం రామదాసుగార్ని పరిశీలించి చూసేడు.

ఈ మధ్యనే అలవాటు చేసుకుంటూన్న నడకతో ఆయన చాలా ఇబ్బంది పడుతున్నారు. రొప్పుతూ నడుస్తున్నారు చాలా నెమ్మదిగా అడుగులు వేస్తున్నారు. ఒక్కోచోట ఆగి మళ్ళా నడుస్తున్నారు.

దారిలో ఇంత అలసట కనుపిస్తున్నా-నడిచి తీరాలనే పట్టుదల మాత్రం ప్రస్ఫుటంగా వారి మొహంలో వెలుగుతోంది.

దార్లో వాళ్ళిద్దరికీ నరసయ్య కనుపించేడుగానీ, అతను వాళ్ళను చూచి తల తిప్పుకు వెళ్లిపోయేడు. అది గమనించి రామదాసు అన్నారు—

"అతనిపేరు నరసయ్య. నా కుడి భుజమని మురిసే వాడిని. నా కొలువులో ముఖ్యుడు. వెధవ పనులు నాతోపాటు వాడూ చాలా చేసేడు. ఇవాళ చూడు మొహం చాటు చేసుకు నడుస్తున్నాడు. పోనీలే—కుడిభుజమయినందుకు కొంతైనా గౌరవ ముంచేడు. లోకనాధం తెలుసుగా-మన యిప్పటి ప్రభువు. అతనూ, అతనితో పాటు కనకం-మీ సీతాపతి మేనమామ-వాళ్ళిద్దరూ మొన్న నన్ను నడిరోడ్డుమీద చూచి అవాకులు పేలుతూ వెళ్లేరునాయనా! తలొంచుకు వచ్చేసేను. అవమానాలు చాలా ఎదురవుతున్నాయి. భరించడం అలవాటు చేసుకుంటున్నాను. ఎంత మార్పో గ్రహించు. నేను అధికారంలో వున్నప్పుడు ఈ కుక్కలు నా మొహాన్ని కన్నెత్తి చూచేందుకే భయపడేవి. ఇవాళ, ఆ అధికారంనుంచి బయటపడ్డ తర్వాత నన్ను కరుస్తున్నాయి. చిత్రంగాలేదూ?"

ప్రసాదానికి జాలిగలగడమే గాకుండా సహయానికి - ఒక కథ జ్ఞాపకం రాగా అన్నాడు—

"పూర్వం ఒక అడవిలో ఒక పాము వుండేదిట కనుపించిన మనిషినీ, పశువునీ కరిచి పొట్టన పెట్టుకోడం దాని వృత్తి. ఆ విధంగా ఆ పాము చాలా మందిని చంపింది. ఒక రోజున ఒక మహాముని ఆ అడవిగుండా వెడుతూ పడగవిప్పి బుసలు కొడుతూన్న ఆ పాముని చూచేడు. చూచి

ఆగేడు. ఆ పాము మునిని కాటందుకో బోయింది. కాని, చాతకాక ఆశ్చర్యపో యింది. 'పామా, నన్ను నువ్వు కరవలేవు. అదలావుంచు. పూర్వజన్మలో నువ్వే మహా పాపం చేసేవోగాని ఈ జన్మకి విష పృరుగువై పుట్టేవు. ఈ జన్మలో గూడా నువ్వు యిలా పాపాలు చేసుకుంటూ పోతే రేపొచ్చే జన్మకి నువ్వే నీచమైన బతుకు బతకవలసివస్తుందో నని నేను బెంగపడుతున్నాను. కాలం మించిపోలేదు గనుక. నేటి నుంచైనా ప్రాణుల్ని కరవ డం మాని బుద్ధిగా బతుకు. ఆ విధంగా రాబోయే జన్మలోనైనా సుఖిస్తావని' ముని ఉపదేశం చేసివెళ్లి పోయేడు. ఆ నాటినుంచి పాము సాధువై పోయింది. వానపాములా బతకడం ప్రారంభించింది. అకస్మాత్తుగా మారిన ఆ పాము అందరికీ అలుసై పోయింది. ఆ అడవిగుండా వెళ్లే యాత్రికు లందరూ దానిని చిత్రహింసలు పెడు తున్నారు. అందుచేత పాము చిక్కి సగమై పోయింది. రేపోమాపో చచ్చేస్థితిలో వుం డగా, మళ్ళా ఆ మహాముని దానికి దర్శన మిచ్చేడు. ముని పాదాల్ని తాకింది సర్పం. ముని ఆ పాముయొక్క దుస్థితిని గమనించి జాలిగా 'ఏం జరిగిందని' అడిగేడు. పాము కధ మొత్తాన్నీ మునికి వివరించింది. ముని అంతా విని ఆశ్చర్యపోయి అన్నాడు- 'కరవడం కూడదన్నానే గాని నిన్ను హిం సించే మనిషిని భయపెట్టవద్దని చెప్పలేదే? కరవకు. కాని, బుసకొట్టి భయపెట్టు. మనిషి పారిపోతాడు. అంతేగాని, కరవ డం మాని, భయపెట్టడం మానేస్తే నువ్వు బతకడం కష్టం' అన్నాడు. పోల్చి చెబు తున్నానని కాదుగానీండి, ఆ పాము కధ మనం గుర్తుంచుకోడం మంచిది. ఏమం టారు?"

రామదాసు ప్రసాదం చెప్పిన కధవిని చాలా ఆనందంగా అన్నారు.

"మంచికధే చెప్పేవు నాయనా! ఈ కధలో పాముని నేను, మహామునివి నువ్వు, పాముని హింసించిన వెధవలు ఈ లోక నాధం, కనకం, సరసయ్యాను. నాకీ హెచ్చరికలు కావాల్సిందేమరి.... నేను వెళ్లొస్తానింక. ఎల్లుండి నీకోసం ఎదురు చూస్తుంటాను. వెళ్లి రానా?"

"సెలవు" అన్నాడు ప్రసాదం చేతులు జోడించి.

'వర్ధిల్లు బాబూ! మీ అమ్మ కడుపు చల్లగా వెయ్యేళ్లు వర్ధిల్లు!' అనుకున్నాడు వెళ్లిపోతూ. (సశేషం)

ఒక పెద్ద కంపెనీకి ఎగ్జిక్యూటివ్స్ ఇంటర్వ్యూ జరుగుతూంది.

ఇంటర్వ్యూకు వచ్చిన వ్యక్తిని ప్రశ్నించాడు ఇంటర్వ్యూ చేస్తున్న ఆఫీసరు : "ఎక్జిక్యూటివ్ ఆఫీసరంటే అర్ధమేమిటి ?"

తడుముకోకుండా సమాధానం యిచ్చాడతను: "చీఫ్ ఆఫీస్ బోయ్."

— వ్యాస్‌చంద్


ప్రతివారికి
రక్షణ కావాలి
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
WITH G-11
(Hexachlorophene)
BY
Godrej
ఈ రక్షణ బాక్టీరియానుండి
చెమటవాసన నుండి—
మీరు ఇతరులు సంకోచ
పడే అవస్థనుండి—
జి 11 (హెక్సాక్లోరోఫెన్)
తో కూడిన
సింథాల్ టాయిలెట్ పౌడరు
మీకీ రక్షణలన్నీ ఇస్తుంది.
ఇవేకాదు సువాసన
సుమసుగంధము
సింథాల్—
దుర్గంధముల నుండి
సంపూర్ణ రక్షణనిచ్చు
టాయిలెట్ పౌడరు
Interpub/GP/5 Tel

ఎవరు బాధ్యులు!

—కుమారి ఎల్. కె. కస్తూరి M. A. (Final)

గత నాలుగు మాసాలుగా జ్యోతిలో వస్తున్న వ్యాసాలు చదివాక యిది రాయాలనిపించింది!

ఉపోద్ఘాతం లేకుండా సూటిగా చెప్పాలంటే ఈనాడు విడుదలవుతున్న చాలా చిత్రాలు విజయవంతం కాక పోవడానికి కారణం ఏ ఒక్కడూ కాదు - అందరూ బాధ్యులే!

సాధారణంగా సమస్యలకు ఎప్పుడో అప్పుడు ఎక్కడో అక్కడ ఒక పరిష్కారం ఏర్పడుతుంది: కానీ ప్రస్తుత తెలుగు చిత్ర పరిశ్రమ చిక్కులు పడిన దారపు ఉండ!! విడదీయడానికి వీలు కాకుండా తయ్యారయింది.

బరంపురం నుంచి మూర్తిగారూ; కర్రి దివాకరరావుగారూ మొదలగువా చిత్రాలలో సెక్సు నిర్మూలించాలంటూ ఏమేమో రాస్తూ వచ్చారు. వారి వారి వ్యాసాలలో కొత్తగా చెప్పిన విషయాలుగాని, పరిష్కార మార్గాలుగాని లేవు,

ఇంతకు ముందే ఎందరో ప్రముఖ రచయితలు—పత్రికలూ వారి వారి స్వంత అభిప్రాయాలూ....ఖోస్లా కమిటీ నివేదికపై సమీక్షలూ వెల్లడిస్తూ వచ్చారు. అంతే కాకుండా ప్రముఖ నటీనటులూ, దర్శక—నిర్మాతలూ విలేఖరుల గోష్ఠిలో వారి వారి భావాలు స్పష్టపరిచారు.

ఈ నాడు ప్రేక్షకులకు జ్యోతిలక్ష్మి తప్పనిసరైంది. వంద సినిమాలు విడుదల కానివ్వండి — అన్నిటిలో జ్యోతిలక్ష్మి కనిపించాలి!!

అర్ధ గగ్నంగా జ్యోతిలక్ష్మి డాన్సు చేస్తూంటే థియేటర్లోంచి వచ్చే రెస్పాన్స్ అంతా యింతా కాదు,

అగ్రశ్రేణి నాయకీ - నాయకులు ఒక యుగళగీతంలో గాని....మరో విషాధ ఘట్టంలో గాని తారాస్థాయిలో నటించినప్పుడు కూడా ప్రేక్షకులు మార్పు కోరుతున్నారు.

కానీ—జ్యోతిలక్ష్మి మాత్రం కావాలి!

జ్యోతిలక్ష్మి—అంటే సెక్సు! సెక్సు కావాలి!!

ఒక అన్నతోనో....తండ్రితోనో....

మరో మగాడితోనో కలిపివెళ్ళే ఆడవాళ్ళ పరిస్థితేమిటి?

అర్ధ నగ్నంగా జ్యోతిలక్ష్మి చేసే డాన్సు చూడాలి!

ద్వందార్థం స్ఫురించే డైలాగ్సు వినాలి !

సందర్భాన్ని బట్టి కాదు....అసందర్భంగా అనేక మార్లు వచ్చే రేపింగ్ సన్నివేశాలను చూడాలి.

ఇవ్వన్నీ చూస్తూ కొన్ని కొన్ని సమయాల్లో చుట్టూ థియేటర్లోవాళ్ళు విసిరే వల్గర్ జోక్సు వినాలి'!

తనలాంటి ఒక స్త్రీ ఎదురుగా అర్ధ నగ్నంగా శరీరాన్ని ప్రదర్శిస్తూంటే సిగ్గుపడి ఆడవాళ్ళు చేసేదేమిటి? సినిమాలు చూడటం మానేయాలి—అంతేగా.

లేకపోతే—వివిధ ప్రాంతాల నుంచి మహిళలంతా సమాజాలుగా యేర్పడి ఇక ముందు మీరు సెక్సుకు సంబంధించిన వేషాలు వేయద్దు—అర్ధ నగ్నంగా అలంకరించుకోవద్దని నివేదికలు పంపాలా?

బహుశ జ్యోతిలక్ష్మి కానివ్వండి, మరే యితర తార కానీయండి వొంటి మీద గుడ్డ లేకుండా నటించడం వాళ్ళకి మాత్రం సరదా—అని నేను అనుకోను.

నే నిలాంటి కాస్ట్యూమ్స్ లేసుకుంటాను, ఈ రకం స్విమ్మింగ్ డ్రెస్ నే వేసుకోను అని షరతులూ - నిబంధనలూ పెడితే—

జ్యోతిలక్ష్మి కాకపోతే మరో కోతిలక్ష్మి అనుకుంటాడు ప్రొడ్యూసర్.

అంతేగానీ జ్యోతిలక్ష్మినీ, విజయ

● అనిర్వచనీయులు

సంపాదకుడు :-

'బియ్యం'లోని 'రాళ్ళు' ఏరి, 'రాళ్ళని' పాఠకులకి సమర్పించేవాడు.

వైద్యుడు :-

చావు నీకు రేపు వ్రాసిపెట్టి వుంటే దానిని నీకు నేడే ప్రసాదించేవాడు.

యజమాని :-

ఆఫీస్‌కి నువ్వు ఆలస్యంగా వెళ్ళినప్పుడు నీకన్నా ఆలస్యంగానూ వచ్చేవాడు.

రాయబారి :-

విదేశాలలో తన దేశపు మంచికోసం ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు చెప్పడానికి పంపబడిన నిజాయితీపరుడు.

సేకరణ:- బి. రామకృష్ణ.

లలితనూ కాదని లక్షలు పెట్టుబడి పెట్టి ప్రయోజనాత్మకమైన కథను తీస్తే ప్రేక్షకులు ఆదరించరు.

అలాగే డైలాగ్స్ రాసే రచయిత ద్వ్యంద్వార్థం స్ఫురించే సంభాషణలు రాయక తప్పదు.

కళా దర్శకుడు ఆ ఆ పాత్రలకు ఆ విధంగా రూపకల్పన చేయక తప్పదు.

చివరకు యీలాంటి చిత్రాలు రాక తప్పవు. జనం చూడటమూ మానడం లేదు.

కొందరికి జ్యోతిలక్ష్మి కావాలి....మరి కొందరికి ద్వ్యందార్థ సంభాషణ కావాలి ఇంకొందరికి తారలు అర్థ నగ్నంగా కనిపించాలి. కానీ—ప్రొడ్యూసర్లకి డబ్బులు రావాలి! డబ్బులు తిరిగి రాకుండా డబ్బులు రావాలంటే యిలాంటి పిక్చర్లు నిర్మించక తప్పదు.

అందరూ మెచ్చేవీ - అందరికీ నచ్చేవీ సినిమాలే కాదు—ఈ ప్రపంచంలో మరేవీ లేవు. అన్నింటా మంచీ - చెడూ మిళితమై వుంటుంది!

మంచిని ఎందుకు గ్రహించ కూడదూ! చివరి సారిగా చెప్పొచ్చే దేమిటంటే— నేడు వచ్చే చిత్రాలకు ఎవరూ బాధ్యులు కారు—

ఏ ఒక్కరూ ఈ సమస్యను పరిష్కరించ లేరు—

కాలగమనంలో రావలసిన మార్పిది!!

ఏజంట్లు కావలెను.

ఈ దిగువ ప్రాంతాలలో ధరావతు కట్టి తమ స్వంత బాధ్యతపై జ్యోతి మాసపత్రికను విక్రయించుటకు ఏజంట్లు కావాలి.

1. కృష్ణాజిల్లా
   - హనుమాన్ జంక్షన్
   - నందిగామ
   - నూజివీడు
   - జగ్గయ్యపేట
   - పామర్రు
   - పెనమలూరు
   - ఆరుగొలను
   - కొండపల్లి
   - మావికొండ
   - గుడివాడ
2. చిత్తూరు జిల్లా
   - కాళహస్తి
   - బి. కొత్తకోట
   - కలికిరి
   - పీలేరు
   - పుంగనూరు
   - సత్యవేడు
3. కడపజిల్లా
   - పులివెందల
4. తూర్పుగోదావరి జిల్లా
   - అనపర్తి
   - గొల్లలమామిడాడ
   - రాజోలు
   - సామర్లకోట
   - మోరి
   - తాపేశ్వరం
5. పశ్చిమ గోదావరి జిల్లా
   - ఆకివీడు
   - కొవ్వూరు
   - నిడదవోలు
   - ఆరవల్లి
   - పోలవరం
   - గణపవరం
   - పెనుగొండ
   - గుండుగొలను
6. గుంటూరు జిల్లా
   - కొల్లూరు
   - చిలకలూరిపేట
   - పొన్నూరు
   - పెదనందిపాడు
   - మేదరమెట్ల
   - చిలపూరు
   - చేబ్రోలు
   - ఈమని
   - ఇంకొల్లు
   - కొల్లూరు
   - పెదకూరపాడు
   - టంగుటూరు

7. ఖమ్మం జిల్లా

భద్రాచలం
కొత్తగూడెం
చర్ల
మధిర
సత్తుపల్లి

8. కర్నూలు జిల్లా

కంభం
ఆదోని
ఆళ్ళగడ్డ
బంగనపల్లి
ధోన్
నందికొట్కూరు

9. కరీంనగర్ జిల్లా

హుజురాబాద్
జగిత్యాల
పెదపల్లి

10. మెదక్

సిద్దిపేట

11. నల్గొండజిల్లా

కోదాడ
మిర్యాలగూడ
భోనగిరి
దేవరకొండ

12. నెల్లూరు జిల్లా

చిట్టగుంట
అల్లూరు
పొదలకూరు
బుచ్చిరెడ్డిపాలెం
కోట
నాయుడుపేట

13. నిజామాబాదు

షక్కర్‌నగర్
ఆర్మూరు
బాన్‌స్వాడ
బోధన్

వివరాలకు :

సర్క్యులేషన్ మేనేజరు,

జ్యోతి

41-బి. బర్కిట్ రోడ్డు.

టి. నగర్. : మద్రాసు- 17

సినిమా

శ్రీ సరస్వతీ చిత్ర ద్వితీయచిత్రం

"కథానాయకురాలు"

షూటింగ్, పాటల రికార్డింగ్ ప్రారంభోత్సవం.

'పంచకళ్యాణి-దొంగలరాణి'' చిత్రం ద్వారా విశేషాదరణలు పొందిన శ్రీయుతులు గిడుతూరి సూర్యం, నల్ల వెంకటరావు గార్లు తమ ద్వితీయ కానుకగా "కథానాయకురాలు" సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం ఆగస్టు 5వ తేదీ ఉదయం 6-10 శుభ ఘడియలకు మద్రాస్ వీనస్ స్టూడియోలో అత్యుత్సాహభరితంగా జరిగింది.

ఈ ఉత్సవానికి చలనచిత్ర పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు, ముఖ్యులు పత్రికాప్రతినిధులు వచ్చేశారు,

ప్రముఖ నిర్మాత ఎన్. త్రివిక్రమరావు పూజ చేశారు. నటులు పద్మశ్రీ ఎన్. టి. రామారావు క్లాప్ కొట్టారు. పూర్ణా పిక్చర్స్ అధినేత వి. కామరాజు కెమెరా స్విచ్ ఆన్ చేశారు,

వెంకటేశ్వర స్వామి పటం ముందు జేబీ బ్రహ్మాజీ పూజ సల్పుతున్న దృశ్య చిత్రీకరణతో షూటింగ్ ప్రారంభం అయింది.

ఆ తర్వాత యిదే రోజు ఉదయం పదిన్నర గంటలకు జెమిని స్టూడియో రికార్డింగ్ సెక్షన్‌లో పాటల రికార్డింగ్ ప్రారంభోత్సవం జరిగింది,

విజయరత్న రచించిన యుగళ గీతి-

"తనువా వూ,..వూ...హరిచందనమే
పలుకా వూ...వూ,,.అది మకరందమే''

పాటకు సంగీత దర్శకులు ఎ. ఎ. రాజ్ చక్కని సరాగాలు కూర్చగా, సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం మధురాతి మధురంగా పాడారు,

ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసినప్రముఖుల్లో శ్రీయుతులు బి. ఏ. సుబ్బారావు,



పద్మశ్రీ ప్రొడక్షన్స్ వారి అల్లుడే మేనల్లుడు చిత్రంలో
విజయనిర్మల

డి ఎల్ నారాయణ పుండరీకాక్షయ్య కె కుటుంబరావు ఉత్తమ చిత్ర ఏకాంబరేశ్వరరావు ఐ ఎన్ మూర్తి మొదలగు వారున్నారు

చక్కని సెంటిమెంటూ అనేక నవరస పూరిత ఘట్టాలూగల ఒక చక్కనికుటుంబ గాధను దానికి స్క్రిప్టును దర్శకులు గిడుతూరిగారే రచించడం ఈ చిత్ర నిర్మాణంలో ఓ ప్రత్యేకత

తారాగణం శోభన్‌బాబు నాగభూషణం పెరుమాళ్ళు అల్లు రామలింగయ్య రాజ్‌బాబు రామ్మోహన్ కాకరాల మోదుకూరి సత్యం ఎ హెచ్ కృష్ణమూర్తి వాణిశ్రీ ఛాయాదేవి విజయశ్రీ పుష్పకుమారి బేబి బ్రహ్మాజీ మొదలగువారు సంగీతం ఎ ఎ రాజ్ నిర్మాతలు గిడుతూరి సూర్య నల్ల వెంకటరావు

యస్ వి త ఎక్స్‌ప్రెస్ చిత్రం

నా తమ్ముడు

శ్రీ వై కన్నయ్య సమర్పిస్తున్న

యస్. పి. ఆర్. పిక్చర్స్ సముజ్వల సాంఘికం "నా తమ్ముడు" చిత్రంయింత వరకు పది రీళ్ళు పూర్తయింది. ఇటీవల శారదా స్టూడియోస్‌లో అత్యంత అధునా తనమైన భవంతి కథానాయకి ఇంటి -సెట్టును, అతి సుందరంగా మున్నెన్నడూ ఎవరూ వెయ్యనంత చక్కగా గొప్పగా వేశారు. ఆ సెట్‌లో నిర్విరామంగా నాలుగు రోజులపాటు ముఖ్య దృశ్యాలను చిత్రీకరించారు. విశేష వ్యయ ప్రయాసల కోర్చి నిర్మించబడుతూన్న యీ చిత్రంలో భారతి కథానాయికగా నటిస్తుంది. జగ్గయ్య, శోభన్‌బాబు, నాగభూషణం, రాజబాబు: చంద్రమోహన్. అల్లురామలింగయ్య, ఛాయాదేవి, మణిమాల, ప్రసన్నరాణి, నిర్మల మున్నగువారు ముఖ్య భూమికలను పోషిస్తున్నారు.

అన్నదమ్ముల అంత కరణలలోని పవిత్రత, ఆత్మీయత, ప్రేమానురాగాలు; మధ్యతరగతి కుటుంబాలలోని బరువు బాధ్యతలు-సంఘర్షణలు. ఆహ్లాదకరమైన ప్రణయ దృశ్యాలు: రాజ్‌బాబు, అల్లురామ లింగయ్య, ఛాయాదేవి, ప్రసన్నరాణీల అడుగడుగున కదిపి కుదుపివేసే హాస్య సన్నివేశాలు యీ చిత్రంలో పుష్కలంగా ఉన్నాయి.

బాక్సాఫీస్ డైరక్టర్‌గా పేరుగాంచిన సిద్ధహస్తుడు శ్రీ కె. బాస్. ప్రకాశరావు దర్శకత్వంలో రమణీయంగా రూపొం దించబడుతున్న యీ చిత్రానికి మాటలు, పాటలు ఆచార్య ఆత్రేయ రాశారు. సంగీత దర్శకుడు పెండ్యాల. నిర్మాత: సూరవరపు భాస్కరరావు.

ఆంధ్రప్రదేశ్‌లో యీ చిత్రం పూర్ణా పిక్చర్స్ ద్వారా త్వరలో విడుదల అవుతుంది.

విద్యోదయ ఫిలిమ్స్ లిమిటెడ్

ప్రొడక్షన్ నెం. 1


చలన చిత్ర రంగంలో గట్టి అనుభవం గడించిన శ్రీ ఎం. వెంకట్రామయ్య మరో ఏడుగురు కలసి విద్యోదయ ఫిలిమ్స్ లిమిటెడ్ పేరిట క్రొత్త తరహా జానపద చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వాగస్టు 15 న శారద స్టూడియోలో ప్రారంభోత్సవం జరిగింది.

కాంతారావు, నాగయ్య. శ్రీకాంత్ ప్రారంభోత్సవం రోజున అవిరామ కృషి చేసి ఒక చక్కని ఘట్టానికి జీవం పోశారు, హీరోయిన్ విషయం నిర్మాతలు యింకా వెల్లడించలేదు. దర్శకత్వం కె, యస్. ఆర్. దాస్, అసోసియేట్ చక్రవర్తి. సంగీతం విజయా కృష్ణ మూర్తి.

"బాలరాజు కథ"

వినాయక చవితినాడు విడుదల

"వినాయకుడు అది దేవుడే గాదు బీద



లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ వారి బాలరాజు కథలో
బేబి సుమతి, మాస్టర్ ప్రభాకర్.

వాళ్ళ దేవుడు కూడా'' అనంటాడు ఈ చిత్రంలో హీరో బాలరాజు. 'అందరి దేవుళ్ళా కాదు. పూలూ, పళ్లూ-దక్షిణా యివ్వాల్సిన పనిలేదు—ఓ దణ్ణం పెట్టి రెండు గుంజీలు తీస్తే చాలు—చాలినన్ని వరాలిస్తాడు. మహా మంచి దేవుడు' అని కూడా అంటాడు బాలరాజు.

అందుకే అతనికీ, మనకీ ఎంతో యిష్టమైన—వినాయక చవితి సెప్టెంబరు 4 నాడే బాలరాజు కథ విశాలాంధ్ర అంతటా విడుదలవుతుంది.

పెద్దలు చెప్పినవీ, రాతిశాసనాలపై చెక్కినవి—నిత్యం మనం వింటున్నది కంటున్నవి, మరెన్నో జీవిత సత్యాలు—పసివాడు బాలరాజు అనుభవాలమాలగా ప్రేక్షకుల్ని అలరించి—మురిపించే యీ చిత్రంలో మాస్టర్ ప్రభాకర్—హీరో బాలరాజు.



యస్. వి. ఆర్. పిక్చర్స్ 'నా తమ్ముడు' చిత్రంలో నిర్మల, ఛాయాదేవి, ప్రసన్నరాణి, మణిమాల, శోభన్‌బాబు, బేబిశ్రీదేవి

విడుదలకు సిద్ధమవుతున్న 'ఇద్దరమ్మాయిలు'

ప్రొడ్యూసర్స్ కంబైన్స్ వారి రంగుల చిత్రం 'ఇద్దరమ్మాయిలు' శరవేగంతో తయారై, తుదిమెరుగులు దిద్దుకుంటోంది. అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీలు ముఖ్యపాత్రలలో కనిపించనున్న ఈ చిత్రం నాగేశ్వరరావుకు యిది తొలి సాంఘిక రంగుల చిత్రం.

కన్నడ చలన చిత్ర దర్శకునిగా పేరు ప్రఖ్యాతులు గడించిన శ్రీ యస్. ఆర్ పుట్టన్న దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యస్. వి. రంగారావు, శోభన్‌బాబు, గుమ్మడి, రాజ్‌బాబు, సూర్యకాంతం రమాప్రభ, నాగయ్య, రామలింగయ్య రుక్మిణి కుమారి రాజ్యలక్ష్మి మొదలగువారు నటిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీ జి. యస్. మణి.



ఎ యస్ ఆర్ పిక్చర్స్ సుగుణ సుందరి కథ లో
బాలయ్య కల్పన



దేశమంటే మట్టికాదోయ్

ఫిల్మ్ క్రాఫ్ట్స్ వారి విప్లవాత్మక చిత్రం

'దేశమంటే మనుష్యులోయ్'

ఫిల్మ్‌క్రాఫ్ట్స్ వారు అతి ప్రయాసల కోర్చి భారతజాతి మనుగడను కళ్ళకు కట్టినట్లు చిత్రీకరిస్తున్న విప్లవాత్మక చిత్రం 'దేశమంటే మనుష్యులోయ్' నాటి, నేటి భారతదేశ చరిత్ర ఎంత మారిందో, ఏ విధంగా మారిపోయిందో జాతిని మేల్కొలిపే గీతాల ద్వారా, దేశభక్తిగల ప్రతివారి హృదయాలను ఆకర్షించే సంగీత బాణీలతో సమకూర్చడం జరిగింది

శ్రీయుతులు కే యమ్ కె నాయుడు, జీ కె నాయుడు ఎం ఏ, గారలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రచన మహారథి, సంగీతం ఎస్ రాజేశ్వరరావు, దర్శకత్వం సి యస్ రావ్ బి ఏ [లిట్]

పాటల రికార్డుల పోటీ

రు. 1500 బహుమతి

ఈ చిత్రంలో పాటల్ని ఆరుద్ర, కొసరాజు వ్రాశారు వాటికి చక్కని సరాగాలను కె వి. మహాదేవన్ కూర్చారు



దేశమంటే మనుష్యులోయ్

ఘంటసాల, సుశీల, స్వర్ణలతలు శ్రావ్యంగా పాడారు.

వీటిలో కొన్ని పాటలు గిలిగింతలు పెడ్తాయి. మరికొన్ని ఆనందాన్ని కలిగించి ఆలోచనల్ని రగిలిస్తాయి. మిగతావి కొంగ్రొత్త రాగాల రుచుల్ని చవి చూపిస్తాయి. అన్నిటికి అన్నీ హిట్‌లే అవుతాయి.

అయితే—దేనికి ఏది హాట్? అన్నదే తేలాలి

మరందుకు—

ఈ పాటలు రికార్డుల అమ్మకమే గీటురాయి కదా!

ఇప్పుడీ రికార్డులు విడుదలయ్యాయి. వినవస్తున్నాయి.

ఆ రికార్డులివి :

(1) 1. మహాబలిపురం 1 వ భాగం
2. మహాబలిపురం 2 వ భాగం

(2) 1 హిప్పి హిప్పి
2 చూడు చూడు తమాషా

(3) 1 చెప్పు చెప్పోర్ భాయి

అడిగానని అనుకోవద్దు

(4) 1. ఒకటి, రెండు, మూడై తే ముద్దు

2 అడిగానని అనుకోవద్దు

ఈ పాటలన్నీ డీలర్‌వద్దా, రేడియో లోనూ వినగలం

ఈ పాటల్లో—ఏ పాట రికార్డు అమ్మ కంలో హిట్ అయిందీ —వూహించి వరుసక్రమంలో వ్రాసి—చిత్రం విడుదల తేదీ ముందుకు రోజుకు మీరు తెలియ జేయాలి. మీ ఎంట్రీలను—శ్రీ వి ఎ కె రంగారావు, నెం 1 పైక్రాఫ్ట్స్ గార్డెన్స్ మద్రాస్-5—గారు పరిశీలిస్తారు

చిత్రం ఆరు వారాలు నడిచాక—అప్ప టికి ఏ ఏ రికార్డులు అమ్మాయో తెలుసు కోడం జరుగుతుంది ఆ వరుస ప్రకారం- నచ్చిన సమాధానం పంపిన విజేతలకు రు 1500 లు బహుమతులుగా అంద చేయబడతాయి

కుమారి రాజ్యలక్ష్మి

ఎన్ ఏ టీ వారి 'ఉమ్మడి కుటుంబం లో కిట్టు వేషంలో ఆంధ్ర ప్రేక్షకులకు సుపరచితురాలై, 'వీరాంజనేయ చిత్రంలో లవకుశలలో ఒకరిగా తన నటనా చాతు ర్యంతో మెప్పించేసిన నాటి రాజాయే నేటి కుమారి రాజ్యలక్ష్మి, దాదాపు యాభై చిత్రాలలో బాలుని వేషంలో కనుపించిన రాజా తెలుగు చలనచిత్ర పరిత్రలో ఒక క్రొత్త రికార్డును స్థాపించింది ప్రస్తుతం ఆమెను చూచిన వారంతా ఆశ్చర్యపోయేట్టు తప్పుడు తారాపథాన్ని అందుకోబోతున్న 'కుమారి రాజ్యలక్ష్మి నటిస్తున్న చిత్రాలు పచ్చని సంసారం' 'ఇద్దరమ్మాయిలు'

అత్తలూ-కోడళ్లూ

నందినీ ఫిలింస్‌వారు 'అత్తలూ- కోడళ్లు' చిత్రం తాలూకు తొలి పాటను విజయగార్డెన్స్‌లో మూడై మొదటితేదీన కె వి మహదేవన్ సంగీతదర్శకత్వంలో ఆత్రేయ రచించి సుశీల పాడగా రికార్డ్ చేశారు

కృష్ణ వాణిశ్రీ, నాగభూషణం, మణి మాల రేలంగి సూర్యకాంతం, చంద్ర మోహన్, ఛాయాదేవి, అల్లు రామలిం గయ్య, నిర్మల పేరుమాళ్లు, రాజబాబు, కె వి చలం మొదలగువారు నటవర్గం, దర్శకత్వం పి సి రెడ్డి బి ఏ, నిర్మాతలు శ్రీ నారాయణ సుబ్బరాయుడు, శ్రీ కె ఎ రామసుబ్బయ్య

సోమరిపోతు

శ్రీ కల్పనా చిత్రవారి సాంఘిక చిత్రం 'సోమరిపోతు' శరవేగంతో తయారవు తూంది ఇప్పటికి మూడు పాటలు రికార్డ్ చేశారు రెండుపాటలు ఎక్సర్‌సైజ్ చేశారు ఈ చిత్ర దర్శకుల ఎ రామచంద్రరావు, సంగీతం జి కె వెంకటేష్